JEE ADVANCED 2026
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు 35 ర్యాంకులు
శ్రీచైతన్య విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
3-6-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 123 పేజీలు: 16 వెల: 6.50

JEE ADVANCED 2026
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 201 ర్యాంకులు
శ్రీచైతన్య విద్యాసంస్థలు





ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు 35 ర్యాంకులు

| Rank | Name | HT. No. |
|---|---|---|
| 21 | YAJAT SHINGHAL | 267020175 |
| 26 | PASALA MOHITH | 266060100 |
| 28 | MUKKARA SAKETH | 266059154 |
| 31 | B SAMEERAJ REDDY | 266131323 |
| 36 | ARNAV GANDHI | 267013646 |
| 37 | ADITYA SINGH | 261037065 |
| 38 | B V C SEKHAR REDDY | 266060225 |
| 40 | KATA HIMAKAR | 266009152 |
| 45 | AARUSH SINGHAL | 267015167 |
| 56 | CHINNI PAWAN TEJA | 266060479 |
| 62 | K SAMITH CHOWDARY | 266062106 |
| 64 | U VENKATA YOGESH | 266009162 |
| 66 | J R MANIDEEP REDDY | 266009143 |
| 67 | TANMAY H.G | 261043005 |
| 73 | PALASH JAMBURE | 261114121 |
| 74 | RAM NIKIL PUVVADI | 261048073 |
| 81 | ADITYA GUPTA | 267010589 |
| 87 | NAIDU LAKSHMI TEJAL | 266032030 |
| 91 | S T VATHSAN | 266097453 |
| 92 | I ABHISHEK KANTH | 266055215 |
| 93 | PATURI JAYADEV | 266009028 |
| 95 | VAKA AVINASH NAIDU | 266058086 |

DLP/ONLINE/AITS* ఇలాంటి మరెన్నో ర్యాంకులు

| Rank | Name | HT. No. |
|---|---|---|
| 10 | DARSH SIKKA | 262105093* |
| 17 | AARAV GUPTA | 266100595* |
| 30 | AMRIT RAJ | 267043075* |
| 41 | SNEHAL RAI CHOWDARY | 266103545* |
| 44 | YASH YADAV | 262067130* |
| 52 | YASHWARDHAN | 267011368* |
| 59 | A SUSHANT KUMAR | 262007260* |

ఆలిండియా ఓపెన్ కేటగిరీ

| 100 లోపు | 500 లోపు | 1000 లోపు |
|---|---|---|
| 35 ర్యాంకులు | 126 ర్యాంకులు | 201 ర్యాంకులు |

ఆలిండియా ఆల్ కేటగిరీ

| 10 లోపు | 100 లోపు | 500 లోపు | 1000 లోపు |
|---|---|---|---|
| 10 ర్యాంకులు | 93 ర్యాంకులు | 412 ర్యాంకులు | 827 ర్యాంకులు |

వివిధ కేటగిరీల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు 4,431+

శ్రీచైతన్య విద్యాసంస్థలు

IIT-JEE & NEET LONG-TERM 2027 అడ్మిషన్లు జరుగుచున్నవి › Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback

3-06Pg3exHMNWJQEG.qxdo/p:3-06Pg3exHMNWJQEG.qxd 1/1/02 7:17 AM Page 1

పుస్తకం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
3-6-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 123 పేజీలు: 16 వెల: 6.50

**విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా, ఆమోదం**

**యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలుకు తృటిలో తప్పిన ప్రమాదం**

4లో

# పెరిగిన పన్ను వసూళ్లు



## మే నెలలో 19శాతం వృద్ధి

### మరింత పుంజుకొన్న ఆర్థిక కార్యకలాపాలు: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** మే నెలలో రాష్ట్ర పన్నుల వసూళ్లు భారీగా పెరిగాయి. ఏకంగా 19 శాతం వృద్ధితో రూ.4,950 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే నెలలో రూ.4,165 కోట్లు వసూలు కాగా, ఈసారి అదనంగా రూ.737 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, పన్నుల చెల్లింపుల్లో పారదర్శకత పెరగడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈ అంశంపై మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా షేర్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఆన్ ఫైర్ అంటూ తన సంతోషాన్ని పంచుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు ఏ. అధికారికంగా అందించిన సమాచారాన్ని అనుసరించి జిఎస్టీ వసూళ్లు 16 శాతం వృద్ధితో రూ.3,037 కోట్లకు చేరుకున్నాయి. 2025 మే నెలలో ఇవి రూ.2,629 కోట్లుగా ఉన్నాయి. అలాగే ఐజిఎస్‌టి సెటిల్మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ.1,758.58 కోట్లు వచ్చాయి (గతేడాదితో పోలిస్తే 15.36 వృద్ధి). ఇక పెట్రోలియం ఉత్పత్తుల వ్యాట్ ఏకంగా 31.79 శాతం పెరిగి రూ.1,768.82 కోట్లకు చేరడం విశేషం. వృత్తి పన్నుద్వారా రూ.48.92 కోట్లు, మద్యం వ్యాట్ ద్వారా రూ.89 కోట్లు రాష్ట్ర ఖజానాకు చేరాయి. జీఎస్టీ వసూళ్లలో ఏపి జాతీయసగటు కంటే మెరుగ్గాఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక (17 ) తర్వాతి స్థానంలో నిలిచి రెండో ప్లేస్ కైవసం చేసుకుంది.

కేరళ (15), తెలంగాణ (14), తమిళనాడు (12) రాష్ట్రాలు ఏపి తర్వాతి స్థానాల్లోనే ఆగిపోయాయి. పెట్రోలియం, రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రికల్ మెషినరీ, బులియన్, జ్యువెలరీ రంగాల్లో లావాదేవీలు పెరగడమే ఈ రికార్డు వసూళ్లకు కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు పన్ను ఎగవేతలు, నకిలీ ఇన్వాయిస్‌లను అరికట్టేందుకు వాణిజ్య పన్నులశాఖ టెక్నాలజీకి >>4

# పుష్కరాలకు ముందుగానే పోలవరం పూర్తి

## పుణ్యస్నానాల కోసం దాదాపు 10 కోట్ల మంది రావొచ్చు

### 9.9 కి.మీ మేర పుష్కరఘాట్‌ల నిర్మాణం

### అత్యంత ప్రతిష్టాత్మకంగా పుష్కర వేడుకలు

### మెగాసిటీగా రాజమహేంద్రవరం అభివృద్ధి

### వివిధ శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో గోదావరి పుష్కరాలపై మంత్రులు, అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే యేడాది గోదావరి పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, చారిత్రక వైభవం ఉట్టిపడేలా... మరింత ఆకర్షణీయంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గోదావరి సమీప ప్రాంతాల్లో ఎన్నో పుణ్యక్షేత్రాలు కొలువై ఉన్నందున పుష్కరాల్లో ఆధ్యాత్మిక పర్యాటకానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో ఆర్థికకార్యకలాపాలు పెరగాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సిఎం స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలు- 2027నిర్వహణపై మంత్రుల కమిటీ, వివిధ శాఖల అధికారులతో సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టుపై సమీక్షలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించారు. గోదావరి పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సమీక్షలో సీఎం వెల్లడించారు. దీంతో పోలవరం ప్రాజెక్టుకు కూడా సందర్శకులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు రహదారిని అఖండ గోదావరిగా అభివృద్ధి చేయాలన్నారు. కేవలం పుష్కరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని పనులు పరిమితం చేయకుండా, ఇప్పుడు చేసే అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన గోదావరి పరివాహక ప్రాంతానికి ఆస్తిగా మారాలన్నారు. పుష్కరాల నిర్వహణతో రాజమహేంద్రవరం మహా నగరంగా అభివృద్ధి చెందాలని సీఎం చెప్పారు. .

**పుష్కరాలకు కేంద్ర సాయం కోరండి..**

హైవే ట్రాఫిక్ మేనేజ్మెంట్, రైల్వే ట్రాఫిక్, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల రద్దీపైనా దృష్టి పెట్టాలని సిఎం చెప్పారు. భక్తుల సౌకర్యార్థం, ఎవరికీ ఎలాంటి గందరగోళం లేకుండా పుష్కర ఘాట్లకు నెంబరింగ్ఇవ్వాలని అధికారులకు సూచించారు. జాతీయ, రాష్ట్రరహదారుల అనుసంధానం, విశాఖ నుంచి విజయవాడ వరకూ రైలు సర్వీసులు పెంచడం జరగాలని సిఎం >>4

# తెలంగాణలోనూ పోటీ

**•2029 ఎన్నికల బరిలోకి జనసేన • నన్ను ప్రశ్నించడానికి వాళ్లెవరు? • ఎలాంటి బెదిరింపులకు భయపడను • జనసేనను తెలంగాణ నడిబొడ్డునే ఏర్పాటుచేశా • నా ఆరోపణలు వెనుక కెసిఆర్, రేవంత్ లేరు • హైదరాబాద్‌లో మీడియాతో డి.సిఎం పవన్**

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణాలో జనసేన ఉంటుందని, ఇక్కడి నుంచి పోటీ చేస్తామని, అవసరమైతే తెలంగాణలో తాను పర్యటిస్తానని జనసేన అధినేత, ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో తెలంగాణాలో తాము తప్పకుండా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణాలో ప్రతి సమస్య మీద మాట్లాడుతానని, ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటామన్నారు. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా ఉందని, బెదిరిస్తే భయపడమని అన్నారు. తెలంగాణాను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారని, వ్యతిరేకించిన వారు ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణాపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారు. ఈ మధ్యన హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడుతావు అని, ఇక్కడ నీకేం పని అని కొందరు అంటున్నారని అసలు నన్ను అనడానికి, బెదిరించడానికి మీరెవరయ్యా అంటూ ప్రశ్నించారు. బెదిరించేవాళ్ల అయ్య జాగిరా.. తెలంగాణ అన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా?, నాపై దాడులు చేస్తామంటున్నారు కొందరు అందుకే తన చిరునామా తెలియాలని ఇంటి వద్దనే మీడియా సమావేశం ఏర్పాటుచేశానన్నారు. తనకు తెలంగాణాలో బెదిరింపులకన్నా, ఆంధ్రాలోనే బెదిరింపులు ఎక్కువన్నారు.




మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

**బెదిరింపులకు లొంగను**

తెలంగాణాపై తనకు కమిట్‌మెంట్ ఉందని, కొండగట్టు అంజన్నకు రూ. 30కోట్లు, వరదలు వచ్చినప్పుడు కోటి రూపాయలు ఇచ్చామ >>4



## సిబిఎస్ఇ కొత్త చైర్మన్‌గా ప్రశాంత్ సీతారామ్

## కార్యదర్శిగా భరద్వాజ్

**న్యూఢిల్లీ, జూన్ 2:** కేంద్ర మాధ్యమిక విద్యాబోర్డు సిబిఎస్ఇకి కొత్త ఛైర్మన్‌ను కేంద్రం నియమించింది. సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రశాంత్ సీతారామ్ లోఖండేను కొత్తఛైర్మన్‌గా నియమించారు. అంతకు ముందు లోఖండే 2001 ఆగ్మట్ కేడర్ అధికారి. కేంద్రహోంశాఖలో అదనపు కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుత ఛైర్మన్ రాహుల్‌సింగ్ స్థానంలో లోఖండే నియమితులయ్యారు. రాహుల్‌సింగ్‌ను వ్యవసాయ శాఖలో అదనపు కార్యదర్శిగా నియమించారు. అలాగే కార్యదర్శిగా భరద్వాజ్‌ను నియమించారు. ప్రస్తుత కార్యదర్శి హిమాంశు గుప్తా స్థానంలో ఆయన్ను నియమించారు. గుప్తాను ఆయన మాతృశాఖ హోంమంత్రిత్వశాఖకే తిరిగి పంపించారు. సిబిఎస్ఇ కొత్తగా ప్రవేశపెట్టిన ఒఎస్ఎం వ్యవస్థను ఏకసభ్య కమిటీ పరిశీలనచేస్తోంది. సత్వరమే తన నివేదికను ప్రభుత్వానికి అందించేందుకు కసరత్తుచేస్తోంది. 12వ తరగతి పరీక్షలకు డిజిటల్ మదింపు పద్ధతిని బోర్డుప్రవేశపెట్టింది. ఈ పద్ధ >>4

# 'సైకిల్' సత్తా చూపండి

## ఇంటింటికి ఆ వాహనంపైనే వెళ్లండి..

## వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగలొద్దు..

### పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టిడిపి ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, బిజెపితో కలిసి సమన్వయం చేసుకొని సర్‌ని పర్యవేక్షించాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. రాష్ట, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో టిడిపి ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సిఎం స్పష్టం చేశారు. జెండా మోయాలంటే జెండా ద్వారావచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వాములను చేయాల్సిందే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలనే సామెత తరహాలో గొడ్డలి పార్టీ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. లేకుంటే విషం చిమ్ముతూనే ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తాను ఎన్నో పోరాటాలు చేశానని కానీ నీచులతో ఎప్పుడూ పోరాటాలు చేయలేదని అన్నారు. పార్టీ పెట్టినప్పటి నుంచి హిందూపురం, కుప్పం సహా ఇంకొన్ని నియోజకవర్గాల్లో గెలుస్తూనే ఉన్నాం.. ఇలాంటి నియోజకవర్గాల సంఖ్య పెరగాలని సూచించారు. కొత్తగా ఎమ్మెల్యేలు అయిన వారు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదని మళ్లీ మళ్లీ గెలవాలని సిఎం దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన ద్వారానే ఓట్లు పడతాయన్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చి మొదటి సంతకం పెట్టి మెగా డిఎస్సీ నిర్వహించామని సిఎం గుర్తుచేశారు. మెగా డిఎస్సీ జరగకూడదని 241 కేసులు వేసి అడ్డుకున్నారని, కానీ వాటినిఎదుర్కొని అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహించి నియామకాలు >>4

**విజయవంతంగా తుంగభద్ర డ్యాం 33 గేట్లు మార్పిడి**

5లో

**దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే కేంద్ర బిందువు**

**గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**




# నేడో రేపో కేరళకు నైరుతి

### మరో ఐదు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి

### పలు ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** నైరుతి రుతుపవనాలు జూన్ 3వ తేదీ సాయంత్రం లేదా 4న కేరళం రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రుతుపవనాల పురోగతి, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా ఈశాన్య తమిళనాడు వరకు సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తద్వారారాబోయే ఐదురోజుల్లో తెలుగురాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 2 నుండి >>4

# వేలేరుపాడులో ఘోర అగ్నిప్రమాదం

## ఇద్దరు మహిళలు సజీవ దహనం



మంగళవారం వేలేరుపాడులో జరిగిన అగ్ని ప్రమాద దృశ్యం

**వేలేరుపాడు, జూన్2 (ప్రభాత వార్త):** వేలేరుపాడు మండలంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సోమవారం రాత్రి ఒంటిగంట సమయంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో వలగాని సావిత్రి (60), సిగ పూలమ్మ (64) సజీవ దహనమై మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో మంటలు వేగంగా వ్యాపించడంతో నివాస గృహంతో పాటు అక్కాచెల్లెళ్లు అగ్నికి ఆహుతయ్యారు. గృహానికి ఆనుకొని ఉన్న లక్ష్మి ... ్మ నివాస గృహం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా >>4

# నిరుద్యోగుల సంక్షేమమే లక్ష్యం

## చెప్పిన ప్రకారం మెగా డిఎస్సీతో 16 వేల పోస్టులు భర్తీ చేశాం

### పోటీ పరీక్షల నిర్వహణలో రాష్ట్రానికి మంచి పేరు: మంత్రి కొండపల్లి

**విజయనగరం, జూన్ 2 ప్రభాతవార్త:** ఐదేళ్ల వైసీపీ పాలనలో లక్షలాది నిరుద్యోగులను దగా చేసిన జగన్‌కు, వైసీపీ నేతలకు డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెప్పిన టైంకు 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసి పారదర్శకంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందన్నారు. పని పాటాలేని వైసీపీ నేతలు నియామకాలు పూర్తయిన ఆరేడు నెలలకు డీఎస్సీలో అక్రమాలు అంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమైక్య రాష్ట్రం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు పాలించినా ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని ముఖ్యమంత్రిగా చెత్త రికార్డును వైఎస్. జగన్మోహన్ రెడ్డి సొంతం చేసుకున్నారని కొండపల్లి విమర్శించారు. నిరుద్యోగులను ఐదేళ్లుగా మాయ మాటలతో వంచించి మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.



చంద్రబాబు అంటేనే డీఎస్సీలు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పెట్టింది పేరని మంత్రి కొండపల్లి ప్రశంసించారు. 9 డీఎస్సీలతో 2 లక్షలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన రికార్డు చంద్రబాబుకే సొంతమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా 1996-1998, 2000-2001, 2002-2003 సంవత్సరాలలో 6 డీఎస్సీలు, రాష్ట్ర విభజన తర్వాత 2014-2018లో రెండు డీఎస్సీలు నిర్వహిస్తే గత 2024 ఎన్నికలకు ముందు 6 వేల అరకొర పోస్టులతో నోటిఫికేషన్ రిలీజ్ చేసిన జగన్ చేతులు దులుపుకున్న విషయం వైసీపీ నేతలకు తెలియదా? అని కొండపల్లి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలి సంతకంతో 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసి.. ఇచ్చిన మాట ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీచేసిన ఘనత చంద్రబాబు గారు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించడంలోనే తెలుగుదేశం >>4

**ఫేక్ జీవోల కేసు**

## మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు ఇంటికి సిసిఎస్ పోలీసులు

**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :** వినుకొండ మాజీ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు కోసం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు స్థానికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లోని 60 అడుగులరోడ్‌లోఉన్న బ్రహ్మనాయుడు ఇంటికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. తెల్లవారుజామున పట్టణానికి చేరుకున్న వారు స్థానికులు కొందరిని విచారించి మాజీ ఎమ్మెల్యే గురించి సమాచారాన్ని అడిగారు. ఆయన ఆచూకీ లేకపోవడంతో సిసిఎస్ పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. హైదరాబాదులోని గండిపేటలో దాదాపు రూ. 1500 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారానికి సంబంధించి ఆయనపై కేసు నమోదు అయింది. తెలంగాణ ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో రెండు రాష్ట్రాల్లోనూ ఈ వ్యవహారం సంచలనంగా మారింది. సిసిఎస పోలీసులకు సంబంధించి ఎటువంటి సమాచారం తమకులేదని స్థానిక పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే >>4

3-06pg7exHMNWJQEG.qxd:3-06pg7exHMNWJQEG.qxd 1/1/02 6:16 AM Page 1





ఎస్6, ఎస్7 భోగీల మధ్య ఉన్న జాయింట్ స్క్రూ కప్లింగ్ విడిపోయిన దృశ్యం

## యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలుకు
# తృటిలో తప్పిన ప్రమాదం

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా గుత్తి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 1లో నిలిపి ఉన్న యశ్వంత్‌పూర్ ప్రత్యేక రైలు ఎక్స్‌ప్రెస్‌కు రెండు కంపార్ట్మెంట్ నడుమ ఉన్న లాకులు విడిపోవడంతో రైలును స్టేషన్లోనే అత్యవసర పరిస్థితులలో నిలిపివేశారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. యశ్వంతపూర్ నుండి కటీహార్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ( నెంబర్ 06571 ) మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఒకటవ ప్లాట్ఫారంకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎస్6, ఎస్7 భోగిల మధ్యలో ఉన్న జాయింట్ స్క్రూ కప్లింగ్ విడిపోయాయి. అప్రమత్తమైన లోకోపైలట్ గమనించి రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.. దీంతో టెక్నీషియన్ రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమత్తుల అనంతరం రైలు 35 నిమిషాలకు ఆలస్యంగా బయలుదేరింది..ఈ సంఘటనపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. సాంకేతిక లోపం కారణంగా జరిగిందా... లేదా మరో కారణంగా జరిగిందా... అన్న విభిన్న కోణాలలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# నేడో రేపో కేరళంకు నైరుతి

>> 3 డిగ్రీల వరకు తగ్గుతాయని అంచనా. ఇదిలా ఉండగా నైరుతు రుతుపవనాలు జూన్ 8 తర్వాత రాయలసీమలోకి ప్రవేశిస్తాయని, ఆ తర్వాత మూడు రోజులకు తెలంగాణలోనూ విస్తరిస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. నైరుతి రుతుపవనాల పురోగతితో నేటి నుంచి జూన్ 5 వరకు కేరళం వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వాతావరణంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్‌లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో బలపడే అవకాశం ఉందని తెలిపింది.

# సిసిఎస్ పోలీసులు

>> బ్రహ్మానాయుడు అజ్ఞాతంలో ఉన్నారనే వార్తలతో నరసరావుపేటకు పోలీసులరాక కలకలం కలిగించింది. మరోవైపు వైయస్సార్సీ నేతలు బ్రహ్మానాయుడుకు సంపూర్ణ మద్దతును తెలిపారు. ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి తమ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాధితుడని పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి కేవలం అగ్రిమెంట్‌కు మాత్రమే జరిగిందని. ఎటువంటి కొనుగోలు జరగలేదన్నారు.భూమి అమ్మకానికి పెట్టినటువంటి వారే బొల్ల కుటుంబం నుండి రూ. నాలుగు కోట్ల రూపాయలకు పైగా అడ్వాన్స్ తీసుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో వారి కుటుంబం పూర్తిగా మోసపోయిందని జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జిల్లా టిడిపి నేతలు మాత్రం బ్రహ్మానాయుడు అవినీతికి పాల్పడ్డారని గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తున్నారు.

# పెరిగిన పన్ను వసూళ్లు

>> ప్రాధాన్యత ఇచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతను వాడటం, వివిధ శాఖల డేటాను అనుసంధానం చేయడం ద్వారా పన్నుల లీకేజీని అరికట్టగలిగారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ డిజిటల్ వ్యవస్థలను, ఆటోమేటెడ్ మానిటరింగ్ విధానాలను మరింత బలోపేతం చేయాలని వాణిజ్య పన్నుల శాఖ యోచిస్తోంది.

# నిరుద్యోగుల సంక్షేమమే లక్ష్యం

>> పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. చంద్రబాబు అంటేనే డీఎస్సీ .. డీఎస్సీ అంటేనే చంద్రబాబు అని కొండపల్లి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని యూనివర్సిటీలను రాజకీయాలకు కేంద్రంగా మార్చేశారని అన్ని పోస్టులు తమ అస్మదీయులకే కట్టబెట్టి అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్ని కాంపిటేటివ్ పరీక్షలపై చాలా ఆరోపణలు వచ్చాయని గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ అట్టర్‌ఫ్లాప్ కావడంతో నిరుద్యోగులు, యువత వైసీపీని భవిష్యత్తులోనూ ఎప్పుడూ నమ్మరన్నారు. గ్రూప్ 1ఇన్విజిలేటర్లు, పరీక్షలు దిద్దిన ప్రదేశంతో పాటు భర్తీ ప్రక్రియ మొత్తం అవినీతి మయంగా మారి ఇప్పుడు విషయం కోర్టుల వరకు చేరిందన్నారు. డీఎస్సీ మీద వైసీపీ ఉద్యమం అంటూ హడావిడి చేస్తున్నా రాష్ట్రంలో యువత, ఉద్యోగులు ఎవ్వరూ నమ్మక ఆ పార్టీ నేతలు అభాసుపాలవుతున్నారని కొండపల్లి ఎద్దేవా చేశారు.

# డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య
## అనంతపురంలో విషాదం



నందిని (ఫైల్)

**అనంతపురం క్రైమ్, జూన్ 2 ప్రభాతవార్త :** అనంతపురం నగరంలో డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. నార్పల మండలం గొల్లపల్లి గ్రామానికిచెందిన శ్రీనివా సులు కుమార్తె నందిని (19) అనంతపురం టౌన్, జీసస్ నగర్‌లోగల ఎస్వీ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతోంది. ఇక్కడే హాస్టల్‌లోఉంటూ చదువుకుంటోంది.అయితే సోమవారం తెల్లవారుజామున నందిని ఆత్మహత్యకు పాల్పడింది. నాలుగో అంతస్తు నుండి సుమారు 2 గంటల ప్రాంతంలో దూకినట్లు తెలుస్తోంది. ఆమె కాలేజీ హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పడి వున్న ఆమె మృతదేహాన్ని కళాశాల యాజమాన్యం గుర్తించింది. నందిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలుసుకున్న తోటి విద్యార్థులు కళాశాల సిబ్బంది ఒక్కసారిగా షాక్‌అయ్యారు.అయితే విద్యార్థిని నందిని బలవన్మరణానికి గల కారణాలు తెలియరాలేదు. కళాశాల యజమాన్యం వేధింపులే కారణమా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తేలాల్సి ఉంది. నందిని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని పోలీసులకు, నందిని తల్లిదండ్రులకు సమాచారం అందించింది. నందిని తండ్రి శ్రీనివాసులు పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు 194 బీఎన్ఎస్ (మరణానికి కారణాలు తెలియరాలేదు)గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. సదరు అమ్మాయి పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకొని వుండచ్చు లేదా ఇతర కారణాలు కూడా వుండచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. మరణ కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పోలవరం పూర్తి

>> నిర్దేశించారు. ప్రత్యేక రైళ్ల గురించి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాయడంతో పాటు, గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయాన్ని కోరాలన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం కుంభమేళా తరహాలో టెంట్ సిటీలను, హోం స్టేలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గోదావరి పుష్కరాలను అభివృద్ధికి అద్భుతమైన అవకాశంగా చూడాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పుష్కర పనుల పరిశీలనకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాలని సిఎం స్పష్టం చేశారు.

**గోదావరి గట్టు బ్యూటిఫికేషన్..**

పోలవరం ప్రాజెక్టుకు ఇరువైపులా రహదారులు నిర్మించడంతో పాటు, గోదావరి గట్టు బ్యూటిఫికేషన్ చేయాలని సిఎం సూచించారు. రాజమహేంద్రవరంలోని వీరేశలింగం పంతులు ఇంటిని కూడా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రముఖ్య ఆధ్యాత్మిక గురువులు, పీఠాధిపతులు, రాజకీయవేత్తలు, సినిమా సెలబ్రిటీలను కూడా గోదావరి పుష్కరాలకు ఆహ్వానించాలన్నారు. జూన్ 24న యాక్షన్ ప్లాన్‌తో రావాలని, అప్పటి నుంచి పుష్కరాలకు కౌంట్ డౌన్ మొదలవుతుందని సిఎం చెప్పారు. ఎపి స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఆర్టీజీ, టిటిడి సంయుక్తంగా రద్దీ నిర్వహణ ప్రక్రియను చేపట్టాలన్నారు. అఖండ గోదావరి పుష్కరాలు 2027 వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని చెప్పారు. అలాగే గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి రెండూ నిరాటంకంగా జరగాలని సిఎం చంద్రబాబు అన్నారు.

**రూ.211 కోట్ల విలువైన 132 పనులకు అనుమతి**

పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ మొత్తం 6 జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లతో సహా కొత్తగా 237 ఘాట్లను నిర్మించాలని ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం 4.5 కిలోమీటర్ల మేర పొడవైన పుష్కర ఘాట్లను 9.9 కిలోమీటర్ల మేర పెంచాలని నిర్ణయించారు. పోలవరం జిల్లా గుండాలలో మొదటి ఘాట్... కోనసీమ జిల్లా అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలోని గోవాలంక, పశ్చిమగోదావరిలోని నర్సాపురంలో చివరి ఘాట్ నిర్మించ తలపెట్టారు. ఈసారి పుష్కరాల్లో పుణ్య స్నానాల కోసం 9.95 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1991లో 1.2 కోట్ల మంది భక్తుల పుష్కర స్నానాలు చేయగా, 2003లో 5 కోట్ల మంది, 2015లో నవ్యాంధ్ర ప్రదేశ్‌లో 4.86 కోట్ల మంది భక్తుల పుష్కర స్నానాలు చేశారు. గత పుష్కరాల్లో ఒక్క రోజులో అత్యధికంగా 58.26 లక్షల మంది భక్తుల పుష్కర స్నానం చేయగా, ఈసారి ఒక్కరోజులో 1 కోటి మంది పుణ్య స్నానాలు ఆచరిస్తారని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రూ.211.97 కోట్లకు సంబంధించి 132 పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. సమీక్షకు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, అనిత, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సిఎస్ జి.సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, దేవదాయ, వైద్యారోగ్యం, రవాణా, పర్యాటక, పురపాలక, పంచాయితీరాజ్, ఆర్థిక, జలవనరులు, పోలీసు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణలోనూ పోటీ

>> న్నారు. తెంలగాణాలోనే తనపై తొలి కేసు నమోదైందని గుర్తుచేశారు. తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకునే వ్యక్తిని తానని అన్నారు. ఆంధ్రాలో తనను తిరగనివ్వమంటే తెలంగాణాలో తన వారాహి వాహనానికి తెలంగాణ ప్రజలే అనుమతించారన్నారు. తనకు ఎన్నో ఏళ్లుగా ప్రజలు అండగా నిలిచారని, జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని జనసేన నేతలు చాలా సార్లు అడిగారని, ఆంధ్రాలోనే అధికారం కోరుకోలేదని, తెలంగాణాలో అధికారం ఎందుకు కోరుతానని స్పష్టం చేశారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపైన మాత్రమే అని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదని, తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఎపికి సంబంధించిన వారు ఇక్కడ ఉంటారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నలుమూలల తిరిగిన వ్యక్తినని, ఇప్పుడు నన్ను విమర్శించే వాళ్లు అదిలాబాద్ అడవుల్లో తిరగలేదని, తాను తిరిగానని స్పష్టం చేశారు. తాను బెదిరింపులకు లొంగే వాడిని కాదని, రాష్ట్ర విభజనను తాను ఎప్పుడు వ్యతిరేకించలేదని, విభజన జరిగిన తీరునే వ్యతిరేకించానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానన్నారు. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానన్నారు. తెలంగాణ వ్యతిరేకం కాదని వైఎస్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారంటూ పవన్‌కల్యాణ్ ఆరోపించారు. తెలంగాణాను ఎంఐఎం, సిపిఎం వ్యతిరేకించాయని, ఆ రెండు పార్టీలను ఎందుకు ప్రశ్నించరన్నారు. తాను ఈ 12 ఏళ్ల కాలంలో తెలంగాణ గురించి, తెలంగాణ నేతల గురించి ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టంలేదన్నారు. గద్దర్ బతికిన్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని, గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే రెండు రోజుల్లో కొనిచ్చానన్నారు. గద్దర్ బతికున్న రోజుల్లో ఆయనకు మీరేం చేశారన్నారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని, ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం తనకు తెలియదని, తెలిసిన తరువాత కేసులు వద్దని తానే వారించనని స్పష్టంచేశారు. విశ్లేషకుడైఉండి అమిత్‌షా గురించి తప్పుగా ఎలా మాట్లాడుతారంటూ ప్రశ్నించారు. తనపై ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి తనను తిట్టారని, తెలంగాణాలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా అని అన్నారు.

**కబ్జా నిరూపిస్తే ప్రభుత్వానికి రాసిస్తాను**

ప్రత్యేక తెలంగాణ కోరుకొనే మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ పరిశ్రమ చెన్నై నుంచి నగరానికి వచ్చిందన్నారు. తెలుగు ప్రజలు 50 యేళ్ల కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని, తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా పర్వాలేదన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరని, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగువారు ఉన్నారని, అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజల్ని పంపిస్తే మన పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించానని, స్థలాన్ని కబ్జా చేశానని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టం చేస్తున్నా! ఒకవేళ తాను కబ్జాకు పాల్పడినట్లు నిరూపణైతే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవచ్చని, తానే ప్రభుత్వానికి రాసిస్తానన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పెట్టి ఎపికి వచ్చినప్పుడు తాను స్వాగతించానని, జనసేన మాజీ నేతలను బిఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానన్నారు. కేవలం 2వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా మా అభిప్రాయం చెప్పకూడదా? ఇలాంటి విశ్లేషకుల వల్ల కమ్యూనిజం చనిపోయిందన్నారు.

**ఆరోపణల వెనుక రేవంత్‌రెడ్డి, కెసిఆర్ లేరు**

ప్రాంతీయత పేరుతో జాతీయ వాదాన్ని బలహీన పరిస్తే జనసేన అంగీకరించదన్నారు. ప్రాంతీయవాదం తీసుకొస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం అన్నారు. రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చని, ఇందిరాగాంధి మెదక్‌లో, పివి నర్సింహారావు నంద్యాలలో పోటీ చేయలేదా అంటూ ప్రశ్నించారు. ప్రంతీయ వాదమే .. కాంగ్రెస్ వాదమా..? అంటూ ప్రశ్నించారు. జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడొచ్చా అన్నారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా..? తనపై విమర్శల వెనుక రేవంత్‌రెడ్డి, కెసిఆర్ ఉన్నారని తాను అనుకోవడం లేదన్నారు. ఎపి-తెలంగాణ హైవేకు బూర్గుల పేరు పెట్టాలని, ఆయన విగ్రహాన్ని హైవేపై పెట్టాలన్నారు. తాను రాష్ట్ర విభజన తీరుకు వ్యతిరేకంగానే 11 రోజులు అన్నం తినలేదని, విభజించినందుకు కాదని పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. సమావేశంలో జనసేన నేతలు శంకర్‌గౌడ్, రాధారపు రాజలింగం, సాగర్, తనీష్ తదితరులు పాల్గొన్నారు.

# 'సైకిల్' సత్తా చూపండి

>> పూర్తి చేశామన్నారు. పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గట్టిగా కౌంటర్లు ఇస్తే ఇప్పుడు తోకముడిచారని అన్నారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. సర్ సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్తా. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలి అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ప్రభుత్వ విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామాను ఆమోదించిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్2, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విప్ పదవికి జనసేన ఎంఎల్ఎ అరవ శ్రీధర్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. వ్యక్తిగత కారణాలతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా చేశారు. ఈ మేరకు అరవ శ్రీధర్ రాజీనామా లేఖ పవన్ కల్యాణ్ ద్వారా అధికారులకు చేరింది. అరవ శ్రీధర్‌పై ఒక ప్రభుత్వ ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురిచేసారనే ఆరోపణలు ఉన్నాయి.వీటిపై నమోదైన కేసులు విచారణ పరిధిలో ఉన్నాయి. ఆయనను పార్టీపరమైన కార్యక్రమాలకు జనసేన దూరంగా పెట్టింది,ఈ క్రమంలో ఇటీవల అరవ శ్రీధర్ తమ అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసి ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా లేఖ అందజేసారు.

## సర్ విధుల్లో ఉన్న అధికారుల బదలీలపై ప్రభుత్వం నిషేధం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** సర్ విధుల్లో ఉన్న అధికారుల బదిలీలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించింది.కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి లేకుండా.. జూన్ 5 నుంచి సెప్టెంబర్ 22 వరకు అధికారులను బదిలీ చేయొద్దని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసారు..జిల్లా కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీల ఉద్యోగులు, బూత్ స్థాయి ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఉంటుంది.

## వారం - వర్జ్యం

03-06-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
తదియ రా.9.20, పూర్వాషాఢ రా.12.59
వర్జ్యం : ఉ.8.51-ఉ.10.38
దు.ఉ.11.39-12.31
శుభసమయం : ఉ.6.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కొన్ని ప్రయోజనములను అందరితో కలిసి వంచుకొనుటకు సిద్ధ పడతారు. కోర్టుకేసులు పరిష్కారం అవుతాయి.

**వృషభం:** కుటుంబము నందు ఇతరుల అతి జోక్యము ఇబ్బందిని కలిగిస్తుంది. వ్యాపార విస్తరణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** స్థిరాస్తుల కొనుగోలు విషయములో పెద్దలను సంప్రదించుట మంచిది. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**కర్కాటకం :** కార్యాలయము నందు మీకు తెలియకుండా కొన్ని కార్యాకలాపములు జరుగుతాయి. కావున జాగ్రత్త అవసరము.

**సింహం:** పెండింగ్ పనులు పూర్తి కాగలవు. పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.వాహన సౌకర్యం కలదు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కించు కుంటారు. వృత్తిలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘ కాలిక ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**ధనుస్సు:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.నూతన విద్యావకాశాలు కలవు.

**మకరం:** భూములకు సంబంధించి వివాదాలు తొలగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. వస్త్రలాభం కలదు.

**కుంభం:** ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**మీనం :** ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు.శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన దక్షిణాఫ్రికా రిపబ్లిక్ డిప్యూటీ ప్రెసిడెంట్ పాల్ మషితిలే

# ఘోర అగ్నిప్రమాదం

>> ప్రయత్నించారు.అప్పటికే ఇద్దరు కాలి భూడిదైనట్లు గ్రామస్తులు గమనించారు.

**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం:ఎమ్మెల్యే చిర్రి**

ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదంపై అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు చెప్పడంతో ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధ్యులెవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.అధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎఎస్పి**

ఘటనపై అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ) సుశ్మిత మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు సంఘటన జరిగిన తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఘటనపై పోలీసులు చేపట్టిన దర్యాప్తు పురోగతి, సేకరించిన ఆధారాలు, తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

**మృతదేహాలు అప్పగింత**

మృతదేహాలకు పోస్ట్‌మార్టం ప్రక్రియను వైద్యులు పూర్తి చేశారు.ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పరీక్షలు నిర్వహించి,అవసరమైన నమూనాలను సేకరించారు. పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగా మృతికి గల కారణాలను నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రూ.62.20 కోట్ల సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు సంక్షేమం,భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్-2026 సీజన్‌లో పచ్చిరొట్ట పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రైతులకు అవసరమైన మద్దతు అందిస్తోందని పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 62.20 కోట్ల సబ్సిడీని కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పతకం కింద రాష్ట్రవ్యాప్తంగా 91,918 క్వింటాళ్ల విత్తనాలను జిల్లాలకు కేటాయించగా, అందులో జీలుగ 50,311 క్వింటాళ్లు, జనుము 21,291 క్వింటాళ్లు, పిల్లి పెసర 20,316 క్వింటాళ్ల ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 40,459 క్వింటాళ్ల విత్తనాలకు జిల్లాలకు సరఫరా చేయగా 19,667 మంది రైతులకు 5687 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేసి రూ.4.76 కోట్ల సబ్సిడీ ప్రయోజనాన్ని అందించినట్లు చెప్పారు. పచ్చిరొట్ట పంటుల నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి వివరించారు. ఈ పంటలను భూమిలో కలపడం ద్వారా సేంద్రీయ కార్బన్ శాతం పెరగడంతో పాటు నత్రజని నిల్వలు అధికమవుతయాని తెలిపారు.

దీనివల్ల రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గి, రైతుల సాగు వ్యయం నియంత్రణలో ఉండటమే కాకుండా భూముల ఉత్పాదకత కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. సహజ,సేంద్రీయ వ్యవసాయ విధానాల పట్ల రైతుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో పచ్చిరొట్ట సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ పంటల ప్రాముఖ్యతను వివరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహానికి రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

# దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** సస్పెండెడ్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతికి మరోసారి ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది.నేటితో ఆమె రిమాండ్ గడువు పూర్తి కానుండగా పోలీసులు కోర్టులో హాజరు పరిచి మరికొద్దిరోజులు రిమాండ్‌కు ఇవ్వాలని కోరారు. విచారణకు సహకరించకపోవడంతో మరింత గడువు కోరడంతో విజయవాడ ఏసీబీ కోర్టు ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఇప్పటికే పలుమార్లు శాంతికి రిమాండ్ పెంచుతూ వచ్చిన కోర్టు మళ్లీ రిమాండ్ విధించడంతో ఆమెకు ఊహించని షాక్ తగిలినట్లయింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శాంతిపై ఎసిబి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ యేడాది మార్చిలో శాంతి ఇంటితోపాటు సన్నిహితుల ఇళ్లలో సోదాలు చేసిన ఎసిబి విశాఖపట్నంలో ఎండాడలో ఖరీదైన ఫ్లాట్, తాడేపల్లి కుంచనవపల్లిలో జీ+2 బిల్డింగ్, 770 గ్రాముల బంగారం, 3 కిలలో వెండి అక్రమంగా ఉన్నట్లు తేల్చింది. ఆ తర్వాత ఆమెను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా ఏప్రిల్ 21 వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. ఆ తర్వాత మరోసారి మే 5వ తేదీ వరకూ మరో రెండు సార్టు కోర్టు రిమాండ్లు పొడిగించింది. తన వద్దనున్న బంగారం, వెంటి తన తల్లి, బంధువులుగా కానుకలుగా ఇచ్చినవని, ఫ్లాట్లు, ఇళ్లలోన్ల తీసుకుని కొన్నానని ఇప్పటికే విచారణలో చెప్పినట్లు తెలుస్తోంది.

# సిబిఎస్ఇ కొత్త చైర్మన్

>> తిలో గణకులు అన్సర్ షీట్ స్కాన్ కాపీలు పరిశీలనచేస్తారు. ఒఎస్ఎం వ్యవస్థలో ఎదురయిన తుపాను కారణంగా వైదొలిగిన ఛైర్మన్, కార్యదర్శుల స్థానంలో కొత్త అధికారులను నియమించి కేంద్రం ప్రక్షాళనకు శ్రీకారంచుట్టింది.

**విచారణకు ఆదేశం**

ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఒఎస్ఎం) వివాదంలో అవకతవకలు, లోపాలు ఉన్నాయనే ఆరోపణలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో పెరుగుతున్న ఆగ్రహం, నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. సిబిఎస్ఇ ఛైర్మన్, కార్యదర్శిని బదిలీ చేసింది. ఆన్‌స్క్రీన్ మార్కింగ్ వివాదంపై సమగ్ర విచారణ జరిపేందుకు కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఛైర్మన్ ఎస్. రాధా చౌహాన్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించింది.

## జనసేన హౌస్‌మోషన్ పిటిషన్ విచారణకు
# తెలంగాణ హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన హౌస్‌మోషన్ పిటిషన్ విచారణకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచిస్తూ ఈ వ్యాజ్యాన్ని తిరస్కరించింది. ఇప్పటికిప్పుడు పిటిషన్‌ను విచారణ చేయలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. వెకేషన్ బెంచ్‌లో మీ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు అని చీఫ్ జస్టిస్ బెంచ్ పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గచ్చిబౌలిలో 'తెలంగాణ నవ నిర్మాణ సభ' పేరుతో జనసేనాని పవన్ కల్యాణ్ ఓ సభ పెట్టాలని నిర్ణయించారు. జనసేన సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఈ విషయంపై జనసేన పార్టీ.. హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసింది. అయితే జనసేన పిటిషన్‌ను విచారించేందుకు హైకోర్టు నిరాకరించింది. జనసేన సభకు తెలంగాణ పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. జూబ్లీహిల్స్ మాదాపూర్‌లోని తన నివాసంలో పవన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు.

3-6Pg6exHMNWJQE.qxd:3-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1



# అమరావతి రైతులకు న్యాయం చేస్తాం

**• మావిగన్ ప్రతిపాదన రైతుల కోసమే • అవసరం అయితే భూములు వెనక్కి • రాజధాని రైతుల భేటీలో జగన్ స్పష్టీకరణ**



**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని ప్రాంత రైతులతో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రైతుల అభిప్రాయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. రైతులను బలవంతపెట్టి నిర్ణయాలు అమలు చేయడం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు వారిని సంతోషపెట్టే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని, ఇబ్బందులకు గురిచేస్తే నిర్ణయాలు తీసుకోకూడదని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజధాని ప్రాంతానికి చెందిన పలువురు రైతులు కలిశారు. ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు నేలపాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయితే రాజధాని నిర్మాణానికి ఇప్పటికే తీసుకున్న 50 వేల ఎకరాల భూముల పరిస్థితికే స్పష్టమైన దిశ లేదని జగన్ విమర్శించారు. అలాంటప్పుడు మరో 50 వేల ఎకరాలు అవసరమని ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదన్నారు. అందుకే ప్రత్యామ్నాయంగా మావిగన్ ప్రతిపాదనను సూచించినట్లు వెల్లడించారు. విజయవాడలో ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయం ఉండగా మరో ఎయిర్‌పోర్టు అవసరం ఏమిటని జగన్ ప్రశ్నించారు. ప్రస్తుతం విజయవడా విమానాశ్రయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అవి వచ్చే నెల్లో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే మచిలీపట్నం పోర్టు తమన ప్రభుత్వ హయాంలో ప్రారంభించామని, నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని జగన్ ఆరోపించారు. ప్రస్తుత విధానాల వల్ల భవిష్యత్తులో కూడా రాజధాని స్పష్టమైన రూపం లేకుండా పోతుందని అన్నారు. రాజధాని ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకే ఎకరాకు రూ.2 కోట్ల వరకు ఖర్చు అవుతుందని జగన్ పేర్కొన్నారు. రహదారులు డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కోసం జీవితాంతం భారీ వ్యయం చేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ మొత్తం ఖర్చు దాదాపు రూ.2 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. రాజధాని అభివృద్ధి పేరుతో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. ఎక్కడ చూసినా స్కాములే కనినిస్తున్నాయని, రాజధాని పేరుతో వరుసగా అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు.

మావిగన్‌ను గ్రోత్ కారిడార్‌గా ప్రకటిస్తే వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని జగన్ అభిప్రాయపడ్డారు. సుమారు 110 కిలోమీటర్ల పరిధిలో గ్రోత్ కారిడార్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తే మొత్తం ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులు ఏం కావాలంటే అది చేస్తాం. బలవంతం భూసేకరణ అనేది ఉండదు. అవసరం అయితే, భూములు వెనక్కి ఇస్తాం. ఇంకా ఇప్పుడు మీ పోరాటంలో మా పార్టీ న్యాయ విభాగం కూడా పాలు పంచుకుంటుంది. మా లీగల్‌టీమ్ మీకు అన్ని విధాలుగా సహాయ, సహకారిగా ఉంటుంది. పార్టీ తరపున లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేస్తాం. మీ తరపున గట్టిగా పోరాడతాం. మనం ఇప్పుడు చేయగలిగింది న్యాయ పోరాటం మాత్రమే. మూడేళ్ల తర్వాత దేవుడి దయ వల్ల మన ప్రభుత్వం ఏర్పడితే, మీకు పూర్తి న్యాయం చేస్తాం. అవకాశం ఉంటే భూములు కూడా తిరిగి ఇస్తాం. దౌర్జన్యం చేసే వారికి శిక్ష తప్పదు అన్నారు. ముఖ్యమంత్రిగా చేయకూడని పని చంద్రబాబు చేస్తున్నారు. రైతులు భూమి ఇవ్వకపోతే, ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయడం, కాలువ తవ్వడం, రోడ్లు వేయడం, తోడిన నీరు పంపింగ్ చేయడం, దగ్గరలో రిజర్వాయర్లు ఉంటే, గండి కొట్టి, నీరు పారేలా చేయడం దారుణం ఏ రకంగా మీకు దౌర్జన్యం చేస్తున్నారో.. వారందరికి శిక్ష పడేలా చేస్తాం. మీకు న్యాయం చేస్తాం. ఇప్పుడు తప్పు చేస్తున్న ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించేలా చేస్తాం. మీ తరపున పోరాడేందుకు లీగల్ కమిటీ వేస్తాం. దాని ద్వారా అమరావతి రైతులకు న్యాయం చేయడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తామని జగన్ చెప్పారు.

## టిటిడి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు పటిష్ట చర్యలు



**తిరుమల, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యా సంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అలిపిరిలోని ఎస్వీబీసీ కార్యాలయం నుండి టిటిడి డిఇఒ వెంకటసునీల్‌తో కలిసి కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇఒ డాక్టర్ శరత్ మాట్లాడుతూ అడ్మిషన్ల నిర్వహణ కోసం ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిటిడి డిఇఒ వెంకటసునీల్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## స్వికార్‌లో పెరిగిన క్యాన్సర్ బాధిత రోగుల రిజిస్ట్రేషన్లు

**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతిలో క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గత మూడేళ్లలో కొత్తగా నమోదవుతున్న క్యాన్సర్ రోగుల సంఖ్య 175 శాతం మేర పెరిగిందనేది వైద్యవర్గాల సమాచారం. టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్‌కు చెందిన వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ (స్వికార్) విడుదల చేసిన గణాంకాలు ఈ షాకింగ్ నిజాన్ని వెల్లడించాయి. స్వికార్ నివేదిక ప్రకారం 2022 చివరి నాటికి 2,556గా కేసులు ఉండగా కొత్త క్యాన్సర్ రిజిస్ట్రేషన్ల సంఖ్య గత ఏడాది చివరికి ఏడువేలు దాటింది. ఇదే కాలంలో క్యాన్సర్‌గా నిర్ధారణ అయిన కేసులు 1,437 నుండి 3,413కి రెట్టింపు అయ్యాయి. 2022 మధ్యకాలం నుంచి ఇప్పటివరకు దాదాపు 11 వేల కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. గుట్కా, పొగాకు ఉత్పత్తుల వాడకం విపరీతంగా ఉండటమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని వైద్య నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా స్వికార్ తన సేవలను గణనీయంగా విస్తరించింది. పొగాకు మాన్పించేందుకు ప్రత్యేకంగా "టొబాకో సెసేషన్ క్లినిక్" ప్రారంభించడంతో పాటు, సమాజంలో అవగాహన కల్పించేం దుకు 20కి పైగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆటో యూనియన్లు, పాఠ శాల విద్యార్థులు లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రాథమిక దశలో లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు చెబుతున్నారు.

## చంద్రబాబు వెన్నుపోటు పాలనపై పోరుబాట



**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల చంద్రబాబు వెన్నుపోటు పాలనపై 'పోరు బాట' కార్యక్రమం చేపడుతున్నట్లు వైసిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం వైఎస్సార్సీపీ తిరుపతి ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 149 మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ నెల 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్సీపీ నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో 673 ఉపసంహరించాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు**

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమైన జీవో 673 ఉపసంహరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ లోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్‌తో కలిసి బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి, ఎన్డీఏ పాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మున్సిపాలిటీలను ప్రైవేటీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 673 విడుదల చేయటం శోచనీయమన్నారు. వికసిత్ భారత్, వికసిత్ ఎపి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినాశకర విధానాలు చేపట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని 123 కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు, 21 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల లోని ఆస్తులను బడా కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పూనుకోవటం గర్హనీయమన్నారు. మున్సిపల్ స్థలాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, కార్యాలయాలు, పార్కులు, ఆడిటోరియంలు, స్టేడియాలు సర్వం కారు చౌకగా ప్రైవేటీకరణ ముసుగులో బడా సంస్థలకు దాఖలుపరిచే ప్రయత్నాలు ప్రమాదకరమని హెచ్చరించారు. మంచినీటి సరఫరా, డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు మొత్తం పౌర సేవలను వ్యాపార పరం చేస్తూ ఆదేశాలు ఇవ్వడం హానికరమన్నారు. పట్టణాభివృద్ధికి రూ.45 వేల కోట్లు నిధులు అవసరమని, ప్రభుత్వం వాటిని సమకూర్చలేదనే సాకుతో పట్టణాలను బడా సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలిపెట్టడం తగదని మండిపడ్డారు.

## అమరావతిపై జగన్ వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారహితం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిపై వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ అనుసరిస్తున్న వైఖరిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి గురించి వైఎస్ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైన వన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది గత వైసిపి ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అర్థవంతంగా నిలిపివేసి ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.

## పారిశ్రామిక విద్యుత్ సమస్యలపై నేడు విడియో కాన్ఫరెన్స్



**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి నేటి ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవస్థలో లోటుపాట్లు, ఓల్టేజ్ మార్పులు, బిల్లింగ్, సోలార్ నెట్ మీటరింగ్, ఓపెన్ యాక్సెతోపాటు భద్రతా అంశాలకు సంబంధించిన సమస్యలను పారిశ్రామిక వినియోగదారులు చర్చించేందుకు వీలుగా ప్రతినెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనదలచిన పారిశ్రామిక వినియోగదారులు ప్రతి నెలా మొదటి బుధవారానికి 7 రోజుల ముందు నుంచి మొదటి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు 89777 79471 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యుత్ సమస్యపై చర్చించి, పరిష్కరించుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లింకును సంబంధిత వినియోగదారులకు పంపడం జరిగిందని తెలిపారు.

## సెల్ టవర్ పై నుంచి దూకి ఒకరి ఆత్మహత్య



**కొడవలూరు (నెల్లూరు), జూన్ 2 ప్రభాతవార్త:** కొడవలూరు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో సెల్ టవర్‌పై నుంచి దూకి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు, మృతుడు విడవలూరు మండలం తుమ్మగుంట గ్రామంలోని అరుంధతి వాడకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి. అతనికి వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. బేల్దారి మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటన స్థలాన్ని సిఐ ఓ.దుర్గాప్రసాదరావు పర్యవేక్షించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## విజయవాడలో జిఎస్‌టి అప్పిలేట్ ట్రైబ్యునల్ (జిస్టాట్) ప్రారంభం

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో జిఎస్‌టి అప్పిలేట్ ట్రైబ్యునల్ (జీస్టాట్) అధికారికంగా ప్రారంభమయ్యింది. జీస్టాట్ కార్యాలయాన్ని తాత్కాలికంగా విజయవాడ లబ్బీపేట బృందావన్ కాలనీలోని వినమ్గర్ అపార్ట్మెంట్స్ (ఫ్లాట్ నంబరు 401) ఏర్పాటు చేశారు. అలాగే విజయవాడ, విశాఖపట్నంలలో రెండు బెంచ్లు ఏర్పాటయ్యాయి. ఎపి జీస్టాట్ ఉపాధ్యక్షుడు భాస్కర్రెడ్డి వేమిరెడ్డి, సాంకేతిక సభ్యులు (సెంట్రల్) సతీష్ కుమార్ అగర్వాల్‌ను ఎపి జీస్టాట్ బెంచ్‌లో సభ్యులుగా నియమించారు. విజయవాడ బెంచ్ పరిధిలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలు ఉన్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలు విశాఖపట్నం బెంచ్ పరిధిలో ఉన్నాయి. ఆయా జిల్లాలకు చెందిన పన్ను చెల్లింపుదారులు, శాఖాధికారులు, అధికారిక ప్రతినిధులు, తదితరులు అప్పీళ్లు, అప్లికేషన్లు సంబంధిత బెంచ్‌ల వద్ద దాఖలు చేయాల్సి ఉంటుంది.



## మత్తుకు దూరంగా ఉండండి

**• 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యం: ఎస్పీ సుబ్బరాయుడు**

**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డిఎస్పీల ఆధ్వర్యంలో 'మెగా గంజాయి టెస్టింగ్' కార్యక్రమాలు నిర్వహించారు. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు, ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. 'మత్తుకు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెరకుగడల అలంకరణతో గంగమ్మ అభయం



**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల్లో మూడవ మంగళవారం ఆలయం ఆవరణం చెరకు గడల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జాతరలో జరిగేలాగే గంగమ్మకు వేకువజామున ప్రత్యేక అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం ఆలయం పూర్తిగా, గంగమ్మను చెరకుగడలతో అలంకరించారు. అర్చకులు అమ్మవారికి కర్పూర హారతులిచ్చి నివేదనలు సమర్పించారు. ఆలయ చైర్మన్ నైనార్ మహేశ్ యాదవ్, సభ్యులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్ స్వయంగా భక్తులకు దర్శనం చేయించారు. భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

### ప్రధాన జాతరను తలపించిన 'మరు పొంగళ్ళు'

తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మూడవ మంగళవారం 'మరు పొంగళ్ళు' కార్యక్రమం భక్తిభావంతో ఆధ్యాత్మిక వైభవాలతో అత్యంత ఘనంగా జరిగింది. తిరుపతి నగర ప్రజల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, పొంగళ్ళ సమర్పణలు నిర్వహిస్తూ భక్తులు అపారమైన భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. మంగళవారం ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ, ఆధ్యాత్మిక వేషధారణలతో భక్తి పరవశంగా ప్రత్యేక ఊరేగింపులో పాల్గొన్నారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు సాగింది.

## 10 కంటైనర్లలో ఆవుల అక్రమ రవాణా



**పెద్దమండెం,గాలివీడు, జూన్ 2 ప్రభాతవార్త:** తంబళ్లపల్లి నుండి పెద్దమండెం వైపు 10 కంటైనర్లలో ఆవులు, దున్నపోతులు తరలిస్తున్నట్లు గుర్తించిన స్థానికులు వాహనాలను అడ్డుకున్నారు. తీరా చూస్తే అందులో ఆవులు, దున్నపోతులు సుమారు 450కి పైగా ఉన్నట్లు లెక్కలు వేశారు. ఈ పశువులు అనంతపురం మార్కెట్ నుంచి ఉంగనూరు సంతకు తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్లు తెలిపారు. అయితే పశువులు ఇన్ని వాహనాల్లో రావడం పలు అనుమానాలకు తావివ్వడంతో స్థానికులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతపురం నుండి నేరుగా మొలకలచెరువుపై వెళ్లాల్సి ఉండగా దారి తప్పించి కుక్కంటి మీదగ కొటాల బండ్రేవ్ పై పెద్దమండెంకు రావడం జరిగింది. బండ్రేవు పటాల గ్రామస్తులు వాహనాలను పెద్దమండెం వరకు వెంబడించారు. వాహనాలకు సిసి కెమెరాలు కూడా అమర్చి ఉండడం కంటైనర్లు చాలా పొడవుగా ఉండడంతో ప్రజలకు చాలా అనుమానాలు వెల్లువెత్తాయి. పెద్దమండెంకు రాగానే పలువురు స్థానికులు వాహనాలను అడ్డుకొని విచారణ చేపట్టారు. అనంతరం తంబళ్లపల్లి సిఐ దస్తగిరి, ఎస్ఐ అనిల్ కుమార్, పెద్దమండెం ఎస్ఐ హరిహార ప్రసాద్ వచ్చి విచారణ చేపట్టారు. 10 వాహనాలు వాటి రిజిస్ట్రేషన్ డ్రైవర్ల వివరాలు సేకరించారు. వాటిని చిన్నమండెం మండలం గొర్ల ముదివేడు గోశాలకు తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపరచండి

**• బార్ మానవహక్కుల కమిటీ చైర్మన్ రాంప్రసాద్**



**విజయవాడ (కార్పొరేషన్), జూన్ 2 ప్రభాతవార్త:** కృష్ణలంక పోలీసులు అక్రమంగా మార్కాపురం నుండి నిర్బంధంలోకి తీసుకున్న గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చాలని బార్ మానవ హక్కుల కమిటీ చైర్మన్, న్యాయవాది ఎఎస్ఎస్ రాంప్రసాద్ డిమాండ్ చేశారు. బెజవాడ సిటీ సివిల్ కోర్టుల వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20రోజుల క్రితం కృష్ణలంక పోలీసులు మార్కాపురంలో నివసిస్తున్న గాదె సాయికృష్ణను 20 రోజుత క్రితం కృష్ణలంకకు చెందిన కానిస్టేబుళ్ళు విజయవాడకు తీసుకువచ్చారని, ఇతనిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని కేసులలో అయితే వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే చట్ట ప్రకారం కోర్టులో హాజరుపర్చకుండా అతనిని అప్పటి నుండి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచుకున్నారని తెలిపారు. తాము నిజనిర్ధారణకై మార్కాపురం వెళ్ళినపుడు గాదె సాయిక్ృష్ణ ఇంటి చుట్టుపక్కల నివసించేవారు కృష్ణలంక పోలీసులు తీసుకెళ్ళినట్లు వెల్లడించారన్నారు. తాము కృష్ణలంక పోలీసులను స్టేషన్‌లోని సిసి పుటేజిని ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. కృష్ణలంక సిఐ నాగరాజును కూడ అడిగితే తాము తీసుకురాలేదని చెప్పారన్నారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి తన కుమారుడిని కృష్ణలంక పోలీసులే తీసుకువెళ్ళారని చెబుతోందని, కృష్ణలంక సిఐ నాగరాజును కలవగా 'నీ కుమారుడు ఇక చనిపోయాడనుకో' అని ఆయన విజయలక్ష్మితో పేర్కొన్నాడని వాపోయారు. కృష్ణలంక సిఐపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని సాయికృష్ణను కోర్టుకు హాజరుపర్చేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చకపోతే తాము కోర్టులో న్యాయపోరాటం చేస్తామన్నారు.

గత నెలలో కృష్ణలంక పోలీసులు తమ ఇంటికి వచ్చి సిఐ స్టేషన్‌కు రమ్మంటున్నారంటూ తన కుమారుడిని తీసుకెళ్ళారని, ఆ సమయంలో తన సెల్‌ఫోన్‌ను కూడ లాక్కెళ్ళారని, తాను ఆ ఫోను కోసం,తన కుమారుని కోసం చాలా రోజుల పాటు స్టేషన్‌కు తిరగ్గా, తన సెల్‌ఫోన్‌ను తనకిచ్చారని, వాటిలో ఉండాల్సిన తన కుమారుడి ఫొటోలను తొలగించారని సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి వాపోయారు. తన కుమారుని గురించి అడిగితే 'ఇక నీ కుమారుడు చనిపోయాడనుకో అని' సిఐ తనతో పేర్కొన్నాడన్నారు. తన కుమారుడిని కృష్ణలంక పోలీసులు చంపేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ, బతికుంటే తన కుమారుడిని చట్ట ప్రకారం కోర్టులో హాజరుపర్చాలని పేర్కొంటూ ఆమె అక్కడి కక్కడే స్పృహ తప్పి పడిపోయారు. అనంతరం బార్ మానవ హక్కుల కమిటీ చైర్మన్ రాంప్రసాద్‌తో పాటు పలువురు న్యాయవాదులు గేటు వద్ద కృష్ణలంక పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిడిఎస్ సత్యన్నారాయణ, మీడియా కమిటీ చైర్మన్ విష్ణుబొట్ల జయప్రకాష్, రవీంద్ర, బండ్ల సాంబశివరావు, తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో మృతదేహం

**సంగం (నెల్లూరు), జూన్ 2 ప్రభాతవార్త:** సంగం పరిధిలోని కంద్రిక సమీపంలో కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఒ మృతదేహం స్దానికులు గుర్తించారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్దలానికి చేరుకొని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## అలిపిరిలో భక్తుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా తాత్కాలిక దుకాణాల తొలగింపు



**తిరుమల, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల సౌకర్యార్థం తిరుపతి అలిపిరి ప్రాంతంలో దుకాణాలు వెలిశాయి. ఈ దుకాణాలను కొందరు పేదలు నడుపుకుంటున్నారు. ఇటీవల అరకు కాఫీ దుకాణం కోసం జిల్లా యంత్రాంగం, పోలీసులు సంయుక్తంగా దుకాణాలను తొలగించారు. దీంతో పేదలు చాలావరకు ఉపాధి కోల్పోయారని ఆవేదన వెలిబుచ్చారు. అలిపిరి ప్రాంతంలో తాత్కాలిక దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన దుకాణదారులు మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన వారిలో అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైనంత మేరకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



## మన్యం గ్రామాల్లోకి గజరాజులు

**ఉద్యాన వ్యవసాయ పంటలు ధ్వంసం**

**పార్వతీపురం మన్యం జిల్లా (మక్కువ), జూన్ 2 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా మండలంలో మార్కొండ పుట్టి పంచాయతీ పెదగాసిల, పాత గాసిల, కే గాసిల గ్రామాలలో మంగళవారం ఉదయం నుండి గజరాజులు సంచరించాయి. ఒక్కసారి కూడా ఏనుగుల గుంపును చూసి గ్రామస్తులంతా భయాందోళనకు గురయ్యారు. ఎలిఫెంట్ ట్రాక్టర్స్ వాటి కూడా ఉన్నప్పటికీ ఏనుగులు చూసేందుకు వచ్చిన జనాలు తాకిడికి కొంచెం సిబ్బందికి ఇబ్బందిగానే మారింది. గత కొన్ని సంవత్సరాలుగా మన్యంలో గజరాజులు సంసరిస్తున్నప్పటికీ వాటిని పూర్తిగా అడవిలోకి తరలించేందుకు తగు చర్యలు తీసుకున్నప్పటికీ అవి గ్రామాల సమీపంలోనే సంతరిస్తున్నాయి అయితే ఫారెస్ట్ సిబ్బంది సంబంధిత పరిసర గ్రామాలలో గ్రామస్తులను ఎలర్ట్ చేసినప్పటికీ గ్రామస్తులు మాత్రం భయం గుప్పెట్లో బతుకుతున్నారు. పాత గాసిల సమీపంలో ఉదయం నుండి ఒక అరటి తోటలో టిస్టా వేసి అరటి తోటను ఆ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గోవులశాలను వ్యవసాయ ఉపకరణలను డ్రిప్పు ఫిల్టర్లను పూర్తిగా ధ్వంసం చేశాయి. లక్షలాది రూపాయలు నష్టం కలగడంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వాటిని దారి మార్చి అడవుల్లోకి వెళ్లే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ (విశాఖపట్నం-ప్రభాతవార్త)





విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె.ఎస్. బింద్రా, ఐఆర్‌టీఎస్, రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ని విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్, పోర్ట్ చైర్‌పర్సన్‌గా బింద్రా చేపట్టిన నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

### టేకాఫ్ అయిన 10 నిమిషాలకే..

## విశాఖకు తిరిగొచ్చిన ఎయిర్ ఇండియా విమానం



8లో

# 'పెందుర్తి'లో అంతా



## ప్రభుత్వ భూములు, చెరువులు, కొండ పోరంబోకులపై దండయాత్ర.. -భూ ఆక్రమణల్లో 'మాజీ'ల పాత్ర అధికంగా ఉందనే ఆరోపణలు -సర్కారు భూములను ఆక్రమించుకుంటున్నా.. కానరాని చర్యలు

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

పెందుర్తి నియోజకవర్గంలో భూ ఆక్రమణల వ్యవహారం రోజురోజుకూ తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ భూములు, చెరువులు, కొండ పోరంబోకు ప్రాంతాలు, ఖాళీ స్థలాలు లక్ష్యంగా భారీ స్థాయిలో ఆక్రమణలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం కళ్లముందే ఈ వ్యవహారాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఒకవైపు అధికారంలో వున్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఆక్రమణలను సహించబోమంటూ హెచ్చరికలు జారీ చేస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ నిర్మాణాలు, భూముల విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆక్రమణలు వెనుక 'మాజీ ప్రతినిధులు' పాత్ర ఉందన్నది బహిరంగ రహస్యమే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా, సర్వే నం.260లో వరుస నిర్మాణాలు పెందుర్తి పరిధిలోని సర్వే నంబర్ 260లో ప్రభుత్వ భూమిలో వరుసగా నిర్మాణాలు వెలిసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు లేకపోయినా, షెడ్లు, గదులు, నివాసాల నిర్మాణం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక నిర్మాణం పూర్తవ్వడానికి రోజులు, వారాలు పడుతుంటే సంబంధిత శాఖలకు సమాచారం లేకపోవడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయిన తర్వాత మాత్రమే అధికారులకు కనిపిస్తున్నాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కొండ పోరంబోకులు ప్లాట్లుగా మారుతున్నాయా?**

చినముషిడివాడ ప్రాంతంలోని 8వ పేజీలో

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, ప్రభాతవార్త

ఈ నెల 08వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించిననున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. సాగర్ నగర్ వద్ద విద్యుత్ శాఖ పరిధిలోని సీవోఈఈటీ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిసన్) భవనంలో జరిగే కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి భాగస్వామ్యం కానున్నారు. ఈ క్రమంలో అక్కడ జరిగే ఏర్పాట్లను చూసిన ఆయన సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. సీవోఈఈటీ నుంచి నిర్వహించే కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యకలాపాలు, విద్యుత్ సరఫరా నియంత్రణ చర్యలను ఆ రోజు ముఖ్యమంత్రి పరిశీలించనున్నందున దానికి సంబంధించిన అంశాలను సరి చూశారు. అలాగే వివిధ స్టార్టప్ ఔత్సాహికులతో జరగనున్న ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అంశాలపై విద్యుత్ శాఖ, ఇతర అధికారులతో చర్చించారు. ఫోటో ఎగ్జిబిషన్, బోర్డు రూమ్, స్టార్టప్ ప్రతినిధులతో ముఖాముఖి తదితర కార్యకలాపాలకు సంబంధించిన అంశాలపై పరిశీలన చేశారు. పర్యటనలో ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, డీసీపీ మణికంఠ, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఏసీపీలు, విద్యుత్ శాఖ సీజీఎంలు, ఎస్.ఈ., ఈఈ, డీఈలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# భోగాపురం చేరుకోవడం ఇక సులువు..

## కీలక రహదారులపై వీఎంఆర్డీఏ ఫోకస్ -రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలి: మెట్రోపాలిటన్ కమిషనర్



విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త:

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇక్కడ జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధమవుతున్న భోగాపురం విమానాశ్రయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 25వ తేదీ నాటికి బృహత్ ప్రణాళిక రహదారులను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రహదారుల నిర్మాణంతో పాటు జాతీయ రహదారులకు అనుసంధానమయ్యే ప్రధాన కూడళ్ల అభివృద్ధి, దిశా నిర్దేశక సైన్‌బోర్డుల ఏర్పాటు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నగరం నుంచి విమానాశ్రయానికి ప్రయాణించే వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చేరుకునేలా మార్గాలను స్పష్టంగా సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా భోగాపురం విమానాశ్రయానికి సులభంగా చేరుకునేలా ప్రత్యేక రోడ్ మ్యాప్‌లు సిద్ధం చేసి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఓఎస్డీ కృష్ణా నాయక్, పర్యవేక్షక ఇంజనీర్లు, ప్రణాళికా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరచాలి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త :

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల అభివృద్ధి, పచ్చదనం పెంపు పనులను మరింత సమర్థవంతంగా చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఈస్ట్, సౌత్, పెందుర్తి జోన్లలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన పారిశుద్ధ్య పనులు, రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు, హార్టికల్చర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకానగర్, రెల్లివీధి, జిల్లా పరిషత్ జంక్షన్, శ్రీకాంత్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల రోడ్లపై చెత్త కనిపించడంతో సంబంధిత అధికారులను ప్రశ్నించిన కమిషనర్, ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణను శాతం వందకు నిర్వహించి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు, వీధులు, కాలనీల్లో చెత్త పేరుకుపోయే పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. వ్యర్థాల సేకరణ, తరలింపు వాహనాల పనితీరును పరిశీలించిన ఆయన, ప్రజలతో మాట్లాడి క్లాప్ వాహనాలు నిత్యం వస్తున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. నాలుగు డస్ట్‌బిన్లలో వ్యర్థాలను వేరు చేసి అందించడం ద్వారా నగర పరిశుభ్రతకు సహకరించాలని ప్రజలకు సూచించారు. అనంతరం పెందుర్తి జోన్‌లోని నాయుడుతోట జంక్షన్, వేపగుంట--జుత్తాడ, వేపగుంట--పినగాడి రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్, వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగర సుందరీకరణ, పచ్చదనం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ హార్టికల్చర్ అధికారులు ప్రతిరోజూ ఉదయం వార్డుల్లో పర్యటించి పనులను పర్యవేక్షించాలని సూచించారు.

# విశాఖకు రైల్వే మహాద్వారం..

## దక్షిణ కోస్తా జోన్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త పట్టాలు



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే (ఎస్‌సీఓఆర్) జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతో ఉత్తరాంధ్ర జిల్లాలైన ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు అభివృద్ధి అవకాశాల కొత్త దారి తెరుచుకుంది. చాలా కాలంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్న రైల్వే జోన్ కల సాకారం కావడంతో ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల విస్తరణకు ఊతం లభించనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొత్త జోన్ ప్రధాన కార్యాలయం విశాఖపట్నంలో ఉండటంతో పరిపాలనా నిర్ణయాలు స్థానికంగానే వేగంగా తీసుకునే అవకాశం ఏర్పడింది. దీంతో రైల్వే ప్రాజెక్టుల ఆమోదం, నిధుల కేటాయింపు, పనుల అమలులో జాప్యాలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, మూడో లైన్, యార్డుల అభివృద్ధి వంటి పనులు వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది.

### పారిశ్రామికంగా అభివృద్ధి..

ఉమ్మడి విశాఖ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, విశాఖ పోర్టు, గంగవరం పోర్టు, అనకాపల్లి పారిశ్రామిక మండలాలకు సరుకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. దీంతో పరిశ్రమలకు రవాణా వ్యయాలు తగ్గి పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయి. విశాఖ నగరం రైల్వే పరిపాలనా కేంద్రంగా ఎదగడం వల్ల అనుబంధ రంగాల్లో ఉద్యోగావకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభించవచ్చని భావిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజ సంపద రవాణాకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల రైతులు, వ్యాపారులకు ప్రయోజనం 8వ పేజీలో

## తియ్యని పాటల మధ్య ఏఈ వెంకటేశ్వరరావు పదవీ విరమణ



పద్మనాభం, జూన్ 2,ప్రభాతవార్త

మండల పరిషత్ సమావేశ నూతన మందిరంలో మంగళవారం మండల ఏఈ భట్టు వెంకటేశ్వర రావు పదవీ విరమణ కార్యక్రమంను నాయకులు, అధికారులు తియ్యని పాటల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈ జగదీష్, మండల టీడీపీ అధ్యక్షులు కె.రమణ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ సభ్యులు కె.దామోదరరావు, ఎంపిడిఓ నగేష్,సీనియర్ నాయకులు నందీష్‌లతో పాటు పలువురు నాయకులు, అధికారులు వెంకటేశ్వరరావు దంపతులను పూలమాలలు, శాలువులు, బహుమతులతో తీయ్యని పాటలతో ఘనంగా సన్మానించారు. అధికారులు వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాదు, ఎర్రిబాబు, గోవింద, ఎంఎస్ఆర్, పాల్గొన్నారు.

## రూ.86.10 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 50వ వార్డు మురళీనగర్ వర్మా కాంప్లెక్స్ జంక్షన్ వద్ద గౌరవ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో రూ.86.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్ట నున్న ఈ పనులు స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించనున్నాయి. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు పారుదల సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాల కోసం కాలు వలు, కల్వర్టులు, రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు.

### చేపట్టనున్న అభివృద్ధి పనులు..

శ్రీ శోభ టిఫిన్స్ నుండి హంసా హోండా, బిర్లా జంక్షన్ (సర్వీస్ రోడ్) వరకు మూసుకుపోయిన వర్షపు నీటి కాలువ (ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్) అత్యవసర మరమ్మతులు – రూ.11.80 లక్షలు. వర్మా కాంప్లెక్స్ జంక్షన్, మురళీనగర్‌లో వీఆర్‌సీసీ కల్వర్టు నిర్మాణం – రూ.15.20 లక్షలు. శ్రీ శోభ టిఫిన్స్ నుండి హంసా హోండా, బిర్లా జంక్షన్ (సర్వీస్ రోడ్) వరకు బీటీ రహదారి నిర్మాణం – రూ.19.85 లక్షలు. డోర్ నంబర్ 37-5-34/14/2 నుండి 37-6-52 వరకు హిల్‌లాక్ ప్రాంతంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం– రూ.19.30 లక్షలు. సాయి రామ్ అపార్ట్‌మెంట్ నుండి 50వ వార్డు ఉత్తర భాగం వరకు ఆర్‌సీసీ పైపుల ద్వారా మురుగు నీటి పారుదల పనులు– రూ.19.95 లక్షలు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు నజీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బాబు, సనపల వరప్రసాద్, కూన వెంకట్రావు, శ్యామల, అప్పలకొండ యాదవ్, రామకృష్ణ, నారాయణరావు, రామకృష్ణ సాగర్, అధిబాబు, రావిరాజు, బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సముద్ర ఆహార ఎగుమతులపై 5, 6 తేదీల్లో విశాఖలో నేషనల్ వర్క్‌షాప్

### హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వ్యాపార, పరిశోధనా సంస్థల ప్రతినిధులు -సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం,జూన్ 2,ప్రభాతవార్త

భారత ప్రభుత్వం మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూన్ 5,6 తేదీలలో విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించనున్న "నేషనల్ వర్క్‌షాప్ ఆన్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్" కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. నోవాటెల్ వేదికగా జరిగే వర్క్‌షాప్‌కు కేంద్ర మంత్రులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు, సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థలు, స్టార్టప్ సంస్థలు, ఐసీఏఆర్ మత్స్య పరిశోధనా సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. వర్క్‌షాప్ ప్రారంభ సమావేశానికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్, కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు హాజరుకానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చేందుకు రవాణా, భద్రత, ప్రోటోకాల్, వసతి, వైద్య సేవలు, పారిశుధ్యం తదితర అంశాలపై ఆయా శాఖలు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ఎంపెడా, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు, సంబంధిత సంస్థలు సమన్వయం వహించాలని ఉత్వర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు.

## ప్రగతి సాధనలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలి

### కేపీఐల మెరుగుదల, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కృషి చేయాలి -విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

విశాఖపట్నం, జూన్ 2,ప్రభాతవార్త



జిల్లాలో ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగు పరచడం, ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించడం, 2026-27 సంవత్సర లక్ష్యాల సాధనకు సమర్థవంత మైన కార్యాచరణ రూపొందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నియోజవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్స్, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల పనితీరును కీలక పనితీరు సూచికలు ప్రజా అభిప్రాయ సర్వేలు, సేవల అందజేత ప్రమాణాల ఆధారంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల పురోగతి ని సమీక్షిస్తూ ఉపాధి కల్పన, ప్రజా సేవల విస్తరణ, ప్రత్యేక అధికారులతో సమన్వయం, అభివృద్ధి కార్యక్రమా ల ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా సామాజిక బాధ్యత కార్యక్రమాల కింద బాధితులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. విజన్ యూనిట్లు.. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో కలిసి పని చేయాలన్నారు. ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా చేసుకొని పారదర్శకత, జవాబుదారీతనం తో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా విజన్ యూనిట్లు పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సీపీవో శ్రీనివాసరావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి.గోవిందు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## బృహత్ ప్రణాళిక ప్రాధాన్యత రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలి

### విమానాశ్రయానికి వేగంగా చేరుకునేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలి -వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, ప్రధాన కూడళ్లను అభివృద్ధి పరచాలి

విశాఖపట్నం జూన్ 2,ప్రభాతవార్త



భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానించే ప్రధాన రహ దారుల నిర్మాణం అనుకున్న సమ యానికి పూర్తి చేయాలని వీఎమ్ ఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, అధికారులను ఆదేశించారు. భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయం వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తరుణంలో ఈ నెల 25 తేదీ నాటికి బృహత్ ప్రణాళిక రహ దారులు వాడుకలోకి తీసుకొనివచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం ఎమ్ఆర్డీఏ సమావేశ మందిరంలో ప్రణాళిక, ఇంజనీరింగ్, జీవీఎంసీ, ఎన్‌హెచ్ విభాగం, రహదారుల, భవనాలశాఖ, జీఎమ్ఆర్‌కు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణ మార్గాల్లో ప్రధానంగా జాతీయ రహదారులకు కనెక్ట్ అయ్యే కూడళ్ల అభివృద్ధి, మార్గాలను తెలియజేసే సూచికలను ఏర్పాటు చేయాలని, నగరం నుంచి ఎయిర్ పోర్టు కు ఈ ప్రధాన రహదారులను ఉపయోగించి వెళ్ళే విమాన ప్రయాణికులు ఎలాంటి అవరోధాలు లేకుండా అనుకున్న సమయానికి చేరుకునేలా రహదారులపై స్పష్టంగా కనిపించేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా విమానాశ్రయానికి వేగవంతంగా చేరుకునేలా రోడ్ మ్యాప్‌లను సిద్ధం చేయాలని, వాటి గురించి ప్రయాణికులు తెలుసుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలని సూచిం చారు. ప్రస్తుతం జరుగుతున్న రహదారి నిర్మాణ పనులపై అంశాల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శ్రీమతి దాట్ల కీర్తి, ప్రధాన ఇంజనీర్ వినయ్‌కుమార్, ఓఎస్ డి.కృష్ణా నాయక్, పర్యవేక్షక ఇంజనీర్లు మధుసూదన రావు, రాంబాబు, ముఖ్య ప్రణాళిక అధికారిణి దివ్యలత, కార్యనిర్వహక ఇంజనీర్లు సుధీర్, దుర్గా ప్రసాద్, రామరాజు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్చకునిపాలెంలో కోలాహలంగా బంగారమ్మ ఉత్సవాలు



పద్మనాభం, జూన్ 2,ప్రభాతవార్త

మండలంలో అర్చకునిపాలెం గ్రామంలో కొలువుదీరిన బంగారమ్మ అనుపోత్సవాలు మంగళ వారం రాత్రి కోలాహలంగా ముగిసాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం అమ్మవారి ఘటాలను ఊరేగించారు. అనంతరం వీధిలో ఉన్న సతకం పట్టు వద్ద అమ్మవారి ప్రతిమలను కొలువుదీర్చి పూజలు చేసారు. అనంతరం పూర్వ ఆచారం ప్రకారం రథాలను పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించారు. తరువాత అమ్మవారి అనుపోత్స వంను ఘనంగా జరిపారు. గ్రామ ప్రజలు పసుపు కుంకుమలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావుకు డీఎస్పీగా పదోన్నతి



ఆరిలోవ, జూన్ 2, ప్రభాతవార్త

ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్.మల్లేశ్వరరావుకు డీఎస్పీగా పదోన్నతి లభించింది. 1996 బ్యాచ్‌కు చెందిన మల్లేశ్వరరావు శ్రీకాకుళం జిల్లా నందిగాం, మందస విశాఖ జిల్లా మల్కాపురం, చోడవరం, అనకాపల్లి, పాయకరావుపేటలో సబ్ ఇన్స్పెక్టర్ అనంతరం పాయకరావుపేటలో పదోన్నతి పొందిన తర్వాత సిఐగా సిసిఆర్బి శ్రీకాకుళం, కాశీబుగ్గ, ఎలమంచిలి, కొత్తకోట ఏపీ ట్రాన్స్‌కో, గాజువాక, ఎంవిపి, ఆరిలోవ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం సంపాదించారు. ఎన్నో కేసులు ఛేదించిన ఘనత ఆయన సొంతం. ముఖ్యంగా ఆరిలోవలో రౌడీ షీటర్లను కట్టడి చేయడంతో పాటు గంజాయి బ్యాచ్‌లను కంట్రోల్ చేయడంలో ఆయన రూటేజ్ సపరేటుగా ఆరిలోవ ప్రజల్లో ప్రత్యేక స్థానం దక్కించుకున్నారు. ఈ తరుణంలో నగరంలోని 21 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ హోంశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమోషన్ పొందిన అధికారులు 15రోజుల్లోగా తమ నూతన బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. మల్లేశ్వరరావుకు పదోన్నతి రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## 9న జీవీఎంసీ సౌత్ జోన్‌లో బహిరంగ వేలం

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సౌత్ జోన్ (సూర్యబాగ్) పరిధిలోని పలు వాణిజ్య సముదాయాల్లో ఖాళీగా ఉన్న షాపు రూములు, మూడు మార్కెట్లు, రెండు కళ్యాణ మండపాలను లీజుకు ఇవ్వడానికి జూన్ 9న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జీవీఎంసీ సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు తెలిపారు. గజిట్ నోటిఫికేషన్ నెం.18/2026లో పేర్కొన్న నిబంధనల ప్రకారం, లీజు కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉండనుంది. ఈ బహిరంగ వేలం జూన్ 9వ తేదీ ఉదయం 11 గంటలకు సూర్యబాగ్‌లోని సౌత్ జోన్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని వెల్లడించారు. డైక్స్ ట్యాంక్, జగదాంబ, ఓల్డ్ బస్ స్టాండ్, పద్మనగర్, సూర్యబాగ్, టీఎస్ఆర్, డైమండ్ పార్క్, ఆశీల్ మెట్ట వాణిజ్య సముదాయాల్లోని పలు షాపు రూములు వేలానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే రెల్లివీధి రోడ్‌సైడ్ ఫిష్ మార్కెట్, నెహ్రూ బజార్ మార్కెట్, శ్రీనగర్ మార్కెట్‌లతో పాటు సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణమండపం, శ్రీ పొట్టి శ్రీరాములు కళ్యాణమండపాలను కూడా లీజుకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు వేలంలో పాల్గొనాలని జోనల్ కమిషనర్ కోరారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు సౌత్ జోన్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో అందుబాటులో ఉన్నాయని, ఇతర సమాచారం కోసం కార్యాలయ పర్యవేక్షకులను పని వేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎల్అండ్‌టీ నుంచి ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్‌కు వైద్య పరికరాల విరాళం




విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎల్అండ్‌టీ సంస్థ విశాఖపట్నం-2 ఈసీహెచ్ఎస్ (ఎక్స్- సర్వీసె మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం) పాలీక్లినిక్‌కు ఆధునిక వైద్య, దంత వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్అండ్‌టీ విజాగ్ ప్రొడక్షన్ సెంటర్ జనరల్ మేనేజర్, యూనిట్ హెడ్ కె.వి.సుబ్బారావు ఈ పరికరాలను ఈసీహెచ్ఎస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీహెచ్ఎస్ రీజినల్ సెంటర్ ఆఫిషియేటింగ్ డైరెక్టర్ కల్నల్ మయాంక్ దూబే, స్టేషన్ హెడ్‌క్వార్టర్స్ ఈసీహెచ్ఎస్ అధికారి కెప్టెన్ ఎం.వి.ఎస్.కుమార్ పాల్గొన్నారు. విరాళంగా అందించిన పరికరాల్లో ఈసీజీ యంత్రం, హీమటాలజీ అనలైజర్, స్టెరిలైజర్లు, డెంటల్ ఎక్స్‌రే యూనిట్‌తో పాటు ఇతర దంత వైద్య పరికరాలు ఉన్నాయి. వీటి ద్వారా పాలీక్లినిక్‌లో నిర్ధారణ, చికిత్సా సేవలు మరింత మెరుగు పడనున్నాయి. ఈ సదుపాయాలతో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్య సేవలు అందు బాటులోకి రావడంతో పాటు, ఇతర ఆసుపత్రులకు రిఫరల్స్ అవసరం తగ్గి సమయం, ఖర్చు ఆదా అవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్ విశాఖపట్నం-2 ఇన్‌చార్జ్ కెప్టెన్ సి.జి.రాజు మాట్లాడుతూ, మాజీ సైనికుల ఆరోగ్య సేవల అభివృద్ధికి సహకరించిన ఎల్అండ్‌టీ యాజమాన్యానికి, విజాగ్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాప్‌పై అవగాహన




సింహాచలం, జూన్ 2, ప్రభాతవార్త

మహావిశాఖ నగర పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో 'శక్తి యాప్' పై వెస్ట్ జోన్ ప్రత్యేక టీమ్ ప్రజలకు అవగాహన కల్పించింది. ప్రధానంగా రాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణించే వారికి ఈ యాప్ రక్షణగా నిలుస్తుందని ప్రతినిధులు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ను వినియోగించడం ద్వారా సురక్షితంగా గమ్యాలకు చేరుకోవచ్చునని వివరించారు. వీధుల్లో ఫ్లెక్సీ పట్టుకుని యాప్ ప్రయోజనాలను ఉపయోగించే తీరును వివరించారు. ఆపద వేళ సమాచారం అందిన పది నిమిషాల్లోనే మిమ్మల్ని చేరుకుని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తమ పరిధిలో తీరిపోయే సమస్యలను సత్వర పరిష్కారం చూపుతామని పరిధి దాటిన ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చీ ఆదేశాల మేరకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నామని టీమ్ ప్రతినిధులు జగన్నాథరావు, వరసలక్ష్మీ, శిరీష వెల్లడించారు.

## డీఎస్సీలో భారీ అక్రమాలు..

### కూటమి వైఫల్యాలపై జూన్ 4 నుంచి వైఎస్సార్‌సీపీ ఆందోళనలు: బొత్స

విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్య నారాయణ విమర్శిం చారు. డీఎస్సీ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, స్పోర్ట్స్ కోటాలో 'బ్రిడ్జ్' ఆటను చేర్చి అర్హుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆరోపించారు. ఈ అక్రమాలపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జూన్ 4 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్థానిక యువతకు ఉద్యోగాల అంశాల్లో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## 'పెందుర్తి'లో అంతా ..

7వ పేజీ తరువాయి ..

సర్వే నంబర్ 197లో కొండ పోరంబోకు భూములపై ఆక్రమణల ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కొండ ప్రాంతాల్లో షెడ్లు నిర్మించి ప్లాట్లుగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల్లో ఆందోళన కలిగి స్తున్నాయి. పర్యావరణ పరిరక్షణకు కీలకమైన కొండ ప్రాంతాలు క్రమంగా ఆక్రమణలకు గురైతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కార్మికనగర్ ప్రాంతంలోని కూడా చెరువు పరిధిలో ఆక్రమణల ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. చెరువు గర్భాన్ని పూడ్చి నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. వర్షపు నీటి నిల్వకు కీలకమైన చెరువులు ఆక్రమితమైతే భవిష్యత్తులో వరదలు, నీటి పారుదల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల స్పందన ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### 14.80 ఎకరాల భూమిపై అనుమానాలు..

సర్వే నంబర్ 163లో 14.80 ఎకరాల భూమికి సంబంధించి రికార్డులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూమి యాజమాన్యం, పట్టాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. భూ రికార్డుల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎప్పుడు?

ప్రభుత్వ భూములు ఆక్రమితమవుతున్నాయా? చెరువులు పూడ్చివేతకు గురవుతున్నాయా? కొండ పోరంబోకు భూములు ఎవరి ఆధీనంలోకి వెళ్తున్నాయి? రికార్డుల్లో మార్పులు జరిగాయా? ఇలాంటి ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాలని ప్రజలు కోరుతున్నారు.

### జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలన్న డిమాండ్

పెందుర్తిలో భూ ఆక్రమణల ఆరోపణలపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డ్రోన్ సర్వేలు, ప్రత్యేక తనిఖీలు, భూ రికార్డుల పరిశీలన ద్వారా వాస్తవాలు వెలుగు లోకి తీసుకురావాలని కోరుతున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తుందా? లేక ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతాయా? అన్నది ఇప్పుడు పెందుర్తిలో హాట్ టాపిక్‌గా మారింది.

## విశాఖకు రైల్వే మహాద్వారం..

7వ పేజీ తరువాయి ..

చేకూరనుంది. అలాగే జిల్లా కేంద్రాన్ని అనుసంధానించే రైళ్ల సంఖ్య పెరిగే అవకాశమూ ఉంది.

శ్రీకాకుళం జిల్లాకు కూడా ఈ జోన్ ద్వారా ప్రత్యక్ష లాభాలు ఉండనున్నాయి. ఒడిశా సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఈ జిల్లాలో రైల్వే కనెక్టివిటీ మెరుగుపడితే పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది. పర్యాటక ప్రాంతాలైన అరసవల్లి, శ్రీకూర్మం వంటి క్షేత్రాలకు చేరుకునే ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక వర్గాలు భావిస్తున్నాయి. అదేవిధంగా ఉత్తరాంధ్ర యువతకు రైల్వే శాఖలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు పెరగవచ్చని అంచనా. రైల్వే కార్యాలయాలు, నిర్వహణ విభాగాలు, కాంట్రాక్టు పనులు, సేవారంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. అయితే కేవలం జోన్ ఏర్పాటు మాత్రమే కాకుండా, దానికి తగిన నిధులు, అధికారాలు, కొత్త ప్రాజెక్టుల ఆమోదం, మౌలిక సదుపాయాల విస్తరణ కూడా సమానంగా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అవి సమర్థవంతంగా అమలైతే దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కీలక శక్తిగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

## టేకాఫ్ అయిన 10 నిమిషాలకే..

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

విశాఖపట్నం నుంచి విజయవాడకు బయలుదేరిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో టేకాఫ్ అయిన పది నిమిషాలకే తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంది. మంగళవారం సాయంత్రం 7 గంటలకు విశాఖపట్నం నుంచి విజయవాడకు వెళ్లాల్సిన విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్యను గుర్తించిన పైలట్లు అప్రమత్తమై విమానాన్ని తిరిగి విశాఖ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలోని ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ప్రయాణికులు కొంత ఆందోళనకు గురయ్యారు. విమానంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కూడా ప్రయాణిస్తున్నట్లు సమాచారం. సాంకేతిక లోపానికి సంబంధిత కారణాలను గుర్తించేందుకు ఇంజినీరింగ్ సిబ్బంది తనిఖీలు చేపట్టగా, ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

## జూన్ 4న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సినీ సంగీత విభావరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ఈ నెల 4న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోట తమ్మనశాస్త్రి, రాజేశ్వరమ్మ మెమోరియల్ శ్రీ సూర్యతేజ మెలోడీస్ ఆధ్వర్యంలో, అనకాపల్లి శాస్త్రి మాష్టారు మరియు బాలు స్వరాలు టీం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరగనుంది. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం నాలుగో అంతస్తులో ఉన్న బిగ్ మినీ హాల్‌లో జూన్ 4వ తేదీ సాయంత్రం 5.45 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కోట సూర్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి రోజున ఆయనకు నివాళులర్పిస్తూ ఆయన ఆలపించిన ఎన్నో చిరస్మరణీయ గీతాలను ట్రాక్ సింగింగ్ రూపంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అలాగే డిజిటల్ వీడియో చిత్ర ప్రదర్శన కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉండనుందని పేర్కొన్నారు. సంగీతాభిమానులు, ఎస్పీబీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మెగా డీఎస్సీతో యువతకు ఉపాధి అవకాశాలు

### : ఆరో వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ

పిఎం పాలెం, జూన్ 2, ప్రభాతవార్త:



గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగ యువతను నిరాశపరి చారని ఆరో వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెగా డీఎస్సీ నిర్వహించి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. ఇలాంటి సమయంలో వాస్తవాలను పక్కనపెట్టి తప్పుడు ప్రచారాలకు పాల్పడటం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నిజానిజాలను గమనిస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అప్పలరాజుకు ఘన సన్మానం

పిఎం పాలెం, జూన్ 2, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రెడ్డిపల్లి అప్పలరాజును ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించింది. జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సవన్నగారి బాలాజీ అప్పలరాజును దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ విద్యాభివృద్ధికి అప్పలరాజు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి మారకొండ పట్నాయక్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంగం దొరబాబు, విన్నకోట ఫణికుమార్, బడిగంట గణపతి, రాంలక్ష్మి గిరి, అప్పారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొని అప్పలరాజుకు అభినందనలు తెలిపారు.

## నిర్వహణ పనుల కారణంగా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

పిఎం పాలెం, జూన్ 2, ప్రభాతవార్త:

విద్యుత్ నిర్వహణ పనుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపిడిసీఎల్ జోన్-3( ఆపరేషన్) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. సింహాచలం నాయుడు తెలిపారు. పద్మనాభపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ బంటాకాలనీ ఫీడర్‌కు సంబంధించి నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో బంటాకాలనీ, లెప్రసీ కాలనీ, వెంకటసాయినగర్, అప్పలనరసయ్య కాలనీ, రవినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.




## పర్యావరణపై విద్యార్థులకు అవగాహన కలిగించాలి

### కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, జూన్ 2 (ప్రభాత వార్త):

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యా వరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 46 పాఠశాలల్లో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని అందులో 43 పాఠశాలలు రూరల్ మండలాల్లోనూ మూడు పాఠశాలలు అర్బన్ మండలంలోనూ ఉన్నాయన్నారు. ఎన్ఆర్‌విజిఎస్ సహాయముతో మొత్తము గుంతలు తవ్వాలని 46 స్కూల్ ప్రిన్సిపాల్, పిల్లలు పాల్గొని మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సోషల్ వెల్ఫేర్, బిసీ వెల్ఫేర్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తో కలిపి 46 రకాల స్కూల్లో ఈ కార్యక్రమం ప్రారంభించాలని, ఎన్‌జిహెచ్‌ఎస్ ప్రోగ్రాంలో ఒక్కొక్క ఎన్జీవో హృదయపూర్వకముగా పనిచేయాలని పేర్కొన్నారు. అన్ని స్కూల్లోనూ, హాస్టల్లోనూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలు, ఖాళీ స్థలాలు, ఆట స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె. శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. రామనాథం, బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం



అనకాపల్లి, జూన్ 2 (ప్రభాత వార్త):

అనకాపల్లి జిల్లాలో మొత్తం 48 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు నిర్వహించబడు తున్నాయని, ఈ వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, వసతి, ఆరోగ్య పరిరక్షణతో పాటు నాణ్య మైన విద్య అందించబడుతోందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ విజయాలను దృష్టిలో ఉంచుకుని మరింత మంది విద్యార్థులు వసతి గృహాల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. వసతి గృహాల్లో ఉచిత వసతి, పోషకాహార భోజనం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి, జూన్ 2 , (ప్రభాత వార్త):



కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రింగ్ రోడ్డు వైసిపి కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనకు వ్యతిరేకంగా బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత కల్పిస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ప్రజా సమస్యల పై పోరాటం చేయడానికి వైసిపి అండగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం సమన్వయకర్త బూడి ముత్యాలునాయుడు, యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ , జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ,నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త పెట్లా ఉమా శంకర్ గణేష్ , పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు , అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు శోభా హైమావతి , వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన సదస్సు



(అచ్చుతాపురం, జూన్ 2, ప్రభాతవార్త ):

అచ్చుతాపురం మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు విశాఖ అప్పెరల్స్ కంపెనీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. పోక్సో చట్టం నిబంధనలు, మహిళలపై నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ గౌరీ, పోలీసు సిబ్బంది, పూడిమడక, దుత్తూరు ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. మహిళల భద్రతకు సంబంధించి పలు సందేహాలను నివృత్తి చేశారు.

## యోగాతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం

నక్కపల్లి, జూన్ 2, ప్రభాతవార్త ):



యోగ, ధ్యానం, ప్రాణాయామం వంటివి పిల్లలు సాధన చేయడం వల్ల చక్కని ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కూడా పొందవచ్చునని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.రఘు చెప్పారు. మంగళవారం నక్కపల్లి జడ్పీ హైస్కూల్ గ్రౌండ్లో విద్యార్థులకు పలు యోగాసనాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రఘు మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులకు ప్రశాంతత ఎంతో అవసరమ న్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు కూడా విడుదలయ్యాయని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రొటోకాల్ ఆ సనాలపై ప్రతీ ఒక్కరూ శిక్షణ పొందాలన్నారు. ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగా టీచర్లు డీఎస్పీ సాయి, డి.రాంబాబు, హాకీ క్లబ్ సెక్రటరీ కె.తాతాజీ , తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్ వినియోగం సైబర్ భద్రతపై అవగాహన



ఎలమంచిలి, జూన్ 2, ప్రభాతవార్త:

మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న లక్కవరం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పిఓ ఇంద్రాదేవి ఆధ్వర్యంలో కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ ఫోన్ వినియోగం సైబర్ భద్రత ఆన్లైన్ భద్రత పిల్లలకు ఎంఎల్ హెచ్ పి అశ్విని, సూపర్వైజర్ అపరంజిని, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, పి. అన్నపూర్ణ, డి. రమణమ్మ, ఏ సూర్య కళ, ఎం. లక్ష్మి పాల్గొన్నారు.

## మంగళగిరిలో సీఎం ఆధ్వర్యంలో వర్క్‌షాప్

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు

### ఈ నెల 14 నుంచి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమం

ఎలమంచిలి, జూన్ 2, ప్రభాతవార్త:



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' వర్క్‌షాప్ పై కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ పై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 14వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు నియోజకవర్గాల వ్యాప్తంగా ఈ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు పార్టీ ముఖ్య నేతలు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ఉమ్మడి జిల్లాల కీలక నేతలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, ఎఐఎఫ్ యుడిసి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు అనంత లక్ష్మి లు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఈనెల 14 నుండి వచ్చేనెల 15 వరకు ప్రతి నియోజకవర్గంలోనూ ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ - 2026 దరఖాస్తులకు ఆహ్వానం

అనకాపల్లి, జూన్ 2, (ప్రభాత వార్త):

భారత ప్రభుత్వం ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మకమైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ - 2026 అవార్డులకు అర్హులైన పిల్లల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ , సాధికారత అధికారిణి సూర్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలలలో అసాధారణ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సామాజిక సేవ, సాంస్కృతిక రంగం, విద్య, క్రీడలు, కళలు, సంగీతం, సాహిత్యం, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, నవకల్పనలు తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన భారతీయ బాలబాలికలు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు భారత పౌరులై ఉండి, 31 జూలై 2026 నాటికి 18 సంవత్సరాలు నిండని వారై ఉండాలని తెలిపారు. అర్హులైన బాలబాలికలు లేదా వారి తల్లిదండ్రులు సంరక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ జూలై 31 అని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

నక్కపల్లి, జూన్ 2, (ప్రభాత వార్త):



జానకయ్యపేట గ్రామంలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటా ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి-ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ ప్రతినిధులు నాగేశ్వరరావు, శ్రీను, ఆదిత్య, వ్యాస్,రమాదేవి ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. శ్రీకృష్ణుడి ని జమైన జ్ఞానాన్ని తెలియజేసేది త్రైత సిద్ధాంత భగవద్గీత అన్నారు. శరీరంలో దేవుడు జీవాత్మ, ఆత్మ, పరమాత్మ స్వరూపంగా వున్నారని ఈ గ్రంథం తెలియజేస్తుందని చెప్పారు. ప్రతీ ఒక్కరూ త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి తెలుసుకుని ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

## టీచర్ల సర్దుబాటు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

### - యుటిఎఫ్ విశాఖ జిల్లా కమిటీ



(నక్కపల్లి, ప్రభాతవార్త)

జిల్లాల పునర్విభజనలో భాగంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో పారదర్శకత ప్రతిబింబించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం సాయంత్రం విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ కుమార్‌ని కలిసి యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యాశాఖ అధికారి వారిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేద్కర్, గౌరవ అధ్యక్షులు అనకాపల్లి పైడి రాజు,సహధ్యక్షులు కే .ముత్యాల నాయుడు, జిల్లా కార్యదర్శి ఎమ్. రామకృష్ణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రియాజ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## చోరీ కేసుపై విచారణ చేపట్టిన సీఐ మురళి





(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త):

మండలంలోని కాగిత గ్రామంలో ఒక వృద్ధురాలు చేతిలో నుంచి ఉన్న బంగారం ఆభరణాలు చోరీకి గురైన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ జూరెడ్డి మురళి మంగళవారం విచారణ చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం తెల్లవారుజామున సుమారు 1:30 గంటల సమయంలో మండలం లోని కాగిత గ్రామంలో, జాతీయ రహదారి పక్కన ఉన్న తన నివాస గృహం మొదటి అంతస్తు వరండాలో నిద్రిస్తున్న వృద్ధురాలు పోతంశెట్టి సూర్యావతి చేతులకు ధరించిన సుమారు 3 తులాల బరువు గల నాలుగు బంగారు గాజులను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించిన సంఘటన.! ఈ మేరకు అందిన ఫిర్యాదు మేరకు సీఐ మురళి వృద్ధురాలు వద్దకు వెళ్లి విచారణ చేపట్టగా నిందితుడు బాధితురాలి రెండు చేతులలో ఉన్న 4 బంగారు గాజులను దొంగిలించి వెళ్ళిపోతుండగా అతని చేయి తగిలి మేల్కొనగా, వెంటనే అక్కడి నుండి అతను పరారయ్యాడు అని బాధితురాలు తెలిపారు. బాధితురాలి ఇచ్చిన వివరాల మేరకు నిందితుడు తెల్లటి టీ-షర్ట్ , షార్ట్ ధరించి ఉన్నట్లు ఆమె విచారణలో పేర్కొన్నారని సీఐ మురళి స్థానిక విలేకరులకు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## బస్సు ప్రమాద బాదితుల్లో ఇద్దరు డిశ్చార్జ

### కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి

విశాఖపట్నం, జూన్ 2 (ప్రభాత వార్త ) :



గాజువాక ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో స్వల్ప గాయాలు పాలై కెజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులను సోమవారం డిశ్చార్జ్ చేశారు. సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగా త్రుల ఆరోగ్య పరిస్థితిని సూపరింటెండెంట్ డాక్టర్ వాణి పర్యవేక్షించారు. ఈమెరకు చిన్నారులు తన్విత నివేదిత ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వారిని డిశ్చార్జ్ చెయ్యాలని సంబందిత వార్డు వైద్యలను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా ఐదుగురు చికిత్స పొందుతున్నట్లు ఆమె చెప్పారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన. బస్సు సహాయక డ్రైవర్ జెమ్మయ్యకు మంగళవారం సర్జరీ నిర్వహిస్తామని చెప్పారు.

## గాజువాకలో అనాథకు "మానవత" సంస్థ అంత్యక్రియలు




గాజువాక,జూన్ 2,ప్రభాతవార్త :

స్థానిక వంటిల్లు జంక్షన్ పరిసరాల్లో నిరాధారంగా తిరుగుతూ అకాల మరణం చెందిన ఒక గుర్తుతెలియని వ్యక్తికి 'మానవతా' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐ నమ్మి గణేష్ పర్యవేక్షణలో, ఎస్సై కే. రామకృష్ణ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు నరేష్ కుమార్, చంద్రమోహన్ ఈ విషయాన్ని మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు దేనంకొండ కృష్ణంరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన కమిటీ ప్రతినిధులు.. సంస్థ రథసారథి కొల్లిపల్లి శ్రీరామ్ సహకారంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కలిసి పాల్గొని, పోలీసులకు, జీవీఎంసీ సిబ్బందికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ మానవతా గాజువాక కమిటీ ధన్యవాదాలు తెలిపింది.ఈ మధ్యకాలంలో సరైన ఆదరణ లేక, వీధుల్లో నిరాధారంగా ఉంటున్న వారు ఎండ తీవ్రతను తట్టుకోలేక సుమారు 15 మంది వరకు మృతి చెందారని మానవతా జిల్లా అధ్యక్షుడు డి.కృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఆదరణ కరువైన నిరాశ్రయులకు తమ స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతరం చేయూతనందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలకు జాతీయ ప్లాటినం అవార్డు

గాజువాక,జూన్ 2,ప్రభాతవార్త :




హైదరాబాద్‌లో జరిగిన "సస్టైనబుల్ క్యాంపస్ ఇంపాక్ట్" జాతీయ సదస్సులో స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలకు అత్యున్నతమైన 'జాతీయ ప్లాటినం అవార్డు' లభించింది. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా విద్యాసంస్థలు పోటీపడగా, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషికి గానూ సెయింట్ ఆన్స్‌కు ఈ గౌరవం దక్కింది. నీతి ఆయోగ్ సభ్యులు విజయ్ సారస్వత్, డాక్టర్ జయప్రకాష్ నారాయణ తదితర ప్రముఖులు హాజరైన ఈ వేడుకలో కళాశాల తరఫున సీనియర్ అధ్యాపకురాలు, ఎన్ఎస్ఎస్ అధికారి వై. అనసూయదేవి అవార్డును స్వీకరించారు. కళాశాల డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్ హర్షం వ్యక్తం చేస్తూ.. అధ్యాపకులు, విద్యార్థుల ఉమ్మడి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాశాఖ అధికారులు కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## ఘనంగా చిన్నారి శివాని జన్మదిన వేడుకలు



భీమిలి, జూన్ 2, (ప్రభాత వార్త):

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మనవరాలు, డాక్టర్ ప్రియాంక-శ్రావణ్ కుమార్తె చిన్నారి శివాని జన్మదిన వేడుకలు మంగళవారం భీమిలిలోని 'సేవ్ అవర్ సోల్స్' పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శివాని జన్మదినాన్ని పురస్కరించుకుని అవంతి విద్యాసంస్థల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, కళాశాల డైరెక్టర్లు ఎ. చంద్రశేఖర్, విశ్వప్రసాద్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు లంచ్ బాక్స్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 'హూ' పాఠశాలతో ఎన్నో ఏళ్లుగా విడదీయరాని అనుబంధం ఉందన్నారు. వారి కుటుంబంలో ఏ శుభకార్యం జరిగినా మొదటగా ఈ పాఠశాల విద్యార్థుల మధ్యే జరుపుకోవడం ఒక ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. విద్యాసంస్థల అధినేతగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని, వారు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నదే ఆయన నిరంతర తపన అని కొనియాడారు. కార్యక్రమంలో అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ కోలా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో 'సుదీక్ష' విద్యార్థుల ప్రతిభ

గాజువాక,జూన్ 2,ప్రభాతవార్త :



ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కూర్మన్నపాలెం లోని సుదీక్ష విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో సత్తా చాటారు. సంస్థ విద్యార్థి శామ్యూల్ మన్నారెడ్డి 249వ ర్యాంక్, జ్యోతి స్వరూప్ నాయక్ 1421వ ర్యాంక్ సాధించగా.. మరో 10 మందికి పైగా ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల ఫౌండర్ అండ్ చైర్మన్ అప్పలనాయుడు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తమపై నమ్మకంతో అండగా నిలిచిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలుపగా.. పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ సుధారాణి, ఏజీఎం రామశంకర్ , తదితరులు పాల్గొన్నారు.

## లీలామహల్ సతీష్ బ్లాక్ మెయిలర్

### - సినీ నిర్మాత నట్టి కుమార్ ఆరోపణ



డాబాగార్డెన్స్, (విశాఖ దక్షిణ):

కొంతమంది మెగా ఫ్యామిలీ మీద కుట్ర అంటూ.... గతంలో హరి హర వీర మల్లు, ఇప్పుడు పెద్ది సినిమాలు ఆపాలని ప్రయత్నాలు చేసినా ఫలించలేదని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ పేర్కొన్నారు. ఆయన విశాఖ లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. మన శంకర వర ప్రసాద్ గారు సినిమాకి తొలి డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్య నారాయణ , అలియాస్ లీలా మహల్ సతీష్ తొలి డిస్ట్రి బ్యూటర్ అని గుర్తు చేశారు. ఆయన లీలా మహల్ థియేటర్ లీజుకు తీసుకుని నడుపుతున్నన్నారని తెలిపారు . దిల్ రాజు ఈ రెండు సినిమాలు ఆపేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. తెలంగాణలో కూడా పెద్ది సినిమా విడుదల కాకుండా ఇష్యు చేసారని అన్నారు. చిత్ర పరిశ్రమలో నేనే రాజు నేనే మంత్రి అంటే కుదరదు కొత్త నీరు రావాల్సిందే అని స్పష్టం చేశారు. సినిమా హక్కుల కోసం అఖండ-2 సినిమా కోసం 2 కోట్లు ఇచ్చాను అన్నారు. సినిమాలు ఫ్లాప్ అయింది అన్నారు. అలాగే, మన శంకర్ వరప్రసాద్ సినిమా కోసం 3.5 కోట్లు , ఇంకో రెండు కోట్లు ఇచ్చాం మొత్తం మీద 5.57 కోట్లు ఇచ్చాం అన్నారు. కానీ, సతీష్ మధ్య లో సినిమా వదిలేసారు. దీంతో తానూ చిరు మన శంకర వర ప్రసాద్ గారు సినిమా నిర్మాతలు సుష్మిత , సాహో గారపాటి తో ఒప్పందం చేసుకుని ఉత్తరాంధ్ర 6 జిల్లాలలో సినిమా విడుదల చేశాం అన్నారు. కొంత మంది 15 కోట్లు పెట్టు బడి పెట్టారు అన్నారు. దిల్ రాజు సంభాషణ ఆడియో లీక్ అయ్యిందని ఆయన మీడియాకి తెలిపారు. తమ అన్న పూర్ణా ఆఫీస్ 12 ఏళ్ల క్రితం తీసేసాం అని గుర్తు చేశారు. లీలా మహల్ సతీష్ దిల్ రాజు కి బకాయిలు ఉండి... మాకు సొమ్ము ఎగొట్టారు అని ఆరోపించారు. ఈ విషయం చిరు కి వివరించం అన్నారు. ఇతను ఉత్తరాంధ్ర లో చాలా మందిని మోసం చేశారు అని తెలిపారు. అలాగే, పూర్ణ మార్కెట్ లో వానపాములు షాప్ పేరిట డబ్బులు వసూలు చేసారు అన్నారు. ఆయన బ్లాక్ మెయిల్ చేస్తూ కొత్త వారిని ఫిల్మ్ ఇండస్ట్రీ కి రాకుండా చేస్తున్నారు అని వాపోయారు. ప్రభుత్వం కూడా కళ్ళు తెరవాలి అన్నారు. మాకు వారి నుంచి నోటీసు వచ్చింది చట్టాన్ని గౌరవిస్తాను అని పేర్కొన్నారు. లీలామహల్ థియేటర్ కోసం ఒక బ్యాంకు ను మోసం చేశారని ఆరోపించారు. అలాగే, 2024లో సతీష్ నిర్మాతలు బెల్లంకొండ సురేష్, సుంకర అనిల్ మీద ఫిర్యాదులు.... చేసి బాకీ ఎగొట్టేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు. ఈ వివాదంలో ఇద్దరి వద్ద వున్న డాక్యుమెంట్లు పరిశీలించాలి. మని అంటే సివిల్ కేసు కాబట్టి కోర్టులో తేల్చుకోవాలి అన్నారు. కొన్ని సినిమాల కోసం 28 కోట్లు వసూలు చేసిన సతీష్ మీద న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిర్మాత దిల్ రాజుకి 7 కోట్లు బకాయిలు వున్నారని తెలిపారు. అయన గీతం విద్యార్థుల ను మోసం చేసారని అన్ని ఆధారాలు వున్నాయి అన్నారు. తాను విశాఖ వాసిని అని అయన గుర్తు చేశారు.

## కథలు చదవడం..రాయడం అంశాలపై ప్రత్యేక శిక్షణ



గాజువాక, జూన్ 2,ప్రభాతవార్త :

స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం అత్యంత ఉత్సాహభరితంగా సాగిం ది. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించేలా కథలు చదవడం, రాయడం కథలు చెప్పడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.అనం తరం విద్యార్థులలో దాగివున్న కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేలా ప్రముఖ డాన్స్ టీచర్ లీల.. జానపద గీతాలకు సంబంధించిన నృత్య రీతులను విద్యార్థులకు నేర్పించారు. వీటితో పాటు పిల్లలకు చక్కని పాటలు నేర్పించడంతో వాతావరణం సందడిగా మారింది. అనంతరం విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా పలు రకాల ఇండోర్ గేమ్స్ ఆడిపించారు. కార్యక్రమాలను గ్రంథాలయ అధికారిణి బి. సూర్యకళ దగ్గరుండి పర్యవేక్షించి, నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్న ఈనాటి కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

## మర్రిపాలెం పరిధిలో నేడు పవర్ కట్

మాధవధార, జూన్ 2,ప్రభాతవార్త :

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో ఎయిర్ పోర్ట్,రాజీవ్ నగర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు,విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మర్రిపాలెం ఉడా లే అవుట్, జర్నలిస్ట్ కాలనీ,శాంతి నగర్, పి ఎఫ్ ఆఫీస్, రైతు బజార్, పాస్ పోర్ట్ ఆఫీస్, మహాత్మ కాలనీ పార్క్, వంశీ నగర్,జిఐఎస్ ఏరియా, ఉడా అపార్ట్మెంట్, గంగ గోదావరి అపార్ట్మెంట్, అప్పయ్య నగర్ ప్రాంతంలో బుధవారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

3-6pg4.qxdo/p:3-6pg4.qxd 1/1/02 7:12 AM Page 1



> దిగజారడం ప్రారంభించనే కూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.
>
> న- హెచ్. లాంగ్‌ఫెలో

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనబాటలు పడుతున్నారు. తనకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణ త్యాగం చేయడానికి అయినా సిద్ధపడే వారేతప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మనోవేదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, రాస్తారోకోలు లాంటి నిరసన కార్యక్రమాలు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఆరుగాలం అష్టకష్టాలు పడి ఇటు తోటి మానవుడి దోపిడీని, అటు ప్రకృతి సహాయ నిరాకరణను ఎదుర్కొని పండించిన పంటలను అమ్ముకోవడంలో ముఖ్యంగా ఇటీవల కాలంలో వారు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా కూడా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. అన్నదాతలు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంత కాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీవ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు చెప్తున్నా అవి మాటలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ ఆరంభం కాబోతున్నది. రోహిణికార్తె దాటి మరోవారంలో మృగశిరలో అడుగుపెట్టబోతున్నాం. పంటలకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఆ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే నకిలీ విత్తనాల వ్యాపారం జోరందుకున్నది. అక్కడక్కడ పట్టుబడుతున్నాయి కూడా. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు ఒక వ్యూహం ప్రకారం రైతులను దగా చేస్తున్నారు. ఇప్పుడే కాదు ప్రతియేడాది సీజన్‌లో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాది కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకమైన విత్తనాలు పట్టుబడుతున్నాయి. నిందితులను అదుపులోకి తీసుకుంటున్నారు. కేసులు పెడుతున్నారు. అలా జరిమానా చెల్లించి మరుసటి రోజు నుంచే జైలు నుంచి రాగానే వారు అదే వ్యాపారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఆకస్మిక దాడులను చేయిస్తున్నారు. అయినా ఇదేమీ ఆగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో అధిక శాతం వరి, పత్తి పంటలుసాగు చేస్తున్నారు. అయితే ఈసారి తెలంగాణలో పత్తి విత్తనాలు కోటి ప్యాకెట్లు అవసరం ఉంటే మూడు కోట్లు తెప్పించామని, విత్తన కొరత లేదని అధికారవర్గాలు చెబుతున్నాయి. అలాగే వరి విషయంలో కూడా కొరత ఉండకపోవచ్చునని అంచనాలు వేస్తున్నారు. కానీ కొన్ని రకాల పత్తి విత్తనాలు, మరికొన్ని వరి విత్తనాలకే డిమాండ్‌ఉంది. రైతులు అవే కావాలని కోరడంతో దీన్ని ఆసరాగా తీసుకొని నకిలీలు విజృంభిస్తున్నారు. ఇక పప్పు దినుసులు, కూరగాయలు, తదితర పంటల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఆ విత్తనాలు కూడా సకాలంలో నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. బిల్లులు లాంటివి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన విత్తన వ్యాపారం జరుగుతున్నది. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు తెప్పించుకొని బహిరంగంగానే అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగానా రసీదులు ఇవ్వకుండా ఆధారాలు లేకుండా జాగ్రత్తలు పడుతున్నారు. ఈవ్యాపారం ఇక్కడా అక్కడా అని కాదు. తెలుగు రాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా, అధికారులకు స్పష్టంగా తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ శాఖ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. ఇందులో ప్రధానమైనది లోపభూయిష్టమైనవిత్తన చట్టమే. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దాని స్థానంలో పటిష్టమైన కొత్తచట్టాన్ని తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగానే పొరుగునున్న చైనా లాంటి దేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాల ఉనికేలేదు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారి సంఖ్యతక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

> మన ఆలోచనలు నాణ్యమైనవైతే మన మానసిక ఆరోగ్యం చక్కగా ఉంటుంది.
>
> షేక్‌స్పియర్



> అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.
>
> శ్రీ రమణ మహర్షి



## ప్రజావాక్కు

### సనాతనం అంటే ఏమిటి?

ఈమధ్య సనాతనం అనే పదం ఎక్కువగా ఉపయోగించబడుతుంది. పాపం సనాతనాన్ని రూపుమాపాలి అన్న స్టాలిన్ కొడుకు మీద కొంతమంది ఇరుచుక పడ్డారు. అయితే సనాతనం అంటే ఇది అని మాత్రం ఖచ్చితంగా చెప్పటం లేదు? ఏమిటి కారణం? తెలియకనా, కాదు. ఎందుకంటే సాక్షాత్తు ప్రధాని అంతటి వాడికి సనాతనం అంటే తెలియక మాట్లాడుతున్నాడు అని అనుకోలేం. అయితే పవన్ కళ్యాణ్ లాంటివారికి కూడా తెలియదు అని అనుకోలేము. ఎందుకంటే ఆయన ఉప ముఖ్యమంత్రి. మరిసనాతనం అంటేఏమిటి? ఇది అని ఎందుకు చెప్పటంలేదు? అభ్యుదయవాదులు ఇంతటి అశాస్త్రీయ మనసనాతనాన్ని పాతరిపెట్టాలని కోరుకుంటారు. ఎందుకంటే అవన్నీ పాతకాలపు ఆచారాలు. వాటిని కాదని, ఈ కాలానికి అవి సరిపడవు అని ఎంతో ముందుకు పోతున్నాము. మరిసనాతనంకావాలనుకునేవారు ఆలోచించాలి.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### శ్రమిస్తేనే ఫలితం దక్కుతుంది

పబ్లిక్ పరీక్షల్లో ఫలితాలు వెల్లడించిన తర్వాత కొంత మంది విద్యార్థులు వారి సహచర మిత్రులు కాస్త ఎక్కువ మార్కులు వచ్చిన తరుణంలో లేదా ఆశించిన ఫలితం రానప్పుడు కుంగుబాటు మరీ విపరీతమై అందరికీ బాధాకరమైన పనికి ఆలోచనారహితంగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరీక్ష తర్వాత సంతృప్తి లేనప్పుడు వెంటనేరెండోమారు ప్రయత్నానికి పూర్తి ధ్యానంతో దృష్టి సారించాలి. జీవితంలో ఇదేమీ ఆఖరి ఛాన్సు కాదు. తోటి వారితో పోల్చుకోవడం సందర్భం కానేకాదు. చదువుమీద విశ్వాసం దానికి తగిన శ్రమ వారికి వారే పెంచుకోవాలి. బలహీనతధోరణిఎక్కడైనా కష్టాలుతెస్తుందని గుర్తెరగాలి.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

### గౌరవ వేతనాలను తగ్గించాలి

రాష్ట్రంలో పశువుల సంఖ్య తగ్గింది. పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న గోపాల మిత్రల సేవలను రద్దు చేయాలి. వీరికి ఇచ్చే గౌరవ వేతనం వలన ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతుంది. వీరు గ్రామాలలో అవినీతిఅక్రమాలకు పాల్పడుతున్నారని కొన్ని చోట్ల వివాదాలు ఉన్నాయి. వీరిసేవలు నిలిపి వేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. గ్రామాలలో వీళ్ళు స్వచ్ఛంద సేవల పేరిట చందాలు వసూలు చేస్తున్నారు.

- రాపాక రవీందర్, జనగాం

### తెలుగుకు ప్రాముఖ్యతనివ్వాలి

ఈ విద్యాసంవత్సరంలో మన రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలను 6,17,827మంది రాయగా 5,26,677మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో ప్రభుత్వ పాఠశాలలలో చదివిన బాల, బాలికలు అత్యధిక మార్కులు, ర్యాంకులు సాధించటంతో తల్లిదండ్రులందరూ సంతోష పడ్డారు. కానీ పదో తరగతి పరీక్షలలో తప్పిన వారిలో అత్యధిక మంది తెలుగు సబ్జెక్టులో తప్పటం తెలుగు భాషా వేత్తలు, భాషాభిమానుల హృదయాలను తీవ్ర నిరాశ పరుస్తోంది. రాష్ట్రంలో ఐదుకోట్ల మందికి మాతృభాషైన తెలుగు సబ్జెక్టులో ప్రభుత్వ పాఠశాలలోచదివిన విద్యార్థులు సైతం ఫెయిలవ్వటం శోచనీయం. తెలుగు సబ్జెక్టను బోధించే ఉపాధ్యాయుల లోపమా, విద్యార్థుల నిరాసక్తతా అనిసమీక్షించి సరిదిద్దుకోవాలి. మాతృ భాషలోనే పట్టులేకుంటే ఇతర భాషలను ఎలా నేర్చు కుంటారు. కొంత మంది ఉపాధ్యాయులు కూడా తెలుగు నేర్పే ఏదో బోధిస్తున్నాములే అనుకుంటారు. కానీ అలా వ్యవహరించకుండా తెలుగు భాషను సరిగ్గా నేర్పాలి.

- సి.రామకృష్ణ, నల్గొండ జిల్లా

### తొలకరి జల్లుకు వేళయె...

వర్షాకాల సమయం ఆరంభం అవుతున్న శుభ తరుణంలో విత్తన నాటుకు సంసిద్ధంగా ఉన్న నా రైతన్నలు...ప్రతి ఏటా పెరుగుతున్న ఎరువుల ధరలు, వినియోగ వస్తువుల ధరలతో అప్పుల పాలుఅయిన పర్వాలేదు...అని మొక్కవోని ధైర్యంతో ప్రతి ఏడు నా సమాజానికి బుక్కెడు బువ్వ పెట్టాలని నిరంతరం శ్రమిస్తున్న నా రైతన్న సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు పరిడవిల్లాలనీ ఆ ప్రకృతి కరుణిస్తేనే విజయం లేదంటే అపజయమే.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలం!

పశ్చిమాసియా ఘర్షణ కేవలం ఆ ప్రాంత సరిహద్దులకే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గుండెకాయను తాకుతున్నాయి. ఈ ఘర్షణలు నేడు ప్రతి దేశపు వంటింటి బడ్జెట్‌ను, పారిశ్రామిక రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో నెలకొన్న అనిశ్చితి, ప్రపంచ దేశాల ఇంధన భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. నౌకల రాకపోకలు నిలిచిపోవడంతో సహజ వాయువు, చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్కసారిగా ఎగబాకాయి. అందరూ ఖర్చులు తగ్గించుకొని పొదుపు పాటిస్తే బాగుంటుంది.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# బంగ్లాకు తరలిపోతున్న వలస ఓట్లు!

***చొరబాటుదార్లను గుర్తించడానికి ఎన్నికల కమిషన్ ఓటర్ల ప్రత్యేక గుర్తింపు కార్యక్రమం 'సర్' ను నిర్వహించింది. మైనార్టీలను ఏరివేసే మతతత్వ దురుద్దేశంతోనే నరేంద్ర మోడీ ప్రభుత్వం సర్ నిర్వహిస్తోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో రాద్ధాంతం చేసారు. చొరబాటుదార్ల ఓట్ల బ్యాంక్‌ను కాపాడుకోడానికి త్రుణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ నల్లకోటు వేసుకుని సుప్రీం కోర్టు వరకూ వెళ్లారు. సెక్యులరిజం కాపాడుతామని చెప్పే మేధావులు సర్ కార్యక్రమానికి మతతత్వం అంటగట్టేసారు. పిటిషన్లతో విసిగిపోయిన సుప్రీం కోర్టు కూడా చివాట్లు పెట్టి 'వచ్చి పోయేవారికి భారత్ ధర్మసత్రం కాదని' తేల్చేసింది. అయినా మనవాళ్లు మతతత్వ వాదన మానుకోలేదు. లక్షలాది మంది చొరబాటుదార్లు బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడం చూసి వీరంతా ఏమంటారో చూడాలి.***



సరికొండ రవీంద్రనాథ్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఓట్లన్నీ బంగ్లాదేశ్‌కు తరలిపోతున్నాయి. భారతదేశంలోకి వచ్చిన బంగ్లాదేశ్ చొరబాటు దార్లను ప్రభుత్వం వెనక్కు పంపించే పని మొదలు పెట్టడంతో సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాగా సరిహద్దులో ఉద్రిక్తతలను నివారించడానికి జూన్ 8వ తేదీన న్యూఢిల్లీలో డైరక్టర్ జనరల్ స్థాయి చర్చలు జరపాలని భారత్, బంగ్లా నిర్ణయించాయి. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చొరబాట్లను నివారించడానికి కంచె నిర్మాణం ప్రారంభించారు. దీనితోబాటు మూడంచెలుగా 'అక్రమ వలసదార్లను గుర్తించడం, ఫేక్ గుర్తింపు కార్డుల రద్దు, దేశ బహిష్కరణ' కార్యక్రమాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఫలితంగా వేలాది మంది చొరబాటుదార్లు బంగ్లాదేశ్‌లోని సొంత గ్రామాలకు వెళ్లడానికి సరిహద్దులోని హాకింపూర్ దగ్గరికి చేరుకుంటున్నారు. విశేషమేమంటే వీరంతా స్వచ్ఛందంగానే స్వదేశానికి వెళ్లిపోతున్నారు. సరిహద్దులో కంచె వేయడానికి పశ్చిమ బెంగాల్ అధికారులు ప్రయత్నించగా చొరబాటు దార్ల నుంచి, బిజిబి సిబ్బంది నుంచి హింసాత్మక ప్రతిఘటనలు ఎదురయ్యాయి. దీనితో కంచె వేయాల్సిన సుమారు 142 ఎకరాల భూభాగాన్ని (600 కిలోమీటర్ల దూరం) సరిహద్దు భద్రతా దళానికి (బిఎస్ ఎఫ్) పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి అప్పగించారు. సరిహద్దులోని కూచ్ బీహార్, జల్పాయ్ గురి, డార్జిలింగ్, ఉత్తర్ దినాజ్ పూర్, దక్షిణ్ దినాజ్ పూర్, మాల్డా, ముర్షీ దాబాద్, నదియా, ఉత్తర 24పరగణాల జిల్లాల్లో ఫెన్సింగ్ వేయాల్సిన ఈ భూభాగం విస్తరించి ఉంది. భారత్ బంగ్లా మధ్య 4వేల 96 కిలోమీటర్ల సరిహద్దుఉంది. ఇప్పటివరకూ 3 వేల 232 కిలోమీటర్ల కంచె నిర్మించారు. 174 కిలో మీటర్ల దూరం కంచె నిర్మించడానికి అవకాశం లేదు. సుమారు 600 కిలోమీటర్ల మేర మాత్రం కంచె నిర్మిస్తు న్నారు. మమత బెనర్జీ అధికారంలో ఉన్నంతకాలం కంచె నిర్మించడానికి అనుమతి ఇవ్వలేదు. బిజెపి నేత సువేందు అధికారి ముఖ్యమంత్రి కావడంతో కంచె నిర్మాణంతోబాటు చొరబాటు దార్లను పంపించే ప్రక్రియ మొదలైంది. ఇప్పటి వరకూ సుమారు 30 లక్షల మంది చొరబాటుదార్లు బంగ్లాదేశ్‌కు వెళ్లిపోయారని అంచనా. మరో ఇరవై లక్షల మంది తమ దేశం వెళ్లిపోడానికి మూటాముల్లె సర్దుకుని సరిహద్దు దగ్గరికి చేరుకుంటున్నారు. చొరబాటుదార్లను గుర్తించడానికి మాల్టా, ముర్షిదాబాద్ జిల్లాల్లో చొరబాటుదార్ల శిబిరాలను ఏర్పాటు చేసారు. అంతర్జాతీయ చట్టాలకు అను గుణంగానే చొరబాటు దారులను పంపించి వేయడానికి భారత్ ప్రయత్నిస్తోంది. పాస్‌పోర్ట్, వీసా, ఆధార్‌కార్డ్, ఓటర్ కార్డ్ ఇతర డాక్యుమెంట్లు, వారి స్టేట్‌మెంట్లు, చుట్టుపక్కల వారి నుంచి, ఇంటెలిజెన్స్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంతో చొరబాటుదార్లను గుర్తిస్తున్నారు. ఇలా ఉండగా చొరబాటుదార్లను బలవంతంగా పంపించి వేయకూడదని, అంతర్జాతీయ చట్టాలను అమలు చేయాలని బంగ్లాదేశ్ కోరుతోంది. దౌత్య మార్గాల ద్వారానే చొరబాటు దార్లను తిరిగి పంపాలని అంటోంది. చొరబాటుదార్లను బలవంతంగా పంపిస్తే తాము 'తగిన చర్యలు తీసుకుంటామని' బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి ఖలీలుర్ రహమాన్ భారత్‌ను హెచ్చరించారు. కానీ ఇటువంటి సమస్యలు దౌత్యం ద్వారా పరిష్కారం కావని గతంలో రుజువయింది. భారత్ దేశం సుమారు ఐదేళ్ల క్రింతం 2,860 మంది చొరబాటు దార్ల



పేర్లను బంగ్లాకు పంపించింది. కానీ వీరి జాతీయతను ఇప్పటికీ బంగ్లా ప్రభుత్వం విచారించి తేల్చలేదు. లక్షలాది మంది గుర్తింపు ఎప్పటికి తేలుతుంది? దీనికి బంగ్లా నుంచి సమాధానం లేదు. అందుకే భారత్ తన దారిలో తను చొరబాటుదార్లను పంపించి వేస్తోంది. చీమ పుట్టల్లా బైట పడుతున్న చొరబాటు దార్లను చూసి ఇంతకాలం వీళ్లు ఎక్కడ ఉన్నారా అని ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి. అస్సాంలో 20 లక్షల మంది చొరబాటుదార్లు ఉన్నట్టు అంచనా. కేరళ, తెలంగాణా నుంచి కూడా చొరబాటుదారులను ఎన్ఐఎ వెనక్కు పంపివేస్తోంది. చొరబాటుదార్లు స్వచ్ఛందంగా వెనక్కు వెళ్లడానికి భారత ప్రభుత్వ పట్టుదల ప్రధాన కారణం. కాగా మరో మూడు కారణాలున్నాయి. ఒకటి ఓట్లు లేకపోవడంతో నిన్నటి వరకూ చొరబాటుదార్ల చుట్టూ తిరిగిన రాజకీయ నాయకులు మొహం చాటేస్తున్నారు. రెండు రేషన్ కార్డుతో సహా అన్నిగుర్తింపు కార్డులు రద్దయిపోయాయి. మూడు తమను సమర్థించే మమతా బెనర్జీ ప్రభుత్వం అధికారంలో లేదు. ప్రభుత్వం తొలుత అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచుతుంది. తర్వాత మూడేళ్ల వరకూ జైలు తప్పదు. దీనికి తోడు అక్రమంగా నిర్మించిన కట్టడాలన్నింటిని భద్రతా సిబంది కూల్చివేస్తున్నారు. ఇక భారతదేశంలో ఉండి ప్రయోజనం లేదని చొరబాటుదార్లే అభిప్రాయపడుతున్నారు. 'సర్' నివేదికను బట్టి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సుమారు ఎనభై లక్షలమంది చొరబాటుదార్లు ఉంటారని అంచనా. రాష్ట్ర జనాభా కోటి మంది. అంటే స్థానికుల సంఖ్యతో సమానంగా చొరబాటుదార్లు ఉన్నారన్న మాట. దీన్ని బట్టి స్థానికుల ఎన్ని కష్టాలు అనుభవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తమను త్వరగా తమ దేశానికి పంపించి వేయమని చొరబాటుదార్లు వేడుకుంటున్నారు. వీరంతా దళారులకు 5 వేల నుంచి పాతిక వేల వరకూ ఇచ్చి భారతదేశంలోకి చొరబడ్డారు. గుర్తింపు కార్డుల ప్యాకేజిని బట్టి దళారులు వీళ్ల దగ్గర డబ్బులు దండుకున్నారు. వీళ్లలో ఎక్కువ మంది మైనార్టీలు కావడం, ఓటు బ్యాంక్ పెరుగుతూండటంతో మమతా బెనర్జీ ప్రభుత్వం బహుముఖంగా చొరబాట్లను ప్రోత్సహించింది. వీరిలో ఎక్కువ శాతం గత ఐదేళ్లలో భారత దేశానికి వచ్చినవారే. వీరు చిన్న కూలీపని నుంచి లక్షల రూపాయల వ్యాపారాలు చేస్తున్నవారు ఉన్నారు. సరిహద్దులో చొరబాటుదార్లుప్రత్యేక కాలనీలు కూడా కట్టుకున్నారు. పదేళ్ల క్రితం భారతదేశంలో ప్రవేశించిన చొరబాటు దార్ల దగ్గర కూడా బంగ్లాదేశ్ నేషనల్ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) ఉండటం గమనార్హం. వీటిని చూపించి చొరబాటుదార్లు తిరిగి బంగ్లాదేశ్‌లోకి వెళ్లిపోతున్నారు. సరిహద్దులో ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో ఉండటంతో రెండు దేశాల మధ్య డైరక్టర్ జనరల్ స్థాయి ద్వైపాక్షిక సమావేశం జూన్ 8 న్యూఢిల్లీలో జరపాలని భారత్, బంగ్లాదేశ్ నిర్ణయించాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువంటి సమావేశం ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి. సరిహద్దులో సహకారం, నేరాల నియంత్రణ కోసంరెండు దేశాల మధ్య డిజి స్థాయి సమావేశాలు 1975లో ప్రారంభమయ్యాయి. 1993 నాటి నుంచి రెండు సంవత్సరాలకు ఒకసారి సమా వేశాలు జరిగేవి. ఒకసారి ఢాకాలో, మరోసారి న్యూఢిల్లీలో నిర్వహించేవారు. జూన్ 8న జరగనున్న సమావేశంలో బంగ్లా తరపున డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ మహ్మద్ అష్రపుజ్జమాన్ సిద్దిఖీ, భారత్ తరపున బిఎస్ ఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొంటారు. చొరబాటు దార్లను గుర్తించడానికి ఎన్నికల కమిషన్ ఓటర్ల ప్రత్యేక గుర్తింపు కార్యక్రమం 'సర్' ను నిర్వహించింది. మైనార్టీలను ఏరివేసే మతతత్వ దురుద్దేశంతోనే నరేంద్ర మోడీ ప్రభుత్వం సర్ నిర్వహిస్తోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో రాద్ధాంతం చేసారు. చొరబాటుదార్ల ఓట్ల బ్యాంక్‌ను కాపాడుకోడానికి త్రుణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ నల్లకోటు వేసుకుని సుప్రీం కోర్టు వరకూ వెళ్లారు. సెక్యులరిజం కాపాడుతామని చెప్పే మేధావులు సర్ కార్యక్రమానికి మతతత్వం అంటగట్టేసారు. పిటిషన్లతో విసిగిపోయిన సుప్రీం కోర్టు కూడా చివాట్లు పెట్టి 'వచ్చి పోయేవారికి భారత్ ధర్మసత్రం కాదని' తేల్చేసింది. అయినా మనవాళ్లు మతతత్వ వాదన మానుకో

# ఫలరాజుల దిగుబడికి 'కాపు' కాసేదెవరు?

వరిగొండ నవీన్ కుమార్

ఈ యేడాది భారతీయ మామిడి పండ్ల ఎగుమతి విషయానికొస్తే కాస్త వెనుకబడి ఉన్నాం. జాతీయ స్థాయిలో ఉత్పత్తి పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో చూస్తే ఈ యేడాది తగినంత మామిడి కాపు జరుగలేదు. గత యేడాది ఎపెడా గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం సుమారు 29.93 మెట్రిక్ టన్నుల మామిడి పళ్లను ఎగుమతి చేయగా 56.5 మిలియన్ అమెరికన్ డాలర్ల రాబడి రాబట్టింది. మామిడి పండ్లు భారత్ నుంచి అరబ్ దేశాలు, అమెరికా యునైటెడ్ కింగ్ డమ్, కువైట్, ఖతార్ ప్రాంతాలకు ఎగుమతి చేసి సాలీనా 80 మిలియన్ డాలర్లకుపైగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాం. మామిడి పల్ప్, జ్యూస్, ప్రాసెస్డ్ ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా ఉన్నాయని చెప్పకుంటున్నా ఆల్ఫోన్సా వంటి విలువైన మామిడి పండ్ల ఎగుమతి బాగా తగ్గింది. ప్రధానంగా మహారాష్ట్రలో తీవ్రమైన వాతావరణ మార్పుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో 50 శాతం నుండి 90 శాతం వరకు దిగుబడి తగ్గింది. ఏదో మామిడి సాగు దిగుబడులతో విదేశీ మారక ద్రవ్యం ఆర్జిస్తున్నామని గొప్పగా చెప్పుకోడానికి ఉన్నా ఆ వెరైటీ మామిడి సాగును పెంచుకునేందుకు ప్రస్తుతమున్న ప్రయత్నాలు చాలవు. వాతావరణ ప్రభావంతో ఈసారి మామిడి సాగులో రైతు ఎంతో నష్టం అనుభవించాడు. తరచు ప్రకృతి బీభత్సంతో



అకాల వర్షాలతో పూత రాలిపోయింది. దిగుబడి తగ్గింది. ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లలో మామిడి పుష్పదశలో ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు, అకాల వర్షాలు, వడగళ్ల వానల ప్రభావంతో పూత, పిందె రాలిపోయి మామిడి సాగు పెద్ద సవాలే ఎదుర్కొంది. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద మామిడి ఉత్పత్తికాగా మామిడి ఉత్పత్తుల్లో 19శాతం మాత్రమే ఈసారి ఎగుమతులకు నోచుకుంది. ఈసారి ఎగుమతుల్లో షిప్‌మెంట్లు 40 శాతం తగ్గిందని అంచనా. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ తన 'మన్ కీ బాత్' 134 ఎపిసోడ్ కార్యక్రమంలో మామిడి ప్రాధాన్యతను ప్రస్తావించారు. దేశంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకపు మామిడి పండ్లకు అనుకూలంగా ఉండి సాటిలేనివిగా మార్పుచెందాయని వివరించారు. దక్షిణ భారతదేశంలో బంగెన పల్లి తోతాపురి, నీలం, మాల్గో రకాలుఊరిస్తాయి. అటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో సువర్ణ ముఖి రకాలు విరివిగా పండుతున్నాయని, ఉత్తరప్రదేశ్‌లో దశహరీ, బెంగాల్‌లో హిమసాగర్ విరివిగా పండుతున్నాయి. కాశీలోని లాంగ్రా రకం మామిడి పండిన తర్వాత కూడా ఆకుపచ్చగానే ఉంటాయి. కానీ ఎగుమతి చేసే విధంగా ప్రతిసీజన్‌కు ముందుగానే మామిడి తోటలవృద్ధికి, యజమాన్యానికి తోడ్పడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. భవిష్యత్తులో వాతావరణ మార్పులకు తట్టుకునేసాగు పద్ధతులు, విలువ ఆధారిత ప్రాసెసింగ్, బలమైన ఎగుమతి విధానాలపై నిర్ణయాలు తీసుకోవడం అవసరం.

# నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేదా?

పాపని నాగరాజు

దేశంలో ఉద్యోగ నియామకాల చుట్టూ పెరుగుతున్న అసంతృప్తి కేవలం నిరుద్యోగ సమస్యకు సంబంధించినది మాత్రమే కాదు. ఇది నియామక వ్యవస్థపై యువతలో పెరుగుతున్న నమ్మక సంక్షోభానికి ప్రతిబింబం. ఒకవైపు ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, నిరుద్యోగం తగ్గుతోందని గణాంకాలు చెబుతుండగా, మరోవైపు నేలమీద యువత అనుభవం పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. నియామకాల ఆలస్యాలు, పారదర్శకత లోపం, పేపర్ లీకులు, కోర్టు వివాదాలు, సమాచార అస్పష్టత, ఫలితాలపై అనుమానాలు వంటి అంశాలు యువతలో తీవ్రమైన అనిశ్చితిని పెంచుతున్నాయి. ఈ సంక్షోభం అందరినీ సమానంగా ప్రభావితం చేయడం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ పేదలలోనూ మొదటి తరంలో విద్యావకాశాలు పొందుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ దళితబహుజన యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం ఉపాధి అవకాశాలు మాత్రమే కావు, అవి సామాజిక భద్రత, గౌరవం, కుటుంబ ఆర్థిక స్థిరత్వం, తరతరాల వెనుకబాటుతనాన్ని అధిగమించే మార్గం కూడా. అందువల్ల నియామక వ్యవస్థలో ఏర్పడుతున్న అవకతవకలు, ఆలస్యాలు, అపారదర్శక విధానాలు వీరిపైనే ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. లక్షలాది రూపాయలు అప్పులు చేసి, హైదరాబాద్‌లో కొన్నిప్రాంతాల్లో చిన్న చిన్న గదుల్లో సంవత్సరాల తరబడి జీవిస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత పరిస్థితి ఈ సంక్షోభ తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది. కుటుంబాల ఆశలు, అప్పులు, భవిష్యత్తు అన్నింటినీ భుజాలపై మోస్తూ చదువుతున్న యువతకు చివరికి ఎదురవుతున్నవి వాయిదాలు, రద్దయిన పరీక్షలు, కోర్టు కేసులు, అనిశ్చితి. ఒక విద్యార్థి కష్టపడి చదివితే ఉద్యోగం సాధించగలడనే ప్రాథమిక సామాజిక నమ్మకాన్నే నియామక వ్యవస్థలోని అవ్యవస్థ దెబ్బతీస్తోంది. దేశంలో నిరుద్యోగ పరిస్థితిపై అధికారిక గణాంకాలు కొంత మెరుగుదల కనిపిస్తున్నాయని చెబుతున్నాయి. కానీ అదేగణాంకాలు యువతకు స్థిరమైన, నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని కూడా సూచిస్తున్నాయి. సంఖ్యలు ఆశాజనకంగా కనిపిస్తున్నప్పటికీ, నేలమీద యువత అనుభవం మాత్రం భిన్నంగా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన 69 వేల ఉపాధ్యాయ నియామకాలపై వచ్చిన నిరసనలు ఈ విభేదానికి స్పష్టమైన ఉదాహరణ. తెలంగాణలో టీఎస్‌పీఎస్సీ పరీక్షల రద్దులు, గురుకుల నియామకాలపై వచ్చిన వివాదాలు కూడా ఇదే ఆందోళనను మరింత పెంచాయి. దీంతో ఉద్యోగాల సంఖ్యకంటే వాటి నియామక ప్రక్రియపై నమ్మకమే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. కాన్పూర్‌లో జరిగిన గందరగోళమో, తెలంగాణలో జరిగిన పేపర్ లీకేజీలో కావొచ్చు, రాజకీయ పార్టీలు అధికారంలోకి రాకముందు యువతకు భారీ హామీలు ఇస్తాయి. ఉద్యోగాలు, పారదర్శక నియామకాలు, యువత భవిష్యత్తు గురించి గొప్పగా మాట్లాడుతాయి. కానీ అధికారంలోకి వచ్చినతర్వాత మాత్రం నియామకాల విషయంలో అదే నిర్లక్ష్యం, అదే



ఆలస్యం, అదేఅపార దర్శకత కొనసాగుతోంది. ఎన్నికల సమయంలో యువతను దేశ భవిష్యత్తు అంటున్న రాజకీయ పార్టీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం నియామకాల విషయంలో చీఫ్‌గా, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు పెరుగుతున్నాయి. కాన్పూర్ కావచ్చు, తెలంగాణ కావచ్చు పార్టీలు వేర్వేరు అయినా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న అవ్యవస్థ మాత్రం ఒకేలా కనిపిస్తోంది. నేటి నియామక వ్యవస్థలో ప్రధానసమస్య ఉద్యోగాల కొరత మాత్రమేకాదు, వాటి చుట్టూ ఉన్న సమాచార స్పష్టత లేకపోవడమూ ఒక పెద్ద సమస్య. తెలంగాణ గురుకుల నియామకాల సందర్భంలో ఒకే బోర్డు నిర్వహించిన ప్రక్రియలో పీజీటీ అభ్యర్థులకు మార్కులు, రెస్పాన్స్ షీట్లు చూసుకునే అవకాశం ఉండగా, టీజీటీ అభ్యర్థులకు అదే అవకాశం లేకపోవడంవివక్ష, అపారదర్శకత ఆరోపణలకు దారితీసింది. ఒకే విధానంలో నిర్వహించిన పరీక్షల్లో సమాచారం అందుబాటులో తేడాలుఉండటం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఫలితాల ప్రకటన కేవలం ఎంపిక జాబితాతో ముగియకూడదు. ప్రతి అభ్యర్థికి తన మార్కులు, కట్‌ఆఫ్‌లు, ఎంపిక ప్రమాణాలు స్పష్టంగా తెలిసే విధానం అవసరం. లేకపోతే నియామక వ్యవస్థపై అనుమానం పెరుగుతూనే ఉంటుంది. నియామక వ్యవస్థలో పారదర్శకత లోపం, ఆలస్యాలు, అనిశ్చితి వంటి సమస్యలు అందరినీ ప్రభావితం చేసినప్పటికీ, వాటి తీవ్ర ప్రభావం ప్రధానంగా దళితబహుజన యువతపైనే పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ పేదలలోనూ మొదటి తరంలో విద్యావకాశాలు పొందుతున్న యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు జీవిత మార్పుకు కీలక ఆధారం. ఇప్పటికీ భూములు, వ్యాపారాలు, ప్రైవేట్ ఆర్థిక వనరులు అధికంగా కొన్ని అగ్రకుల వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్న నేపథ్యంలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ యువత ప్రధానంగా విద్య, ప్రభుత్వ ఉద్యోగాల ద్వారానే ఎదుగుదలను ఆశ్రయిస్తున్నారు. అందువల్ల నియామకాలలో జరిగే ఆలస్యాలు, అవకతవకలు, అపారదర్శకత వీరిపైనే ఎక్కువ నష్టం మోపుతున్నాయి. నోటిఫికేషన్ల ఆలస్యాల వల్ల వయోపరిమితి దాటిపోతున్న అభ్యర్థుల్లో పెద్దసంఖ్య దళితబహుజన యువతదే. కుటుంబ ఆర్థిక బలహీనతల మధ్య సంవత్సరాల తరబడి సిద్ధమవుతున్న వారికి ఈ ఆలస్యాలు తిరిగి కోలుకోలేని నష్టంగా మారుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం రాక, ప్రైవేట్ రంగంలో స్థిరపడలేకపోవడంవల్ల అనేక మంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. యువత పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాల వైపు రావడాన్ని కొంత సామాజిక ఆధిపత్య వర్గాలు అసహనంతో చూడటం కూడా కనిపిస్తోంది. నియామక వ్యవస్థలో ఏర్పడుతున్న అనుమానాలు, వివాదాలు ఈ అసమాన సామాజిక నిర్మాణంతో సంబంధం లేకుండా చూడలేం. మన దేశ సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య, అధికార, రాజ్యపాలన హక్కులను నిరాకరించిన మనుధర్మ ఆధారిత సామాజిక నిర్మాణం చారిత్రకంగా పనిచేసింది. 'విద్య', 'అధికార', 'రాజ్యపాలన' కొన్ని వర్గాలకే పరిమితమవ్వాలని భావించిన ఆ సామాజిక దృక్పథం ఆధునిక రాజ్యాంగ విలువలకు విరుద్ధం. రాజ్యాంగం సమాన అవకాశాల దిశగా మార్గం చూపించినప్పటికీ, నియామక వ్యవస్థలో కనిపిస్తున్న అసమానతలు ఇంకా సామాజిక న్యాయం పూర్తిగా సాధ్యపడలేదనే ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. వ్యవస్థపై విశ్వాసం కోల్పోతే అది కేవలం ఉద్యోగ సమస్యగా మిగలదు. ప్రజాస్వామ్యంపై

3-6Pg8exHMNWJQE.qxd:3-6Pg8exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



# మంగంపేట ముగ్గు రాయిలో మాయాజాలం!

## న- సంస్థకు భారీ నష్టం - ధరల్లో తేడా ఉన్నా అడిగేవారే లేరు



**రైల్వే కోడూరు, జూన్ 2 ప్రభాతవార్త** కడపజిల్లా నుండి తిరుపతి జిల్లాలో చేరిన రైల్వేకోడూరు మండలం మంగంపేట బెరైటీస్‌లో అంతా మాయాజాలంగా మారింది. ఇష్టానుసారంగా టెండర్లుదక్కించుకుని చివరకు సంస్థకు నష్టం వాటిల్లేలా పలు రకాల ధరలతో ముగ్గురాయి విక్రయాలు జరుగుతుండటంతో ఆయన వ్యాపార మతలబు ఏంటనేది అందరిలోనూ చర్చనీయాంశంగా తయారైంది. ఉత్పత్తి ఖర్చు టన్నుకు 2,350 రూపాయలువరకు ఖర్చుచేస్తుండగా విక్రయం మాత్రం టన్నుకు 1,180 రూపాయలుగా నిర్ణయించడం అంతుజిక్కని విషయంగా ఉంది. టన్ను ముగ్గురాయి ఉత్పత్తి తీసేందుకు సుమారు 2,350 రూపాయలులు ఖర్చు చేసి ఎంప్రద కంపెనీ కి అతి తక్కువ ధరకు 1,180 రూపాయలలకే విక్రయించి, మిగిలిన మిల్లుల యజమానులకు టన్ను సి. అండ్. డి. ముగ్గురాయిని 1,680 రూపాయలలకు విక్రయిస్తుండటంలో మాత్రం ఆంతర్యమేమిటని వ్యాపారులు అవాక్కువుతున్నారు. ఎంప్రద కంపెనీకి అతి తక్కువ ధరకు 60లక్షల టన్నులు బల్క్ గా దోచి పెట్టడమే కాకుండా, అమ్మిన రాయిని నిల్వ ఉంచి ప్రస్తుతం వెలికి తీస్తున్న ముగ్గురాయితో సంస్థకు సుమారు 20వేల కోట్ల రూపాయల నష్టం కల్గిస్తుండటంతో ఆ సంస్థకు, యాజమాన్యం కు మధ్య జరుగుతున్న ఒప్పందం ఏమిటనేది అంతు బట్టడం లేదని మిల్లుల యజమానుల సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వర రావు, మిల్లుల యజమానులు గ్రామ పెద్దలు హరినాధ రెడ్డి, రమణ రెడ్డి, కార్మిక సంఘ్ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు సంస్థ తీసుకున్న దారుణ మైన నిర్ణయం పట్ల వారు ఆందోళన చెందారు.వ్యాపార రీత్యా ముగ్గురాయి కోసం కొంతమంది అధికారుల ప్రేక్షకపాత్రతోమంగంపేటకు వచ్చి ఇక్కడున్న మిల్లుల యజమానులతో కలిసి వ్యాపారం చేయాల్సింది పోయి ఐక్యంగా ఉన్న వారి మధ్య విభేదాలు పెట్టి మూడు ముక్కలు చేయడంలో వ్యాపార వ్యధ అంతు బట్టడం లేదన్నారు.ఇటీవల బైరైటీస్ కార్యాలయంవద్ద ధర్నా చేసిన నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ముగ్గురాయి ఉన్న ధరకంటే 500 రూపాయలలకు తక్కువ కొనుగోలు చేయడమే కాకుండా అదేవిధంగా ధరలు పెట్టి కాసులు ఎర చూపి మామధ్యే వివాధాలకు పురిగొలప డంలో ఎంప్రదకున్న వ్యధ కక్ష సాధింపు చర్య ఏమిటో అంతు బట్టడం లేదన్నారు. ముగ్గురాయి బల్క్ టెండర్ పేరుతో తక్కువ ధరకు దోచుకుని, మద్దతు పలికేందుకు గుత్తుగా ఏమేరకు విక్రయిస్తున్నారనేది అధికారుల తనిఖీల్లో తేలాల్సి ఉంది. ఆ కంపెనీ అవినీతి పట్ల విజిలెన్స్ కమిటీ కి ఎం. ఎల్. సి. రాంభూపాల్ రెడ్డి విజిలెన్స్ కు లేఖరాయడం జరిగిందన్నారు. గనులు శాఖ మంత్రి కూడా జరిగిన అవినీతి 20వేల కోట్ల నష్టాన్ని గురించి అసెంబ్లీ లో ప్రస్తావించడం జరిగిందన్నారు. సంస్థ అభివృద్ధి అయితే మాకు అన్నివిధాలా బాగుంటుందని యావత్ ఆస్తులు ఇచ్చి సంస్థ అభివృద్ధికి పాటుపడితే మమ్ములను కాదని ఎంప్రదా సంస్థకు ఉన్న సరుకును అత్యంత తక్కువ ధరకు విక్రయించి కార్పొరేషన్ కు గండి కొట్టడంలో ఆంతర్యంవెలుగులోకి రావాలని డిమాండ్ చేశారు.

# రఘువీరా, షర్మిలలో 'రాజ్యసభ' ఎవరికి?

## కర్ణాటకలో సీటు కోసం ఇద్దరి మధ్య పోటీ

**అనంతపురం, జూన్ 2, (ప్రభాతవార్త బ్యూరో)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలక కాంగ్రెస్ నేతలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ల పేర్లు రాజ్యసభ స్థానాల సీట్ల విషయంలో కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా చర్చ జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రంలో ఖాళీ పడే రాజ్యసభ స్థానాల్లో ఆంధ్ర కాంగ్రెస్ నేతలకు ఒకటి ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వైయస్ షర్మిల ఇటీవల కాంగ్రెస్ అగ్రనేతలను కలవడంతో రాజ్యసభ సీటు షర్మిలకు ఇచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియాలో బలంగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఇటు ఆంధ్రాలోను, కర్ణాటకలోనూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన సేవలకు గుర్తింపుగా సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి పేరు కూడా కాంగ్రెస్ అధిష్టానం వర్గం పరిశీలిస్తున్నట్లు తెలియ వచ్చింది. కాంగ్రెస్ అగ్ర నేతలతో రఘువీరారెడ్డి కి ఉన్న సంబంధాలను కాంగ్రెస్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అదే సమయంలో కర్ణాటక రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా వైయస్ షర్మిల పేరును ప్రతిపాదించే అవకాశం లేకపోలేదని కూడా కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ పరిస్థితుల్లో కర్ణాటకలో ఖాళీ పడే రాజ్యసభ స్థానాల్లో వైయస్ షర్మిల, ఎన్.రఘువీరారెడ్డికి అవకాశం ఇస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లో తేరే అవకాశం ఉంది. కర్ణాటకలో డి .కే శివకుమార్ నేతృత్వంలో క్యాబినెట్ కూర్పు పూర్తి అయిన తర్వాత ఈ విషయం చర్చకు వచ్చే అవకాశం ఉంది. కర్ణాటకలో కూడా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ స్థానాలకు రేసులో ఉండడం, కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య లేదా ఆయన సతీమణికి రాజ్యసభ స్థానం ఇవ్వాలని ప్రతిపాదన కూడా కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆంధ్ర కాంగ్రెస్ అగ్ర నేతలకు రాజ్యసభ సీట్లు ఎవరికి వస్తాయి? పార్టీ అధిష్టాన వర్గం ఎవరి వైపు ముగ్గు చూపుతుందని ఆసక్తికరంగా ఉంది.దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో రాజకీయ సమీకరణలు ఆసక్తిగా మారాయి. 2024 శాసనసభ లోక్సభ ఎన్నికలకు ముందు ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతను భుజాన వేసుకున్న వైఎస్ షర్మిల, ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లను కలిశారు. గతంలో ఆమె కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేసిన సమయంలో, అధిష్ఠానం ఆమెకు రాజ్యసభ సీటు ఇస్తామని హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. ఏపీలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేల బలం లేకపోవడంతో, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున అక్కడి నుండి ఆమెను ఎగువ సభకు పంపాలని షర్మిల కోరుతున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో ఉన్న మంచి సంబంధాలు కూడసంబంధాలు కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి పేరు కూడా కర్ణాటక కోటా రేసులోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నో ఏళ్లు పనిచేసే 2014, 2019 ఎన్నికలను కూడా పార్టీ తరఫున నిర్వహించారు. కర్ణాటక సరిహద్దులో సత్యసాయి జిల్లా మలచిన ప్రాంతానికి చెందిన రఘువీరారెడ్డి గత ఎన్నికల సమయంలో కర్ణాటకలో పలు జిల్లాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసారు.

# ఈత సరదా.. యువకుడి ప్రాణం తీసింది

## మృతదేహం కోసం గాలింపు

**కార్వేటినగరం,జూన్ 2 ప్రభాతవార్త:** వేసవి తాపాన్ని తీర్చుకోవడం కోసం ముగ్గురు పిల్లలు చెరువులో ఈతకు వెళ్ళి ఓ యువకుడు గల్లంతై మృతిచెందిన సంఘటన తిరుపతి జిల్లా కార్వేటినగరంలో మంగళవారం చోటు చేసుకుంది. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వినాయకపురం రోడ్డు,ముద్దు కృష్ణాపురంకు చెందిన చింటూ,మధు,ముని(17)మంగళవారం మధ్యాహ్నం ఈత సరదాకోసం నందిమంగళం కొత్త చెరువుకు ఈత కొట్టేందుకు వెళ్ళారు. వీరిలో మునికి ఈత రాకపోవడంతో చెరువు లోకి దిగిన కొద్దిసేపటికే నీటిలో గల్లంతైనట్లు సమాచారం. అయితే కూడా వెళ్ళిన చింటూ, మధు చెరువు వద్ద జరిగిన విషయాన్ని వెంటనే కుటుంబసభ్యులకు తెలియజేయకుండా తిరిగి గ్రామానికి వచ్చేసినట్లు సమాచారం. చీకటి పడుతున్నా ముని ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆరా తీయగా చెరువులో గల్లంతయిన విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తుంది.పుత్తూరు అగ్నిమాపక సిబ్బంది చెరువులో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ కానరానట్లు తెలుస్తుంది.ముద్దుకృష్ణాపురంకు చెందిన బి.మాధవి,బి.మునీంద్రా దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. గల్లంతైన బండారు ముని 8వ తరగతి వరకు చదువుకున్నాడు. చదువు అర్ధాంతరంగా ఆపి వేసి పుత్తూరు పట్టణంలోని ఓ నూనె వ్యాపారి దగ్గర డెలివరీబాయిగా జీవనం సాగిస్తున్నారు. ఏడాది క్రితం తండ్రి బండారు మునీంద్ర అనారోగ్యంతో మృతిచెందాడు.తల్లి మాధవి ఓ వాటర్‌ప్లాంట్‌లో పని చేస్తుంది.ఎంత గాలించినా బండారు ముని ఆచూకీ తెలియక పోవడంతో కుటుంబసభ్యులు,బంధువులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కార్వేటినగరం ఎస్.ఐ.తేజస్విని, పోలీసులబృందం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ఫుల్ స్టాప్

## - జిల్లాల్లో పరిష్కారం కాని ఇళ్ల సమస్యలను కేబినెట్‌కు తీసుకురండి - ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడజూన్ 2, ప్రభాతవార్తప్రతినిధి:**జిల్లాల్లో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఎంత వరకు చేయగలరో చేయాలని... జిల్లా స్థాయిలో క్రమబద్ధీకరణ కుదరన పక్షంలో కెబినెట్‌కు తీసుకు రావాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. మంగళవాం ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్య చాలా కాలంగా పెండింగులో ఉంది. ఏదో ఒక రకమైన సాకు చూపి వాటిని పెండింగులో పెట్టేస్తు న్నారు. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి. ప్రతీ జిల్లాలో క్రమబద్ధీకరించాల్సిన ఇళ్లు, ఇళ్ల స్థలాల జాబితాను సిద్ధం చేయాలి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోండి. క్రమబద్ధీకరణకు సంబంధించి జిల్లాల స్థాయిలో ఎంత వరకు చేయగలిగితే... ఆ మేరకు చేసే యాలి. అక్కడ సమస్య పరిష్కారం కాకుంటే... కేబినెట్లో పెట్టి వాటి క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకుంటాం. ఎటువంటి వివాదాల్లేకుండా క్రమబద్ధీకరించ దగ్గ స్థలాలను ప్రతీ కేబినెట్టుకు తీసుకురావాలి. అప్పటికీ పూర్తి కానివి ఏమైనా ఉంటే... ఆ సమస్యను ఏ విధంగా పరిష్కారిం చాలో ఆలోచన చేద్దాం. ఇక గృహ నిర్మాణ శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల చెల్లింపు ప్రక్రియను కూడా మొదలు పెట్టాలి. ఈ మేరకు గృహ నిర్మాణంఆర్థిక శాఖలు సమన్వయం చేసు కోవాలి." అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. .రాజవొమ్మంగి సీడీపీఓ ఆత్మహత్య కారకులపై కఠిన చర్యలు ఇసుక అక్రమాలు అస్సలు జరగడానికి వీల్లేదు. ఏపీలో తవ్విన ఇసుక ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు. రాష్ట్రాల సరిహద్దులు దాటిన వాహనాలను సీజ్ చేయండి.. ఈ విషయంలో కఠినంగా ఉండండి. ఇసుక లారీ లను ట్రాకింగ్ పెట్టాలి. ఈ మేరకు టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగిం చుకోవాలి. ఇసుక అక్రమంగా వేరే ప్రాంతాలకు వెళ్తే... వెంటనే అలెర్ట్ మెసేజెస్ వచ్చేలా మెకా నిజం ఉండాలి. ఇప్పటికే 50 వేల వాహనాలకు జీపీఎస్ పెట్టి ట్రాకింగ్ చేస్తున్నాం.. అక్రమాలు జరగడానికి వీల్లేదు. ఈ మేరకు మైనింగ్‌పోలీసులు కో ఆర్డినేట్ చేసుకోవాలి. ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ప్రభుత్వం అందించే ప్రతీ పథకం, అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కలిగితే.. ప్రభుత్వం అందించే సేవలకు సార్ధకత లభిస్తుంది. ప్రజల్లోకి వెళ్లాలని... ప్రజలకు వివరించాలని చెప్పేది ప్రచారం కోసం కాదు... ప్రజలకు అవగాహన కల్పించడానికే అనేది ప్రతి ఒక్కరూ అర్థం చేసు కోవాలి. ప్రభుత్వ సేవల పట్ల అవగాహన కలిగి తే... ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుంది.

# ఇంద్రకీలాద్రిలో వైభవంగా సరస్వతి యాగం

**ఇంద్రకీలాద్రి, జూన్ 2, ప్రభాతవార్త :**మూల నక్షత్రము సందర్భముగా పాత ఛండీ హోమ యాగశాల నందు వైదిక కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ ముఖ్య అర్చకులు శ్రీ యజ్ఞ నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక సరస్వతి యాగం జరిగినది. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులందరు విద్యలలో రాణించాలని సంకల్పం చెప్పి సరస్వతి యాగం వద్ద విశేష పూజలు నిర్వహించడం జరిగింది పెనమలూరుకు చెందిన కిలారు రామ్మోహనరావు గారు వారి భార్య కీ.శే.కిలారు విశాలక్షి ్మ జ్ఞాపకార్థం ఉచిత ప్రసాదము పంపిణీ నిమిత్తం రూ.1,25,000లు, శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయము అభివృద్ధి నిమిత్తం రూ.50,000లు, గో సంరక్షణకు రూ.50,000లు చొప్పున మొత్తం సొమ్ము రూ.2,25,000లు విరాళాలను ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)కి అందచేయగా, వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదం అమ్మవారి చిత్రపటం అందచేశారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదినం సందర్భంగా 1టౌన్ బిజెపి నాయకులు ఎ.శ్రీరామ్ మరియు శ్రీధర్ మరియు దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ఎమ్మెల్యే సుజనా చౌదరి సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ నిర్వహించిన ప్రత్యేక పూజలు అనంతరం ప్రస్తుతం ఉన్న తీవ్రమైన ఎండల దృష్ట్యా ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులు ఎండదెబ్బకు గురికాకుండా సురక్షితంగా దర్శనం చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక గొడుగులను ఏర్పాటు చేశారు. దుర్గగుడి డిప్యూటీ ఈవో కిషోర్ కుమార్‌ను కలసి భక్తుల సౌకర్యార్థం ఈ గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక బీజేపీ నాయకులు ఏ శ్రీరామ్ మరియు శ్రీధర్ ఆలయ ట్రస్ట్ బోర్ద్ సభ్యులు అవ్వారు శ్రీనివాస్ మరియు భక్తులు పాల్గొన్నారు.



గొడుగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా, వైవిధ్యభరిత చిత్రాల దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఫౌజీ చిత్ర దర్శకుడు హను రాఘవపూడి విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయార్చకులు వేదాశీర్వచనం అందించారు.

# అమరావతిలో ఎపిఐసి ల్యాబ్స్‌ఏర్పాటుకు అవగాహన ఒప్పందం

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ యొక్క ఆవిష్కరణ, తయారీ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్), కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆర్‌టిఐహెచ్ అమరావతి హబ్‌లో అడ్వాన్స్‌డ్ ప్రోటోటైపింగ్, ఇన్నోవేషన్ సెంటర్ (ఏపిఐసి ల్యాబ్స్)ను స్థాపించడానికి ఒక అవగాహన ఒప్పందం చేసుకుని వాటిపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐహెచ్ గ్రూప్ సీఈఓ, ఐఏఎస్ అధికారిణి ధాత్రి రెడ్డి, కియా ఇండియా నుండి ముఖ్య పరిపాలనా అధికారి టే హ్యూన్ కిమ్; లీగల్, కంప్లయన్స్, కార్పొరేట్ అఫైర్స్, సిఎస్ఆర్ పిఆర్ విభాగపు సీనియర్ సలహాదారు జుంగో ఆన్, కియా ఇండియా ప్రిన్సిపల్ అడ్వైజర్ డా.టి.సోమశేఖర రెడ్డి సహా సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. ఆధునిక తయారీ, పారిశ్రామిక నైపుణ్యంతో ఒక పటిష్టమైన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను సృష్టించాలనే ఆర్‌టిఐహెచ్ అన్వేషణలో కియా ఇండియాతో ఈ భాగస్వామ్యం తదుపరి పెద్ద ముందడుగు కాబోతోందన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, మొబిలిటీ టెక్నాలజీస్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఇతర డీప్‌టెక్ రంగాల వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఆవిష్కరణలను వేగవంతం చేస్తుందన్నారు. కియా ఇండియా గురించి ఏప్రిల్ 2017లో, అనంతపురం జిల్లాలో ఒక కొత్త తయారీ కేంద్రాన్ని నిర్మించడానికి కియా ఇండియా, భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కియా ఆగస్టు 2019లో భారీ ఉత్పత్తిని ప్రారంభించింది మరియు 3,00,000 యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఏప్రిల్ 2021లో, కియా ఇండియా తన కొత్త బ్రాండ్ గుర్తింపు "మూవ్‌మెంట్ దట్ ఇన్‌స్పైర్స్" కు అనుగుణంగా తనను తాను పునఃరూపకల్పన చేసుకుంది. వినూత్న ఉత్పత్తులు, సేవల మద్దతుతో వినియోగదారులకు అర్థవంతమైన అనుభవాలను అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త బ్రాండ్ గుర్తింపు కింద, కియా కొత్త ప్రమాణాలను సాధించడానికి, వినియోగదారులను మరింతగా ఎదగడానికి, మరింతగా సాధించడానికి




ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్న దృశ్యం

ప్రేరేపించడానికి మార్గాలను అన్వేషిస్తోంది. కియా ఇండియా తన అనంతపూర్ ప్లాంట్ నుండి దాదాపు 15 లక్షల వాహనాలను పంపిణీ చేసింది, ఇందులో 12 లక్షలకు పైగా దేశీయ అమ్మకాలు, 367 లక్షలకు పైగా ఎగుమతులు ఉన్నాయి. భారతీయ రహదారులపై 49.5 లక్షలకు పైగా కనెక్టెడ్ కార్లతో, ఇది దేశంలోని కనెక్టెడ్ కార్ల అగ్రగాములలో ఒకటిగా నిలిచింది. ఈ బ్రాండ్ 370 నగరాల్లో 819 టచ్‌పాయింట్‌లతో విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు దీనిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.

# గుట్టు చప్పుడు కాకుండా గట్టు చాటున గూడుపుఠాణి!

## - కంకర బ్లాస్టింగ్ చేసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ !

**జగ్గయ్యపేట, జూన్ 2, ప్రభాతవార్త :** అధికారుల, పాలకుల అనుగ్రహం ఉంటే చాలు చట్టపరిధి లోని నిబంధనలు కూడా నీటిమీద రాతల్లా మారిపోతాయని ప్రభుత్వ యంత్రాంగం నిరూపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకపక్క అటవీ భూములు, మరోపక్క జాతీయ రహదారికి సమీపంలో కంకర బ్లాస్టింగ్ యూనిట్ ఏర్పాటుచేసుకునేందుకు ఒక కంపెనీకి అనుమతులిచ్చే క్రమంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ పర్యావరణ శాఖ సమావేశాన్ని మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సమీపంలోని కొంగరమల్లయ్య గట్టు వెనుక భాగంలో అధికారులు నిర్వ హించారు. సమీప గ్రామస్తులకు, మీడియాకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా సమావేశాన్ని నిర్వ హించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్కడికి సమీపంలోఎని ధర్మవరప్పాడుతండ గ్రామ ప్రనజలు అనేకసార్లు భారీ పేలుళ్ళ గురించి ఫిర్యాదుల చేసినా అవి ఇంతవరకు విచారణ రాకపోగా బుట్టదాఖలు చేశారని విమర్శి స్తున్నారు. పశుపక్షాదులు, ప్రజలు, జంతువులు భారీ శబ్దాలతో ఇబ్బందులు పడటంతోపాటు ధూళి వ్యాపించే పరిస్థితుల్లో ఆరోగ్యం, పంటలపై కాలుష్య ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నా ప్రజాభిప్రాయసేకరణ సభలో అనుకూల వాదుల ప్రసంగాలను నమోదుచేసుకున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రధా నంగా బ్లాస్టింగ్‌కు బఫర్‌జోన్ నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయించిన స్థలానికి అతి సమీ పంలో అటవీ భూములు, జాతీయ రహదారి 65 ఉండగా వీటి సమస్యలను అధికారులు పరిగణలోకి తీసుకునే అంశాలపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భరించశక్యం కాని బ్లాస్టింగ్ శబ్దాలకు అటవీ వన్యప్రాణులు, పశులకు హాని కలుగుతుందనే ప్రాథమిక విషయంలో కూడా స్పష్టత లేకుండా పోయిందనే అరోపణలు ఉన్నాయి.

జీవకోటికి నష్టంవాటిల్లే పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కంపెనీకి అనుమతులిచ్చే విషయంలో పున!పరిశీలన చేయాలని లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం చేయాల్సి వస్తుందని పర్యావరణ ప్రేమికులు, సామాజిక వేత్తలు, గ్రామీణ ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తిచేశారు.

కాగా సమావేశానికి నందిగామ ఆర్‌డిఓ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఏడి శ్రీనివా ాస రావు, స్థానిక తహసీల్దార్ పెద్ది మనోహార్ హాజరయ్యారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ బలో పేతానికి బంగారాన్ని రీసైకిల్ చేయండి

## ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచిం చారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్స హిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9శాతం స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది. పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను పరిశ్రమ నిపు ణులు సమర్థిస్తున్నారు. జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. దిగుమతి చేసు కునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సిడబ్ల్యూసిలోకి సిద్దరామయ్య

## నేడు కన్నడ సీఎంగా డికె ప్రమాణం, డిప్యూటీగా పరమేశ్వర ఒక్కరికే ఛాన్స్

**బెంగళూరు, జూన్ 2:** సీఎం పదవినుంచి వైదొలిగి తన డిప్యూటీ డికెశివకుమార్‌కు అవకాశం కల్పించిన కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్యకు కాంగ్రెస్ హైకమాండ్ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలిలో పదవినిచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్‌క మిటీలో ఆయన్ను నియమిస్తున్నట్లు ప్రకటిం చింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణు గోపాల్ ఈమేరకు అధికారికంగా ప్రకటించారు. పార్టీకి సంస్థాగతంగాను, రాజకీయ వ్యూహాలపై దిశా నిర్దేశంచేసే అత్యున్నత నిర్ణాయక కమిటీ వర్కింగ్‌కమిటీలో సిద్ధరామయ్య వంటి సీనియర్లు ఉండాలని హైకమాండ్ భావించిందని కెసివి తెలిపారు. అలాగే జాతీయ, రాష్ట్ర నాయకత్వా లమధ్య సమన్వయం కోసమే కర్ణాటకలో పార్టీ, ప్రభుత్వ సమన్వయం చేసుకునేందుకు ఈని



యమాకం జరిగిందని హైక మాండ్‌ప్రకటించింది. సిద్ధరామయ్యను సిడబ్ల్యుసిలోకి తీసుకురావ డంద్వారా పార్టీని కర్ణాటకలో సంస్థాగతంగా ప్రక్షాళనచేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనియామకంతో ఇక సిద్ధరామయ్య జాతీయ స్థాయి పార్టీ క్రియాశీలక నేతగా వ్యవహరిస్తారు.

**నేడు సీఎంగా డికె ప్రమాణం:** ఇదిలా ఉంటే బుధవారం రాష్ట్ర సీఎంగా ప్రస్తుత డిప్యూటీ డికె శివకుమార్‌ప్రమాణం చేయనున్నారు. ఆయనచేత రామ్‌దాస్ అథవాలే ప్రమాణంచేయిస్తారు. శివకు మార్‌తోపాటే మరో పదిమందివరకూ కేబినెట మంత్రులు ప్రమాణం చేస్తారని చెపుతున్నారు. ఇప్పటికే ఎఐసిసి, పార్టీ అంతర్గత వ్యవహారాల విభాగం మంత్రుల పేర్లను ఖరారుచేసిందని తెలు స్తోంది. వీరిలో సీనియర్ మంత్రి సిద్ధరామయ్య కేబినెట్‌లో కూడా పనిచేసిన దళితనేత జికెప రమేశ్వరకు డిప్యూటీసీఎం పదవి వరిస్తోందన్న ప్రచారం ఊపందుకుంది. నలుగురు డిప్యూటీలు ఉండాలన్న డిమాండ్‌ను డికె నిష్కర్షగా తిరస్క రించిన సంగతి తెలిసిందే. దీనితో దళితనేత సీనియర్‌నాయకుడు పరమేశ్వరను డిప్యూటీగా ఎంపికచేసిందని తెలుస్తోంది.

# డైలాగులు కొట్టిన పవన్ కల్యాణ్: కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:** త్రివిక్రమ్ రాసి ఇచ్చిన డైలాగులను పవన్ కళ్యాణ్ చదివారని కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి విమర్శించారు. పట్టా శిఖం భూములను ముట్టుకోరాదన్నారు. ఎపిలో నిలబడుతావా? తెలంగాణలో నిలబడుతావా ? మీ ఇష్టం అని అన్నారు. పవన్ ఎవరి కోసం తెలంగాణకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ కోసం వచ్చారా? బిజెపి కోసం వచ్చారా? అని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పెట్రోల్ రేట్లపై పవన్ కళ్యాణ్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఆంధ్రాలో దిక్కు లేదు.. గతంలో ఒక్క సీటు రాలేదు డిపాజిట్ గల్లంతైందని, ఇప్పుడు టిడిపి, బిజెపి పొత్తు ఉండడం వల్లే జనసేన గట్టెక్కిందని ఆయన తెలిపారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని, తెలంగాణకు వచ్చి ఎలా అవుతానని పవన్ కళ్యాణ్ స్వయంగా అన్నారని ఆయన గుర్తు చేశారు. మరణించిన గద్దర్ గురించి మాట్లాడుతూ.. తానే కారు కొనిచ్చా అని చెప్పుకోవడం భావ్యం కాదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు గెలికి నవ నిర్మాణ సభ పెట్టాలని ప్రయత్నిస్తే తాము ఎలా అంగీకరిస్తామని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ గుజరాత్‌లో పార్టీ పెట్టుకోవాలని ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి సూచించారు. వైఎస్ జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే పవన్ ఆయనకే మద్దతు ఇస్తారని విమర్శించారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ కలవడమే కలిసి వచ్చిందన్నారు. లోగడ నర దిష్టి గురించి మాట్లాడిన పవన్ తెలంగాణ ప్రజలకు క్షమాపణచెప్పాలన్నారు.

## జాతీయ పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

### డాక్టర్ ఉంగా కిరణ్ కుమార్



రాజాం, జూన్ 2 , ప్రభాతవార్త :

జాతీయ పల్స్ పోలియో టీకా కార్యక్రమం జూన్ 28న ఆదర్శనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న ఆరు సచివాలయాల పరిధిలో 8 బూత్‌లు, ఒక మొబైల్ టీం ద్వారా నిర్వహించబ డుతుందని, 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, సంరక్షకుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని నేడు ఆదర్శ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఆశా డే సమావేశంలో తెలియజేశారు. అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్వచ్ఛంద కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. వలస కుటుంబాలు, సంచార జాతులు మరియు ఇతర ప్రత్యేక వర్గాలకు చెందిన చిన్నారులను కూడా చేరుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ఇప్పటికే పలుమార్లు పోలియో చుక్కలు వేసుకున్నప్పటికీ, జూన్ 28న నిర్వహించే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

## తక్కువ వర్షపాతంలో విత్తనాలు మొలక



కంచిలి, జూన్ 2, ప్రభాతవార్త :

లైన్ షోయింగ్ పద్ధతిలో విత్తన గుళికలు తయారు చేసి కాంపాక్ట్ బ్లాక్ రైతులు వరి పొలాల్లో వేయడం వలన సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతంలో కూడా విత్తనాలు మొలకెత్తుతాయని వి ఏ ఏ జీవిత రైతులకు చెప్పారు. మంగళవారం భోగాబెనిలో విత్తన గుళికలపై రైతులకు అవగాహన పరిచారు. ఈ విత్తనాలు ఎలాంటి ఎండలో కూడా పొలాల్లో వేసినట్లయితే విత్తనం పాడవకుండా భూమిలో ఎటువంటి నష్టము కలకుండా భూమిలో నిక్షేపంగా ఉంటుందని చెప్పారు. వర్షాలు పడినప్పుడు మొలక శాతం బాగా వస్తుందని ఎటువంటి చీడపీడలకు విత్తనాలు పాడవకుండా కాపాడడం జరుగుతుందని, భూమిలో సూక్ష్మజీవులు ఎండబారిన పడకుండా కాపాడుతుందని అన్నారు.

## మరువాడ తీరంలో 25 సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు



సంతబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త:

మరువాడ పంచాయతీ తీర ప్రాంతంలో మత్స్య సాగరమాల పథకం కింద తొలి విడతగా 25 సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో ఈ పనులు చేపట్టినట్లు జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు తెలిపారు. సముద్ర తీరంలో ఏర్పాటు చేసిన సోలార్ దీపాలు మత్స్యకారులకు రాత్రి వేళల్లో ఎంతో ఉప యోగకరంగా ఉంటాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, గ్రామ పిళ్లై సూరాడ నిరాకరి, మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య, గ్రామపెద్దలు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పలాస కిడ్నీ ఆస్పత్రిలో చోరీ కలకలం

### పేషెంట్ బంగారం, నగదు అపహరణ... భద్రతపై అనుమానాలు



పలాస, జూన్ 2, ప్రభాతవార్త :

ప్రాణాలు కాపాడుకోవడానికి, రోగాలను నయం చేసుకోవడానికి వచ్చే ఆసుపత్రిలోనే దొంగలు పడ్డారు. పలాసలోని కిడ్నీ రీసెర్చ్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జరిగిన ఒక దొంగతనం ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చికిత్స కోసం వచ్చిన ఓ రోగి దొంగల బారిన పడి, తన విలువైన సొత్తును పోగొట్టుకుని కన్నీరుమున్నీరవుతోంది. బాధితురాలు కిడ్నీ సంబంధిత వైద్యం నిమిత్తం పలాస కిడ్నీ ఆసుపత్రికి వచ్చారు. ఓ పక్క చికిత్స పొందుతూనే, తన వస్తువులను ఒక బ్యాగ్‌లో భద్రపరుచుకున్నారు. అయితే, ఆసుపత్రిలో రోగుల రద్దీని మరియు బాధితురాలి అప్రమత్తత లోపాన్ని ఆసరాగా చేసుకున్న గుర్తు తెలియని దుండగులు ఆమె బ్యాగ్‌పై కన్నేశారు. సమయం చూసి బ్యాగ్‌లో ఉన్న బంగారు పుస్తెలు మరియు రూ.3,000 నగదును దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యారు. కొంతసమయం తర్వాత బ్యాగ్ తెరిచి చూసుకున్న బాధితురాలు, అందులో నగలు, నగదు మాయమవ్వడం చూసి షాక్‌కు గురైంది. ఆసుపత్రి ప్రాంగణంలోనే గట్టిగా విలపిస్తూ తన ఆవేదనను వ్యక్తం చేసింది. ఈ ఘటనతో ఆసుపత్రికి వచ్చే ఇతర రోగులు, వారి బంధువులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇంత పెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కనీస భద్రత కరువైందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ గార్డుల నిఘా లోపం వల్లే దొంగలు ఇంత సులభంగా హల్‌చల్ చేయగలిగారని స్థానికులు మండిపడుతున్నారు. నిరంతరం వందలాది మంది వచ్చి పోయే ఆసుపత్రి వార్డుల్లో సరైన నిఘా లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైద్యం కోసం వచ్చి, ఉన్న సొత్తును పోగొట్టుకున్న ఆ పేద బాధితురాలిని ప్రభుత్వం, ఆసుపత్రి యాజమాన్యం ఆదుకోవాలని, దొంగలను త్వరితగతిన పట్టుకుని ఆమె సొత్తును రికవరీ చేయాలని రోగుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ దొంగతనంపై బాధితురాలు ఆసుపత్రి అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## క్రీడల్లో రాణించాలి



కంచిలి, జూన్ 2, ప్రభాతవార్త :

యువత క్రీడల్లో రాణించాలని వైఎసఆర్ పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, గుమ్మడి రామదాసు అన్నారు. మంగళవారం చొట్రాయిపురం గ్రామంలో క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిద్దరూ క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం క్రీడా బాటిల్ ప్రారంభించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, క్రీడల్లో స్నేహ భావం కలగాలని యువత చెడు మార్గాలకు పోకుండా, సన్మార్గంలో పయనించి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## 100 పండ్ల తోటల పెంపకమే లక్ష్యం




వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త :

2026-27 ఆర్థిక సంవత్సరంలో 100 పండ్ల తోటల పెంపకమే లక్ష్యంగా ముందు కెళ్లాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక కంప్యూటర్ సెంటర్ వద్ద ఎనఆరఈజీఎస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా ఇప్పటి నుండే కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. త్వరితగతిన రైతులు వివరాలను సేకరించాలన్నారు. అలాగే హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలు ఇప్పించాలన్నారు. చెరువుల సరిహద్దులను గుర్తించాలన్నారు. అదేవిధంగా కందకాలను తవ్వటం, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఏపీవో జి.సత్యమనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ వినోద్ కుమార్ పాటు టి ఏ లు, సి ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్స్ పంపిణీ



వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త :

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమ్మర్ కిట్స్‌ను పాలకొండ ఎస్సై వెంకన్న అందజేశారు. మంగళవారం పాలకొండ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి స్వయంగా వాటిని అందజేశారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండల్లో ప్రజల రక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి వీటిని అందజేస్తున్నారు. సంక్షేమానికి అందించిన ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన హ్యాట్స్, చలవ కళ్ళద్దాలు, మాస్క్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్‌తో కూడిన సమ్మర్ కిట్స్‌ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొండ పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అందజేశారు.

## జనగణనను పకడ్బందీగా నిర్వహించండి

వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త :



మండలంలో నిర్వహిస్తున్న జనగణనను పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా అటవీశాఖ అధికారి ప్రసూన అన్నారు. మంగళవారం సాయంత్రం మండల జనగణన ప్రత్యేక అధికారి ఎ.సాయి కామేశ్వరరావుతో కలిసి మండలంలోని నడుకూరు, వీరఘట్టంలోని కూరాకుల వీధుల్లో వారు సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్‌లకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. జనగణనను వేగవంతం చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలు



వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త :

పాలకొండలోని శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి 3వ వార్షికోత్సవ వేడుకలను మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజాభిమానాన్ని చూరగొన్నామన్నారు. రోగులకు మెరుగైన సేవలను అందిస్తూ ప్రజా మన్ననలు పొందటం గొప్ప విషయం అన్నారు. పాలకొండ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ, అన్ని రకాల ఇన్సూరెన్స్, ఎన్టీఆర్ వైద్య సేవలు,ఈ హెచ్ ఎస్ ద్వారా కూడా ప్రతి ఒక్కరికీ అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. పలుమార్లు ఉన్నతాధికారులతో మన్ననలు పొందుతూ, ఉత్తమ సేవా అవార్డులను కూడా అందుకున్నందుకు తమకు ఎంత గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరెన్నో నూతన పోకడలతో ముందుకు సాగి పేద ప్రజలకు మరింత వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆసుపత్రికి ఎండి పద్మావతి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే 'కూన'



ఆముదాలవలస, జూన్ 2, (ప్రభాతవార్త) :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించిన వర్క్‌షాప్‌లో సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు పరిశీలకులతో కలిసి ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవి కుమార్ మంగళవారం పాల్గొన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు సర్ అత్యంత కీలకం. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అవగాహన కల్పించాలని సీఎం ఎమ్మెల్యేలకు, మంత్రులకు విషయాన్ని దిశానిర్దేశం చేసారని ఎమ్మెల్యే తెలిపారు.

## పేదలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయం

### టీడీపీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్

ఆమదాలవలస, జూన్ 2, ప్రభాతవార్త:



మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పేదలకు వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో చిట్టెమ్మ క్వాటర్స్‌లో ఉన్న మెండ విమలమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అందించడానికి ప్రతి ఏడాది ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత సాధారణ వ్యాధులు, షుగర్ వ్యాధులపై, కె.వి.వి.డెంటల్ హాస్పిటల్, ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించడంతో వందమంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెమ్స్ పిఆర్వో త్రినాధరావు, అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వరరావు, సంస్థ అధ్యక్షులు మెండ శ్రీనివాసరావు, కార్యదర్శి ఎండ శంకరరావు, కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



ఆముదాలవలస, జూన్ 2, ప్రభాతవార్త:

ఆమదాలవలస మండలం బెల్లమాశీ పంచాయతీ పరిధిలోని లొద్దలపేట గ్రామంలో మాజీ సర్పంచ్ నాయనిపాత్రుని వరాహ నరసింహులు మృతి చెందారు. విషయం తెలియగానే మంగళవారం ఉదయం లొద్దలపేటలో ఆయన నివాసానికి చేరుకొని మాజీ సర్పంచ్ వరాహ నరసింహులు పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని సీతారాం తెలిపారు. ఆయనతోపాటు వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి దృష్టికి మున్సిపాల్టీ సమస్యలు



ఇచ్ఛాపురం, జూన్ 2, ప్రభాతవార్త :

మున్సిపాల్టీ పరిధిలో గల 21 మరియు 22 వార్డులల్లో పేరుకుపోయి ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని 22వ వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నర్తు అప్పారావు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడును కోరారు. ఈ మేరకు ఇచ్ఛాపురం పర్యటనలో భాగంగా సోమవారం వచ్చిన మంత్రిని కలిసి సమస్యలు వివరించారు. అన్ని వార్డుల్లో రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పూర్తిస్థాయిలో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణం కాపాడిన యువకుడు గోవింద్ బెహరా



ఇచ్ఛాపురం, జూన్ 2, ప్రభాతవార్త :

మండలం ఈదుపురం గ్రామానికి చెందిన యువకుడు గోవింద్ బెహరా మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేశారు. హంగీర్ బెహరా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన కార్యక్రమంలో బరంపూర్ ఎం.కే.సి.జి. మెడికల్ కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఊర్మిల బెహరా అనే మహిళకు ఒక యూనిట్ రక్తాన్ని అందజేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన గోవింద్ బెహరాను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. రక్తదానం మహాదానం అని, ప్రతి ఆరోగ్యవంతమైన యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని హంగీర్ బెహరా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హంగీర్ బెహరా, హరి బెహరా , గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## 322 మందికి రూ.3.15 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం : మంత్రి



కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త :

ఆపదలో ఉన్నవారికి "మేమున్నాం" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న భరోసా అభాగ్యుల పాలిట సంజీవనిలా పని చేస్తోంది. టెక్కలి నియోజకవర్గం పరిధిలోని నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల ప్రజలతో పాటు ఇతర నియోజకవర్గాల నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఆశ్రయించిన వారికి సైతం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సాయం అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గత ప్రభుత్వ పాలనలో లాగా కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, దళారుల ప్రమేయమే లేకుండా నేరుగా లబ్ధిదారులకు సాయం అందేలా ఆయన తీసుకుంటున్న ప్రత్యేక చొరవ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. 23 నెలల్లోనే ఏకంగా 322 మంది లబ్ధిదారులకు రూ. 3.15 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైందంటే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఒక్క టెక్కలి నియోజకవర్గంలోనే రూ.3.15 కోట్లకు పైగా సాయం అందించి, మంత్రి అచ్చెన్నాయుడు వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నిరుపేదలకు వారు ఆత్మీయంగా అండగా నిలుస్తున్నారు. దరఖాస్తుకు ఎలాంటి ధృవీకరణ పత్రాలు అవసరమో వారికి కూలంకషంగా, ఓపికగా వివరిస్తున్నారు. సమర్పించిన దరఖాస్తు ఎక్కడా వెనక్కి రాకుండా, నూటికి నూరు శాతం మంజూరయ్యే విధంగా అత్యంత క్రమపద్ధతిలో ఫైళ్లను సిద్ధం చేసి విజయవాడకు పంపుతున్నారు. సాయం అందుకున్న 322 మంది లబ్ధిదారుల ముఖాల్లో ఇప్పుడు చెప్పలేనంత ఆనందం కనిపిస్తోంది. "అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్న మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు దేవుడిలా సాయం చేశారు. అచ్చెన్నాయుడు మాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా, వేగంగా చెక్కులు అందేలా చూశారు.



కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామపంచాయతీలో సింధు పోలమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్ యువత ఆధ్వర్యంలో జరుగుతుం ది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభాతవార్త-కంచిలి.

# శ్రీకాకుళం వార్త



## పశు కేంద్రీకృత విధానంపై పశు వైద్య సిబ్బందికి శిక్షణ



పాతపట్నం, జూన్ 2, ప్రభాతవార్త :

ప్రాంతీయ పశువైద్యశాలలో పశు కేంద్రీకృత విధానం ద్వారా పశువును చూడి కట్టించే విధానంపై పశువైద్య సిబ్బందికి కొరస వాడ పశువైద్య చికిత్సాలయం పశు వైద్యాధికారి డాక్టర్ పాం ొసెల్లి అనిల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశు కేంద్రీకృత విధానంలో భాగంగా ప్రతి పశువైద్య సహాయకులు తమ పరిధిలో గల ఒక గ్రామాన్ని ఎంచుకొని, ఆ గ్రామం లో సర్వే నిర్వహించి చూడి కట్టనటువంటి పశువులను గుర్తిస్తారని పశు వైద్యాధికారులు ఆ గ్రామంలో గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరాలను నిర్వహించి పశువు చూడి కట్టకపోవటానికి గల కారణాలను నిర్ధారించి చికిత్స ను అందించి పశువు చూడి కట్టేటట్లు చర్యలు చేపడతారని డాక్టర్ అనిల్ తెలియజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ మౌనిక, పాతపట్నం, మెలియాపుట్టి మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిలారు హ్యాండ్లూమ్ పరిశ్రమపై హైదరాబాద్ 'నిఫ్ట్' విద్యార్థుల అధ్యయనం



కోటబొమ్మాళి, జూన్ 2, ప్రభాతవార్త :

తిలారు గ్రామంలోని ప్రసిద్ధ హ్యాండ్లూమ్ పరిశ్రమను అధ్యయనం చేయడానికి హైదరాబా ద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్)కు చెందిన ఏడుగురు విద్యార్థులు, అధ్యాపకుడు డా. కె.కె. బాబు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేనేత వస్త్రాల తయారీ విధానం, సంప్రదాయ చేతి కళ, రంగుల వినియోగం, డిజైన్ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసుకున్నారు. చేనేత కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అనుభవాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు వృత్తి పరిస్థితులను తెలుసుకున్నారు.విద్యార్థుల బృందానికి మాజీ ఎం.పీ.పీ తర్ర రామకృష్ణ సహకారం అందించగా, స్థానిక చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఉట్ల త్రినాథ స్వామి రాజు పూర్తి స్థాయిలో సహకరించారు. తిలారు చేనేత పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ఇలాంటి అధ్యయన పర్యటనలు ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రోత్సాహం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధి, కళాకారుల సంక్షేమం మరియు సంప్రదాయ చేనేత కార్మికులు కళ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా తిలారు చేనేత ప్రత్యేకతలు దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో పాటు, చేనేత ఉత్పత్తులకు కొత్త మార్కెట్ అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్లస్టర్ 2016-2017 సంవత్సరంలో ఆనాటి రాష్ట్ర చేనేత శాఖ మంత్రి గా పనిచేసిన కింజరాపు అచ్చెన్నాయుడు కృషి తో ట్రైనింగ్ సెంటర్ తీసుకుని రావడం జరిగింది, ఈ రోజు తిలారు గ్రామంలో ఉన్న క్లస్టర్ ను నిఫ్ట్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ) వారు వచ్చి పరిశీలించి వారి నైపుణ్యము కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందనీ మాజీ ఎంపీపీ రామకృష్ణ తో పాటు పలువురు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## విజేతగా నిలిచిన ఎచ్చెర్ల జట్టు

### -ఘనంగా ముగిసిన ఎన్ఇఆర్ ఎలైట్ కప్ టోర్నమెంట్

రణస్థలం, జూన్ 2, ప్రభాతవార్త :



మండలంలోని బంటుపల్లి పంచాయతీలో నడుకుది టిపాలెం ఎన్ ఇ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఆవరణలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రోత్సాహంతో స్కూల్ డైరెక్టర్, యువ నాయకుడు ఎన్.తేజ ఆధ్వర్యంలో ఎనఇఆర్ ప్రీమియర్ లీగ్-ఎ మోదీ కప్ పేరిట క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఎచ్చెర్ల జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. 9 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి లావేరు జట్టుపై ఘన విజయం సాధించిన ఛాంపియన్‌గా నిలిచింది. విజయం సాధించిన ఎచ్చెర్ల జట్టును ఎమ్మెల్యే ఎనఇఆర్ అభినందించి ఎనఇఆర్ ఎలైట్ కప్-2026ను అందజేశారు. యువనాయకుడు ఎన్.తేజ బాబు సమర్థవంతమైన నిర్వహణలో జరిగిన ఈ టోర్నమెంట్ క్రీడా స్ఫూర్తి, ఐక్యత, స్నేహబంధాలకు ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రీడాభిమానులు, తదదితరులు పాల్గొన్నారు.



## అవయవ దానంతో ప్రాణదాతగా మారిన జూనియర్ లైన్‌మెన్

వీరఘట్టం, జూన్ 2, ప్రభాతవార్త :

తాను విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు స్తంభంపై నుండి జారిపడుతూ బ్రెయిన్ డెడ్ అవడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడానికి ముందుకు రావడంతో మంచి మనసున్న ఆ కుటుంబాన్ని యావత్తు ప్రజలు ప్రశంసలతో అభినందిస్తున్నారు. సోమేష్ ఇక మద్య లేరన్న దుఃఖంలో ఉన్న కూడా వారు చేసిన మంచి పనికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. వీరఘట్టం మండలంలోని తెట్టంగి గ్రామంలో జూనియర్ లైన్మెన్‌గా పనిచేస్తున్న సవర సోమేశ్వరరావు (31) గత నెల 31వ తేదీన గ్రామంలో విద్యుత్తు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి కింద పడ్డాడు. అయితే వెను వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది శ్రీకాకుళంలోని కిమ్స్ ఆసుపత్రికి మెరుగైన వైద్య కోసం తరలించారు. అయితే ఆయన చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయినట్లు మంగళవారం వైద్యుల నిర్ధారించారు అయితే అవయవ దానాలు చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని కొందరికి ప్రాణదాతగా మారుతాడని కుటుంబ సభ్యులకు వైద్యులు చెప్పడంతో భార్య ఐశ్వర్య తల్లిదండ్రులు సుందరయ్య సర్వసతమ్మలు పెద్ద మనసుతో అంగీకరించారు. దీంతో అవయవ దానాలకు వైద్యులు ఏర్పాటు చేశారు.

## ఉత్సాహంగా ఎంపీ కప్ క్రికెట్ ఫైనల్స్

### - మ్యాచ్‌ను వీక్షించి, విజేతలకు బహుమతులు అందజేసిన కేంద్ర మంత్రి

శ్రీకాకుళం, జూన్ 2,ప్రభాతవార్త :




బెట్టింగ్ లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి.. క్రీడలను దైనందిన కార్యక్రమంలో భాగంగా చేసుకుంటే.. ఆరోగ్యంతో పాటు అభివృద్ధి వైపు బలమైన అడుగులు వేయ్యొచ్చని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని కార్గిల్ పార్క్ వద్ద ఎర్రన్న క్రీడా ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఎంపి కప్ 2026 బాక్స్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లను రామ్మోహన్ నాయుడు ప్రత్యక్షంగా వీక్షించారు. సిక్కోలు యువత క్రికెట్ ప్రదర్శనకు ముగ్ధులై మంచి ప్రదర్శన కనబరించారని కితాబిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అండర్ 16, ఓపెన్ కేటగిరిలుగా రెండు విభాగాల్లో టోర్నీ జరగగా.. ఇందులో అండర్ 16 విభాగంలో విజేతలుగా పాకెట్ డైనమెట్స్, రన్నరప్ గా సిక్కోలు స్ట్రైకర్స్ నిలిచారు. ఓపెన్ క్యాటగిరి లో విజేతలుగా సిక్కోలు స్టోమ్స్, రన్నరప్ గా నరసన్నపేట నైట్ రైడర్స్ నిలిచారు. విజేతలకు, రన్నరప్ లకు ప్రైజ్ మనీ ట్రోఫీలతో పాటు, టోర్నీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రసంశాపత్రాన్ని, ప్రోత్సాహకాలను రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అందించారు.

## ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత

కోటబొమ్మాళి, జూన్ 2, ప్రభాతవార్త :

దుప్పలపాడుకి చెందిన గురువెల్లి సీతారాం శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. కస్తూరుపాడు సచివాలయంకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్ధనరావు ఆసుపత్రికి వెళ్లి వృద్ధాప్యపు పింఛను అందజేశారు.

CHANGE OF NAME
I, VASIMALLA SHARON LUTHER, W/o of GANTA RUBEN ARUN KUMAR, aged 45 years, residing at G-3, Sri Ranganath Residency, Opp. Navabharat Nagar, Koirala junction, Fareed Peta, ETCHERLA Mandal, Srikakulam District, Andhra Pradesh 532410. Have changed my name from GANTA SHARON LUTHER (Old name) to VASIMALLA SHARON LUTHER (New name). Henceforth I will be called as VASIMALLA SHARON LUTHER (New name) for all purposes.

3-6Pg9.qxd:3-6Pg9.qxd 1/1/02 7:04 AM Page 1



# బిజెపికి అన్నామలై రాజీనామా!

## - నితిన్‌నబీన్‌కు లేఖ అందించిన తమిళనాడు బిజెపి మాజీ చీఫ్

## - హోంమంత్రి అమిత్‌షాతో కూడా భేటీ



**చెన్నై, జూన్ 2:** తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై సొంతంగా రాజకీయ వేదికను ఏర్పాటుచేసుకునేందుకు కసరత్తులు ముమ్మరంచేసారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో కొద్ది రోజులుగా ఆయన అసహనంతో రగిలిపోతున్న అన్నామలై మంగళవారం తన రాజీనామాలేఖను ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు నితిన్‌నబీన్‌ను కలిసి అందచేసారు. అనంతరం హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయి సుదీర్ఘచర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో పార్టీలో తనకు అవకాశంగానీ, భవిష్యత్తుగానీ లేదని, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో సమావేశం అనంతరం రాజీనామా చేసే అవకాశం ఉందని అన్నామలై పేర్కొన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు గెలిచిన విషయం తెలిసిందే. ఆసక్తికరమైన విషయం ఏంటంటే విమానాశ్రయానికి ఆయన వచ్చిన వాహనంపై బీజేపీ జెండా లేదు. జూన్ 4న అన్నామలై పుట్టినరోజు కావడంతో కోయంబత్తూరు, మదురై నగరాల్లో ప్రధాన రహదారులు, వీధుల్లో అన్నామలై 2.0 అవతార్ మా నాయకుడు, రండి మమ్మల్ని నడిపించండి వంటి నినాదాలతో కూడిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. అన్నామలైకు బీజేపీ రాజ్యసభ సీటును ఆఫర్ చేసినా ఆయన తిరస్కరించినట్లు తెలిసింది. తన భవిష్యత్తుపై చర్చించేందుకు ఢిల్లీ వెళ్తున్న అన్నామలై తనకు సమయం కేటాయించాల్సిందిగా అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కోరారు. ఈ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా మాజీ ఐపీఎస్ కలిసి తన రాజీనామా నిర్ణయాలను వివరించారు. తొలుత ఓ ఉద్యమాన్ని ప్రారంభించి, తర్వాత దానిని రాజకీయ వేదికగా మార్చాలనే ఉద్దేశంలో అన్నామలై ఉన్నట్టు తెలుస్తోంది. ఒకే రకమైన భావాలు గల వ్యక్తులను ఒకచోటకు చేర్చి, బలమైన స్వచ్ఛంద కార్యకర్తల నెట్‌వర్క్‌ను నిర్మించడమే దీని ఉద్దేశమని పలు వర్గాలు చెబుతున్నాయి. ఈ కొత్త ఉద్యమం విభిన్న వృత్తులు, సామాజిక నేపథ్యాల నుంచి స్వచ్ఛంద కార్యకర్తలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుందని భావిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ప్రేరణ పొందిన అన్నామలై 2020లో ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి, బీజేపీలో చేరారు. ఆ పార్టీలో చేరిన వెంటనే తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఏడాది ఎల్. మురుగన్ కేంద్ర ప్రభుత్వంలోకి వెళ్లడంతో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ద్రావిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న తమిళనాడులో అన్నామలై బీజేపీ ప్రాబల్యాన్ని గణనీయంగా పెంచారు. ఉధృతమైన ప్రచారాలు, విస్తృతమైన క్షేత్రస్థాయి పర్యటనలు, సోషల్ మీడియా ద్వారా ఆయన పార్టీ సంస్థాగత విస్తరణకు సహాయపడటంతో పాటు, వ్యక్తిగతంగా అనుచర వర్గాన్ని కూడా నిర్మించుకున్నారు. కొన్నేళ్లుగా బీజేపీకి ఆదరణ పెరుగుతుండటంతో తమిళనాడు ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయాలని అన్నామలై భావించారు. బీజేపీ నాయకత్వం అన్నాడీఎంకేతో మళ్లీ పొత్తు పెట్టుకుంది. అధికార డీఎంకేకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఓట్లు చీలిపోకుండా వ్యూహాత్మక నిర్ణయంగా ఈ చర్యను చాలామంది భావించారు. చివరకు బీజేపీ నాయకత్వ మార్పుపై ఎడప్పాడి పళనిసామి పట్టుబట్టడంతో అన్నామలైను అధిష్ఠానం అధ్యక్ష పదవి నుంచి తొలగించింది. తర్వాత ఎన్నికల్లోనూ ఆయనకు పోటీచేసే అవకాశం కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలతో తీవ్రంగా కలతచెందిన అన్నామలై బీజేపీని వీడాలని నిర్ణయించుకున్నారు. అయితే పార్టీ హైకమాండ్ చర్చిస్తుందని, హోంమంత్రి అమిత్‌షాతో కూడా చర్చించిన తర్వాత రాజీనామాపై నిర్ణయం ప్రకటిస్తామని, అప్పటివరకూ ఢిల్లీలోనే ఉండాలని పార్టీ చీఫ్ నితిన్ నబీన్ అన్నామలైకు స్పష్టంచేసినట్లు సమాచారం. ఇప్పటివరకూ పరిణామాలుచూస్తే పార్టీచీఫ్ నితిన్‌నబీన్, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి బిఎల్‌సంతోష్‌లతో అన్నామలై విస్తృతచర్చలుజరిపినట్లు తేలింది.

# రెండోసారి కేబినెట్ విస్తరణకు సిద్ధమవుతున్న అసోం సిఎం



**గువాహతి, జూన్ 2:** అస్సాంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోపే తన మంత్రివర్గాన్ని విస్తరించేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని నేరుగా ఆయనే వెల్లడించారు. ముఖ్యంగా ఈనెల 5వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి విస్తరణ జరగనుందని అధికారికంగా ప్రకటించారు. ఎనిమిది నుచి తొమ్మిది మందికి సీఎం శర్మ క్యాబినేట్‌లో చోటు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ విస్తరణలో కొత్తగా ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు కేబినెట్ మంత్రులుగా అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. ఈసారి శర్మ కేబినెట్‌లో పలు కొత్త ముఖాలు కొలువుదీరనున్నాట్లు సమాచారం. ముఖ్యంగా బరాక్ వ్యాలీ ప్రాంతం నుంచి కొత్త నాయకులకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. అలాగే ఎగువ అస్సాం ప్రాంతం నుంచి కూడా ఇద్దరు లేదా ముగ్గురు కొత్తవారిని చేర్చుకోనున్నారు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూనే యువ నాయకత్వానికి, కొత్త ముఖాలకు సమతూకం పాటించేలా సీఎం శర్మ కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. బీజేపీతో పాటు దాని మిత్రపక్షాలైన అస్సాం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) నేతలకు కూడా ఈ విస్తరణలో తగిన ప్రాధాన్యత లభించనుంది. ఏప్రిల్ 9వ తేదీన జరిగిన అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) మూడోసారి వరుసగా అధికారాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 126 స్థానాలకు గాను ఎన్డీయే కూటమి ఏకంగా 102 సీట్లు గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. ఇందులో బీజేపీయే ఒంటరిగానే 82 స్థానాలు సాధించగా మిత్రపక్షాలైన ఏజీపీ 10, బీపీఎఫ్ 10 స్థానాల్లో విజయం సాధించాయి. అనంతరం మే 12న ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు మాత్రమే కేబినెట్‌లో ఉన్నారు. అందులో రామేశ్వర్ తేలి (ట్రాన్స్‌ఫార్మేషన్ అండ్ డెవలప్‌మెంట్), అతుల్ బోరా (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి), చరణ్ బోరో (రవాణా శాఖ), అజంతా నియోగ్ (మహిళా, శిశు సంక్షేమ శాఖ) బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అస్సాం క్యాబినెట్ గరిష్టంగా 18 నుంచి 19 మంది వరకు మంత్రులు ఉండే అవకాశం ఉందని.. పార్టీ అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం గతంలోనే స్పష్టం చేశారు.



# నేను లేకుంటే జైల్లో ఉండేవాడివి.. పిచ్చిపట్టిందా?

## నెతన్యాహును హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 2:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరి మధ్య నిన్న జరిగిన ఫోన్ సంభాషణ తీవ్ర వాదోపవాదాలకు దారితీసింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపడుతున్న సైనిక చర్యలు ఇరాన్‌తో అమెరికా జరుపుతున్న కీలక చర్చలకు ఆటంకం కలిగిస్తున్నాయని ట్రంప్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో నెతన్యాహుపై ట్రంప్ అత్యంత కఠినమైన, ఘాటైన పదజాలం ఉపయోగించారని అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ సంభాషణ ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉన్న ఉద్రిక్తతలను మరోసారి బయట పెట్టింది. నెతన్యాహుపై తన అసహనాన్ని ట్రంప్ దాచుకోలేక పోయారు. నీకు పిచ్చి పట్టిందా నేను లేకపోతే నువ్వు జైల్లో ఉండేవాడివి. నేను నిన్ను కాపాడుతున్నా. ఇప్పుడు నీ వల్ల ఇజ్రాయెల్‌ను కూడా అందరూ ద్వేషిస్తున్నారని ట్రంప్ అన్నట్టు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. "అసలు ఏం చేస్తున్నావ్ నువ్వు అంటూ నెతన్యాహుపై ట్రంప్ గట్టిగా అరిచినట్టు ఆయన చెప్పారు. నేను గనుక మద్దతుగా నిలబడకపోతే నీ అవినీతి కేసుల విచారణలో ఎప్పుడో జైలు ఊచలు లెక్కబెడుతూ ఉండేవాడివి. నేనే నిన్ను ప్రతిసారీ కాపాడుకుంటూ వస్తున్నాను. నీ అనాలోచిత చర్యల వల్ల ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అందరూ నిన్ను, ఇజ్రాయెల్‌ను ద్వేషిస్తున్నారంటూ ట్రంప్ తీవ్ర పద జాలంతో హెచ్చరించినట్లు యాక్సియోస్ కథనం పేర్కొంది. ముఖ్యంగా లెబనాన్ రాజధాని బీరుట్‌ను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ చేస్తున్న హెచ్చరికలు, భవనాలను కూల్చివేసే వ్యూహాలపై ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే ఒక్క హెజ్‌బొల్లా కమాండర్‌ను హతమార్చడం కోసం పెద్ద ఎత్తున భవనాలను కూల్చేస్తూ, అమాయక లెబనాన్ పౌరుల ప్రాణాలను బలితీసుకోవడం సరికాదని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ దాడుల వల్ల ప్రపంచ దేశాల ముందు ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోతుందని హెచ్చరిస్తూ బీరుట్‌పై దాడుల ప్రణాళికకు బ్రేకులు వేశారు. ఇజ్రాయెల్ చర్యలు ఆ దేశాన్ని అంతర్జాతీయంగా ఏకాకిని చేస్తాయని, దౌత్యపరమైన ప్రయత్నాలను దెబ్బతీస్తాయని ట్రంప్ ఈ సందర్భంగా హెచ్చరించినట్లు సమాచారం. లెబనాన్‌లోని హెజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేయడం, ముఖ్యంగా బీరూట్ శివార్లలోకి సైనిక చర్యలు విస్తరించేందుకు సిద్ధమవ్వడంతో ఈ వివాదం ముదిరింది. ఇజ్రాయెల్ చర్యలను కారణంగా చూపుతూ అమెరికాతో పరోక్ష చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌తో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గించాలని ట్రంప్ నెతన్యాహు చర్యలను తన ప్రయత్నాలకు గండికొట్టేవిగా పరిగణించి ఆగ్రహం వెల్లగక్కారు.

# ఎమ్మెల్యేల సంతకాల ఫోర్జరీ కేసులో అభిషేక్‌కు బిగుస్తున్న ఉచ్చు



**కోల్‌కత్తా,జూన్ 2:** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన సంతకాల ఫోర్జరీ ఆరోపణల కేసు దర్యాప్తు ముమ్మరం అయింది. ఈ కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకు 13 మంది ఎమ్మెల్యేల వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ వ్యవహారంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ సభ్యుడు అభిషేక్ బెనర్జీ ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు. ఆయనకు సీఐడీ తాజాగా నోటీసులు జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కేసు పశ్చిమ బెంగాల్ శాసనసభకు సమర్పించిన ఒక తీర్మానంలో జరిగిన అవకతవకల ఆరోపణల నుండి మొదలైంది. ప్రతిపక్ష నాయకుడిగా శోభందేబ్ ఛటోపాధ్యాయ్, ఉప ప్రతిపక్ష నాయకులుగా అసిమా పాత్రా, నయనా బంద్యోపాధ్యాయ్, చీఫ్ విప్‌గా ఫిర్హాద్ హాకీమ్‌లను నియమించేందుకు సంబంధించిన తీర్మానం ఇది. దీనిపై మే 6న నిర్వహించిన సమావేశంలో తాము సంతకాలు చేయలేదని ముగ్గురు శాసనసభ్యులు స్పష్టం చేసినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. ఆ సంతకాలు తమవి కావని స్పష్టం చేశారని పేర్కొన్నారు. మే 9న తృణమూల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో పార్టీ ఆఫీస్ బేరర్ల నియామకాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నట్లు అభిషేక్ బెనర్జీ శాసనసభ స్పీకర్‌కు తెలియజేశారు. తదనంతరం 18న శాసనసభ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీకి ఓ లేఖ రాశారు. శాసన సభాపక్ష సమావేశం మినిట్స్, అందులో చేసిన తీర్మానాలు, హాజరైన ఎమ్మెల్యేల సంతకాలను సమర్పించాల్సిందిగా కోరారు. దీంతో మే 20న అభిషేక్ బెనర్జీ మినిట్స్ ను అందజేశారు. మే 6న నిర్వహించిన సమావేశానికి 70 మంది ఎమ్మెల్యేలు హాజరైనట్లు పేర్కొన్నారు. వారి సంతకాల జాబితా కూడా ఇందులో ఉంది. 27న ఇద్దరు ఎమ్మెల్యేలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

## మమత ధర్నాకు ఐదుగురు ఎమ్మెల్యేలు హాజరు! - టిఎంసిలో ముదురుతున్న అంతర్గత సంక్షోభం

**న్యూఢిల్లీ, జూన్ 2:** తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా భారీ ధర్నాలో పాల్గొన్నారు. మేనల్లుడు, డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి తర్వాత ఆమె బీజేపీకి వ్యతిరేకంగా ధర్నా చేశారు. బీజేపీని అధికారం నుంచి తొలగించే వరకు చావనని దీదీ అన్నారు. అయితే, కోల్‌కతాలో జరిగిన ఈ ధర్నాకు టీఎంసీ ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఇంత పెద్ద కార్యక్రమానికి మొత్తం 80 మంది ఎమ్మెల్యేలలో కేవలం 5 మంది మాత్రమే హాజరుకావడం మమతను షాక్‌కు గురిచేసింది. సీనియర్ శాసనసభ్యులు చంద్రమా భట్టాచార్య, శోభన్‌దేబ్ చటోపాధ్యాయ, నయన బంద్యోపాధ్యాయ, మదన్ మిత్రా, అశోక్ దేబ్, అషిమా పాత్రలతో సహా కేవలం ఆరుగురు ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు. టీఎంసీ ఎంపీలు దోలా సేన్, కళ్యాణ్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్ కూడా పాల్గొన్నారు. మొత్తం 29 మంది ఎంపీలకు గానూ కేవలం ముగ్గురు మాత్రమే వచ్చారు. అభిషేక్ బెనర్జీ దాడి తర్వాత, మమత తన ఇంట్లో ఎమ్మెల్యేల సమావేశానికి పిలుపునిస్తే 80 మంది ఎమ్మెల్యేలకు గానూ కేవలం 20 మంది వచ్చారు. ఇప్పుడు ఆ సంఖ్య 5కే పరిమితమైంది. తృణమూల్ కాంగ్రెస్‌లో సంక్షోభం తీవ్రమవుతుందని తెలుస్తోంది. రిటబ్రత బెనర్జీ నేతృత్వంలో ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుత"న్నాడని ఆయనను మమతా బెనర్జీ బహిష్కరించారు. చాలా మంది ఎమ్మెల్యేలు రిటబ్రతతో టచ్‌లో ఉన్నారు. వీరంతా మమతా బెనర్జీ నుంచి పార్టీని చేజిక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం.



# నెహ్రూను దాటి మోడీ ముందుకు!

## 9వ తేదీకి ప్రధానిగా 4,398 రోజులు పూర్తి

**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రధాని మోడీ మరో అరుదైన రికార్డు నమోదుచేస్తున్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రికార్డ్‌ను సొంతం చేసుకోబోతున్నారు. మరో ఏడు రోజుల్లో దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మీద నెలకొన్న రికార్డును ప్రధాని బ్రేక్‌చేయనున్నారు. వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగిన నెహ్రూ రికార్డ్‌ను మోడీ అధిగమించనున్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏకధాటిగా 4397 రోజుల పాటు అనగా 12 సంవత్సరాల 14 రోజుల పాటు ప్రధానిగా పని చేశారు. ఇప్పుడు ఆ రికార్డ్‌ను ప్రధాని మోడీ ఈనెల 9న అధిగమించనున్నారు. ఈనెల తొమ్మిదో తేదీనాటికి 4,398 రోజుల పాటు వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోడీ సొంతం చేసుకోబోతున్నారు. జూన్ 9న మూడవ పర్యాయం రెండేళ్లు పూర్తికానున్నాయి. ఈ చారిత్రాత్మక ఘనత సాధించినందుకు ప్రధాని మోడీని అభినందిస్తూ ఈనెల 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా ఒక తీర్మానాన్ని ఆమోదించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఇతర మిత్రపక్షాల నాయకులు ఈ తీర్మానానికి మద్దతు తెలపనున్నారు. ప్రధానమంత్రిగా గడిచిన పన్నెండేళ్లలో సాధించిన విజయాలను ఈ తీర్మానం ప్రముఖంగా హైలెట్ చేయనుంది. భారతదేశ తొలి ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూ 1952 మే 13న తొలిసారిగా ఎన్నికైన ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆనాటి నుంచి ప్రధానమంత్రిగా వరుసగా 4,397 రోజులు అంటే 12 సంవత్సరాల 14 రోజులు పనిచేశారు. వాస్తవానికి నెహ్రూ 1947 ఆగస్టు 15న ప్రధానమంత్రి అయినప్పటికీ తొలి లోక్‌సభ ఎన్నికల వరకు ప్రధానిగా కాకుండా మధ్యంతర ప్రభుత్వానికి అధిపతిగా పని చేశారు. 1964 మే 27న మరణించే వరకు ప్రధానమంత్రిగా కొనసాగారు. ఈ పూర్తి పదవీ కాలాన్ని కలిపితే 6,130 రోజులవుతాయి. కానీ ఇందులో మధ్యంతర ప్రభుత్వానికి పని చేసిన 1,733 రోజులు ఉన్నాయి. ఈ మొత్తం కలిపితే 6,130 రోజులవుతాయి. కానీ అధికారికంగా ప్రధానిగా ఎన్నికైన తర్వాత మాత్రం 4,397 రోజులలే. అంటే 12 సంవత్సరాల 14 రోజులు పనిచేశారు. ఇక ప్రధాని మోడీ పేరిట అనేక రికార్డ్‌లు ఉన్నాయి. అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పని చేసిన తొలి కాంగ్రెసేతర వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఇక వాజ్‌పేయ్ పేరిట ఉన్న 2,272 రోజుల రికార్డ్‌ను అధిగమించారు. వరుసగా మూడు ఎన్నికల్లో గెలిచిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా మోడీనే కావడం విశేషం. ఇప్పుడు 2014లో ప్రధానిగా ఎన్నికైన దగ్గర నుంచి ఏకధాటిగా పని చేసిన రికార్డ్‌ను ఇప్పుడు సొంతం చేసుకోబోతున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అప్పటి నుంచి నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా పని చేస్తున్నారు. 2001 అక్టోబర్ 7 నుంచి 2014 మే 22 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేశారు. అనంతరం 2014 మే 26 నుంచి ఇప్పటి వరకు ప్రధానమంత్రిగా పని చేస్తున్నారు. ఈ విధంగా మోడీ ఎన్నికైన ప్రభుత్వాలకు అధినేతగా మొత్తం తొమ్మిదివేల రోజులు పూర్తి చేశారు. దేశ చరిత్రలో ఇలాంటి రికార్డ్ ఎవరికీ లేనిరికార్డు ప్రస్తుతం మోడీకి మాత్రమే సొంతం.

# కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలూ అర్హులే!

**- సర్వోన్నత న్యాయస్థానం విస్పష్ట తీర్పు**

**- అలహాబాద్ హైకోర్టు అభిప్రాయాన్ని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, జూన్ 2:** కారుణ్య నియామకాలకు సంబంధించిన ప్రధానంగా తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్న వివాహిత కుమార్తెలకు సుప్రీం కోర్టు భారీ ఊరట నిచ్చే తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ స్థానంలో ఇచ్చే కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని స్పష్టం చేసింది. కేవలం పెళ్లి అయిందనే కారణంతో మహిళల హక్కులను కాలరాయలేరని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. కారుణ్య నియామకం విషయంలో 'కుటుంబం' అనే నిర్వచనంలోకి వివాహిత కుమార్తెలు రారని పేర్కొన్న అలహాబాద్ హైకోర్టు తీర్పులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం, అర్హత ఉన్న కుమార్తెకు సంక్షేమ పథకాన్ని నిరాకరించడానికి వైవాహిక స్థితి సరైన కారణంగా నిలవదని పేర్కొన్న బాంబే హైకోర్టు, కర్ణాటక హైకోర్టుల తీర్పులతో తాము ఏకీభవిస్తున్నామని పేర్కొంది. వివాహిత కుమారులకు ఎలాంటి అసమర్థత లేనప్పుడు, వివాహిత కుమార్తెల కారుణ్య నియామకాల క్లెయిమ్‌లను తిరస్కరించవచ్చా అనే విషయంపై అలహాబాద్ హైకోర్టు సింగిల్ జడ్జి సుప్రీంకోర్టును ప్రస్తావించడంతో ఈ కేసు తలెత్తింది. ఈ కేసులో, పిటిషనర్ అయిన ఒక వివాహిత కుమార్తె, కారుణ్య ప్రాతిపదికన ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్‌గా లైసెన్స్ కోసం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు.

## సంక్షిప్తంగా..

### కేరళం డిప్యూటీ స్పీకర్‌గా షానిమోల్ ఉస్మాన్



**తిరువనంతపురం, జూన్ 2:** కేరళ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌గా కాంగ్రెస్ నేత షానిమోల్ ఉస్మాన్ ఎన్నికయ్యారు. ఎల్డీఎఫ్ అభ్యర్థి మొహమ్మద్ ముషిన్‌పై ఆమె గెలుపొందారు. షానిమోల్‌కు 99 ఓట్లు పోలయ్యాయి. ముషిన్‌కు 34 ఓట్లు పడ్డాయి. ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. స్పీకర్ తిరువంచూర్ రాధాకష్ణణ్ ఓటింగ్‌లో పాల్గొన్నలేదు. కేరళ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఎన్నికైన నాలుగవ మహిళగా ఆమె రికార్డు నెలకొల్పారు. కేఓ అయేషా బాయ్, నఫీసాత్ బీవీ, భార్గవి థంకప్పన్ గతంలో డిప్యూటీ స్పీకర్లుగా చేశారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే.

### ఐయోవాలో కాల్పులు- ఒకే కుటుంబంలో ఏడుగురు మృతి

ఐయోవా, జూన్ 2: అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఐయోవాలోని మస్కటిన్ టౌన్ తూపాకీ తూటాలతో రక్తమోడింది. ఈ కాల్పుల ఘటనలో ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. వారితోపాటు కాల్పులకు పాల్పడిన వ్యక్తి కూడా మరణించాడు. తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా ఈ కాల్పులు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఘటనపై మస్కటిన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటన చేసింది.

అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది.

### వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, జూన్ 2:** వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ఈనెల 3 నుండి 7 వరకు భారతదేశంలో పర్యటించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. భారత్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బిగ్ క్యాట్స్ అలయన్స్ సదస్సులో పాల్గొనాల్సి ఉంది. ఈ సదస్సు వాయిదాపడింది. రోడ్రిగ్జ్‌తో పాటు పలువురు మంత్రులతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఈ పర్యటనలో భాగం కానుంది. ఆమెతో పాటు విదేశాంగ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సమాచార, రవాణా శాఖల మంత్రులతో సహా పలువురు మంత్రులు కూడా ఉంటారని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ చెప్పారు. రోడ్రిగ్జ్‌కు భారత్‌తో చాలా ఏళ్లుగా సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

### 33 యేళ్ల హత్యాయత్నం కేసులో 84 యేళ్ల వ్యక్తికి శిక్ష

**పాట్నా, జూన్ 2:** భారత న్యాయవ్యవస్థ లో ఉన్న జాప్యానికి ఈకేసు ఒక ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుంది. బీహార్ లో 33 ఏళ్ల క్రితం నమోదైన ఓ హత్యాయత్నం కేసులో 84 ఏళ్ల వృద్ధుడిని స్థానిక కోర్టు దోషిగా తేల్చింది. ఈ సుదీర్ఘ విచారణ, తీర్పు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. 1992 నవంబర్ 10న బీహార్ లోని వైశాలి జిల్లా రాఘవ్‌పూర్ గ్రామంలో దీప్ రాయ్ అనే వ్యక్తి, అతని అనుచరులు కలిసి అదాలత్ రాయ్ అనే వ్యక్తి ఇంటి ముందు పగిలిన గాజు ముక్కలు పడేశారు. దీనిపై అదాలత్ రాయ్, ఆయన భార్య ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ క్రమంలో ఆయుధాలు, తుపాకులతో పరస్పరం దాడులు చేసుకున్నారు. దాంతో దీప్‌రాయ్, అతని నలుగురు అనుచరులపై అదాలత్ రాయ్ హత్యాయత్నం కేసు పెట్టారు. ఈ కేసులో 1993 మార్చిలో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేయగా 1999లో అభియోగాలు నమోదు చేశారు.

### నీట్ పేపర్ లీక్.. నిందితుడి నివాసంపై బుల్డోజర్!

**న్యూఢిల్లీ, జూన్ 2:** నీట్,యూజీ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పివి కులకర్ణి నివాసంపై మహారాష్ట్ర మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. బీడ్ జిల్లాలోని ఆయన ఇంటిని నిబంధనలకు అతిక్రమించి నిర్మిస్తున్నట్లు గుర్తించిన అధికారులు దాని తొలగింపునకు నోటీసులు జారీ చేశారు. అనంతరం బుల్డోజర్‌తో నిర్మాణంలో ఉన్న అక్రమ భాగాలను తొలగించే పనిలో పడ్డారు. పివి కులకర్ణి బీడ్‌లోని షాహునగర్‌లో గతంలో తన పూర్వీకులు ఉన్న ఇంటిస్థలంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఇటీవల పేపర్‌లీక్ వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో ఆ కట్టడంపై స్థానిక మునిసిపల్ అధికారులు దృష్టి సారించారు. సర్వే నిర్వహించగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేశారు. మే 3న జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు ఆరోపణలు రావడంతో సమీక్షించిన ఎన్‌టిఏ మే 12న పరీక్షను రద్దు చేస్తున్నట్లు చెప్పారు.

# అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 30 మంది ట్రక్కు డ్రైవర్ల అరెస్టు!

**వాషింగ్టన్,జూన్ 2:** అగ్రరాజ్యం అమెరికాలో అక్రమ వలసదారులపై ట్రంప్ యంత్రాంగం నిఘాను తీవ్రం చేసింది. నిబంధనలను ఉల్లంఘించి చట్టవిరుద్ధంగా దేశంలో నివాసం ఉంటున్న వారిని ఏరివేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే అమెరికాలో కమర్షియల్ ట్రక్కులు నడుపుతూ జీవనం సాగిస్తున్న 30 మంది భారతీయులను యూఎస్ సరిహద్దు రక్షణ విభాగాలు అరెస్ట్ చేశాయి. చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్నందుకు గానూ వీరిని త్వరలోనే అమెరికా నుంచి స్వదేశానికి పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ భారీ అరెస్టులకు సంబంధించిన వివరాలను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఒక అధికారిక ప్రకటన ద్వారా బహిర్గతం చేసింది. అమెరికా రహదారులపై వాణిజ్య అవసరాల కోసం తిరిగే పెద్ద పెద్ద సెమీ ట్రక్కులను నడుపుతూ దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న వారిని టార్గెట్ చేస్తూ యూఎస్ బోర్డర్ పెట్రోల్ విభాగం ఒక ప్రత్యేక నిఘా చర్యను చేపట్టింది. అందులో భాగంగానే గత నెలలో ఆరిజోనా రాష్ట్రంలోని యూమా సెక్టార్‌కు చెందిన సరిహద్దు రక్షణ ఏజెంట్లు ఆపరేషన్ చెక్‌మేట్ పేరుతో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా అమెరికా వ్యాప్తంగా చట్టవిరుద్ధంగా సంచరిస్తున్న మొత్తం 52 మందిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని లోతుగా విచారించగా అందులో 36 మంది సెమీ ట్రక్కులను నడిపే ప్రొఫెషనల్ డ్రైవర్లుగా తేలింది. ఈ 36 మంది డ్రైవర్లలో అత్యధికంగా 30 మంది భారత దేశానికి చెందినవారే కావడం గమనార్హం. కాగా మిగిలిన ఆరుగురు డ్రైవర్లు మెక్సికో, ఎల్ సాల్వడార్, రష్యా దేశాలకు చెందిన వలసదారులుగా అధికారులు గుర్తించారు. లైసెన్సులు ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో చాలా మంది వద్ద అమెరికాలోని కాలిఫోర్నియా, న్యూయార్క్, వాషింగ్టన్, వర్జీనియా వంటి వివిధ రాష్ట్రాల నుంచి పొందిన కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉన్నాయి.

కొంతమంది వద్ద కనీసం ఎలాంటి లైసెన్సులు కూడా లేవని దర్యాప్తులో తేలింది. డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉన్నప్పటికీ వారు దేశంలో నివసించడానికి అవసరమైన లీగల్ వీసా లేదా ఇమ్మిగ్రేషన్ పత్రాలు లేకపోవడంతో వారందరినీ అక్రమ వలసదారులుగానే పరిగణించారు. ప్రస్తుతం వీరందరిపై అమెరికా ఫెడరల్ చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ ముగిసిన వెంటనే ఈ 30 మంది భారతీయ డ్రైవర్లను దేశం నుంచి వెలివేయనున్నారు.



# ఉక్రెయిన్ రాజధానిపై రష్యా భీకర దాడులు

**కీవ్,జూన్ 2:** మిస్సైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రాత్రివేళల్లో రష్యా భీకర దాడులు చేసింది. కీవ్‌తో పాటు మరిన్ని నగరాలపై దాడులు జరిగాయి. ఆ దాడుల్లో సుమారు 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. బిల్డింగ్ శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సుమారు 29 మంది గాయపడినట్లు సమాచారం ఉంది. కీవ్‌లో రెసిడెన్షియల్ బిల్డింగ్‌లు డ్యామేజ్ అయ్యాయి. కొన్ని పాక్షికంగా కూలిపోయాయి. దీంతో ఆ శిథిలాల్లో స్థానికులు చిక్కుకున్నారు. కీవ్‌లో అనేక జిల్లాలో ఆ దాడులు ప్రభావం చూపినట్లు సైనిక అధికారి తైముర్ తాచెంకో తెలిపారు. డిప్రోలో అయిదుగురు మృతి చెందారు. అక్కడ 25 మంది గాయ పడ్డారు. కీవ్‌లో నలుగురు మృతిచెందారు. 51 మంది గాయపడ్డారు. రెండు బహుళ అంతస్థుల భవనాలు దెబ్బతిన్నాయని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కోవ్ తెలిపారు. తెల్లవారుజాము వరకు కీవ్‌పై రష్యా దాడులు కొనసాగించింది.

### చీలిక దిశగా మమత పార్టీ.. బెంగాల్ మంత్రి తపస్‌రాయ్!

**కోల్‌కతా, జూన్2:** తృణమూల్ కాంగ్రెస్ రెండుగా చీలడానికి సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ మంత్రి తపస్ రాయ్ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కనిపించిన పరిస్థితులే ఇక్కడా రానున్నాయన్నారు. ఆ రాష్ట్రంలో శివసేన పార్టీ రెండు ముక్కలైన సంగతి తెలిసిందే. పార్టీ గుర్తు విషయంలోనూ వివాదం నడిచింది. దానిని ఉద్దేశించే మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం లేనివారికి టిఎంసి చోటు కల్పించిందని అందుకే ఇప్పుడు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తి బయటపడుతోందన్నారు.

## కుదిరిన ఒప్పందం-సమ్మె విరమణ-విధుల్లోకి కార్మికులు



**గరివిడి, జూన్ 2, ప్రభాత వార్త:**

కొండ పాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ కార్మికులు సమ్మెకు తెరపడింది. అధికారులు, టిడిపి నాయకులు, కార్మికులు మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో పంచాయతీ నీటి సరఫరా విభాగం, దాని అనుబంధ కార్మికులు సమ్మె విరమించారు. మంగళవారం మధ్యాహ్నం నుండి విధులకు హాజరయ్యారు. రెండు నెలలు జీతం రెండు రోజుల్లో చెల్లించేందుకు, భూముల రిజిస్ట్రేషన్ లతో పంచాయతీ ఖాతాలో జమ కావాల్సిన 30 లక్షల పైకం జమ అయిన తరువాత మరో ఐదు నెలల వేతనాలు చెల్లించేందుకు అధికారులు అంగీకరించిన నేపథ్యంలో సమ్మె విరమణకు కార్మికులు సమ్మతించారు. 14 నెలలు గా వేతనాలు అందని స్థితిలో సమ్మెకు ఉపక్రమించిన శ్రమ జీవులు కి జీతాలు అందించేందుకు అధికారులు ముందుకు రావడంతో కార్మికుల కళ్ళల్లో ఆనందం తొంగిచూసింది. జెడ్పి సీఈఓ ఈ.నాగలక్ష్మి సమక్షంలో జరిగిన చర్చల్లో గరివిడి మండల, పట్టణ దేశం నాయకులు జోక్యం కూడా తోడవడంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలుస్తోంది. చర్చల్లో గరివిడి మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, టిడిపి నాయకులు తూట శ్రీను, శీరపు శ్రీను,దుక్క రామకృష్ణ,సూరప్పడు ఇతర దేశీయులు, కొండ పాలెం పంచాయతీ ప్రత్యేక అధికారి ,గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవిబి సుబ్రహ్మణ్యం, డెప్యూటీ ఎంపిడిఓ (పంచాయతీ రాజ్,(గ్రామీణాభివృద్ధి) ఎల్.పుష్పాంజలి, కొండ పాలెం పంచాయతీ కార్యనిర్వహణాధికారి గుల్లిపల్లి వేణుగోపాల రావు ,కార్మికులు గోపి, కెల్ల రమణ,తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు కూడా సమస్య పరిష్కారానికి పర్యవేక్షణ నిర్వహించారు.

## మహిళల భద్రతకు పోలీసుల పూర్తి సహకారం



**రామభద్రపురం, జూన్ 2,ప్రభాత వార్త :**

మహిళలకు ఏ చిన్న అపాయం తలెత్తిన పోలీసులను సంప్రదిస్తే పూర్తి సహకారం అందిస్తామని ఎస్సై జ్ఞాన ప్రసాద్ అన్నారు. మండలంలోనిఇట్లా మామిడిపల్లి గ్రామంలో గల చెరువు వద్ద ఉపాధి పనులు చేస్తున్న పెద్ద మొత్తంలో గల మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి మహిళల భద్రత మరియు వివిధ అంశాలపై ఎస్సై జ్ఞాన ప్రసాద్అవగాహన కల్పించారు. మహిళల రక్షణపై పోలీస్ సేవలు,డయల్ 100/112 మరియు ఉమెన్ హెల్ప్ లైన్ 181 సేవలురహదారి భద్రత, ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలు,సంకల్పం 2.0 అవగాహణ,గంజాయి రవాణా, దుర్వినియోగ నివారణ,సైబర్ నేరాలు 'శక్తి' యాప్ నమోదు పిల్లలపై బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీస్ నిఘ వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## అక్రమంగా తరలిస్తున్న 6 పశువులు స్వాధీనం .. గోశాలకు తరలింపు



**రామభద్రపురం, జూన్ 2 ప్రభాత వార్త:**

జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అక్రమ పశువుల రవాణా తనిఖీలో భాగంగా రామభద్రపురంలో అక్రమంగా తరలిస్తున్న 6 పశువుల స్వాధీనం గోశాలకు తరలింపురామభద్రపురం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఆరు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈరోజు ఉదయం 07:30 గంటల ప్రాంతంలో కొండకెంగువ గ్రామం వెళ్లే మార్గంలోని చీమలమెట్ట వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో బొలెరో వాహనం (ఇూా3ఠ6076)లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 6 పశువులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.పెదమనపురం గ్రామానికి చెందిన డ్రైవర్ మార్పిన లక్ష్మణ ఈ పశువులను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువుల రక్షణార్థం వాటిని భద్రత కొరకు గోశాలకు తరలించారు. రామభద్రపురం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 44/2026 కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

## స్మార్ట్ కిచెన్ల పథకం ప్రతిపాదనను ప్రభుత్వం రద్దుచేయాలి

**సాలూరు, జూన్ 2, ప్రభాతవార్త :**



ఏపి సర్కార్ నూతన పథకం స్మార్ట్ కిచన్ల ప్రతిపాదన రద్దు చేయాలని అలాగే భోజన కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం భోజన కార్మిక సంఘం నిరసన చేపట్టి డిమాండ్ చేసింది.అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎన్.వై.నాయుడు మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తారనే ఆశతో కార్మిక వర్గం ఎదురుచూస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇప్పుడు మరింత నిరాశ మిగిల్చేలా స్మార్ట్ కిచెన్ల పేరుతో పథకాన్ని తప్పుదోవ పట్టించే విధంగా సర్కార్ నిర్ణయం ఉందని స్పష్టం చేసారు. అలాగే దీనిపై ఈ నెల 8న కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపేందుకు భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సంఘం నాయకులు రేవతి,లక్ష్మి,సుశీల, సుబ్బు,తౌడమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలి

**దత్తిరాజేరు , జూన్ 2, ప్రభాత వార్త :**

కిషోర్ బాలురు బాలికలు సెల్ఫోన్ వాడకం తగ్గించాలని అంగన్వాడి సూపర్వైజర్ ఇందిరా భవాని తెలిపారు సోమవారం టీ బూర్జు వలస అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ఫోన్ ఎక్కువగా వాడడం వల్ల యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని అత్యవసర సమయంలో తప్ప సెల్ఫోన్ వాడుకూడదని అవగాహన కల్పించారు యువత చదువులో పోటీ పడినప్పుడే సమాజంలో వారికి మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. బాలికలు మంచి బుద్ధులు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

**నెల్లిమర్ల, జూన్ 2, ప్రభాతవార్త :**




రైతు ఉత్పత్తిదారులు ఆర్థికంగా పరిపుష్ఠ సాధించాలని ఎన్జీవో సంస్థ ప్రతినిధి ఆదిత్య సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నెల్లిమర్ల, గుర్ల మండలాల రైతు ఉత్పత్తి దారుల బి ఓ డి సభ్యులకు బ్రెడ్స్ ఎన్ జి ఓ ప్రతినిధి ఆదిత్య మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా రైతు ఉత్పాదక సంఘాలు ఏర్పాటు వాటి పని తీరు గురించి చర్చించారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విధులు భాద్యతలు గురించి, సభ్యుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులుకు అందుబాటులో ఎఫ్ పి ఓ ద్వారా కోల్డ్ స్టోరేజ్, కస్టమ్ హాయిరింగ్ సెంటర్ ద్వారా ట్రాక్టర్ ,దుక్కు సెట్ ,దమ్ము సెట్, పవర్ టిల్లర్ రైతులుకు కావలిసిన వివిద పరికరాలు రెంట్ కు ఇచ్చే విధానం, రైతు సంఘాలకు బ్యాంక్ ద్వారా వారికి అదనంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పద్దతులు మీద శిక్షణ ఇచ్చారు. కిచెన్ గార్డెన్స్ సంఘ సభ్యులు అందరూ ఇంటి దగ్గరే వేయాలి అని తెలియ జేశారు. మందులు లేని వ్యవసాయం చేయమని సూచించారు. అదే విదంగా పండిన పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు.ఈ శిక్షణ లో బ్రెడ్స్ ఎన్ జి ఓ సంస్థ ప్రతినిధి ఆదిత్య , లైవ్లి హుడ్స్ డిపిఎం రాజ్ కుమార్ , ఫార్మ్ ఏపీఎం అనురాధ ,ఎఫ్ పి ఓ వాల్యు చైన్ ఏపీఎం గురుమూర్తి , గుర్ల ఏపీఎం బారతి దేవి , నెల్లిమర్ల ఏపీఎం సురేష్ కుమార్ , సీసీ లు , గుర్ల ,నెల్లిమర్ల మండలాల రైతు సంఘం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సి ఆర్ పి లు , ఐ ఎఫ్ సి యాంకర్ పర్సన్‌లు హాజరయ్యారు.

## వెలమపేట యూత్ చల్లచల్లని మజ్జిగ పంపిణీ

**సాలూరు, జూన్ 2, ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ వెలమపేట శివాజీబొమ్మ సెంటర్‌లో కొందరు యువకులు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు తాగునీరు ఇంకా మజ్జిగ అందజేస్తూ ప్రజలకు వేసవి తాపాన్ని తీరుస్తున్నారు.అందులో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర పుట్టినరోజు సందర్భంగా వైసీపీ కార్యకర్తల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన మజ్జిగని మంగళవారం చలివేంద్రంలో వెలమపేట యువకులు పంపిణీ చేసారు.అలాగే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చిన మజ్జిగ దాతలకు ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో వెలమపేట యూత్ , తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి వైసీపీ పోరుబాట

### - వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు



**నెల్లిమర్ల, జూన్ 2( ప్రభాతవార్త):**

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 4 నుంచి పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్సీపీ నెల్లిమర్ల పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలో నగర పంచాయతీ, నెల్లిమర్ల మండలానికి సంబంధించి సంయుక్తంగా 4వ తేదీన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఆరోజు ఉదయం 10 గంటలకు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిస్తామన్నారు. అలాగే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రతులను దగ్ధం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నగర పంచాయతీ, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని చిక్కాల పిలుపునిచ్చారు.

## రెండు బైకులు ఢీ .. ముగ్గురికి తీవ్ర గాయాలు

**వేపాడ, జూన్ 2, ప్రభాతవార్త:**




విశాఖ-అరుకు ఆర్ అండ్ బి రహదారిలో బొద్దాం గ్రామం వద్ద మంగళవారం మధ్యాహ్నం రెండు బైకులు ఢీకొని ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శృంగవరపుకోట మండలం శివరామరాజుపేట గ్రామానికి చెందిన ప్రసాదు, మహేష్ ఇద్దరు వ్యక్తులు కొత్తవలస నుండి హీరో స్పెండర్ ప్లస్ బైక్ మీదుగా ఎస్.కోట వస్తుండగా, శృంగవరపుకోట శ్రీనివాస కాలనీకి చెందిన నవీన్ అనే వ్యక్తి స్పోర్ట్స్ బైకుపై వస్తుండగా మార్గమధ్యంలో వేపాడ మండలంలోని బొద్దాం గ్రామం పాల కేంద్రం వద్ద వర్షం పడుతున్న సమయంలో రెండు బైకులు బలంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు రోడ్డు మీద పడి పోవడం, స్పోర్ట్ బైక్ ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం కిందకు దూరిపోవడంతో రోడ్డుపై కొంతవరకు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న108 వాహనం సిబ్బంది వచ్చి క్షతగాత్రులను ముగ్గురిని ఎస్ కోట సామాజిక ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు వల్లంపూడి ఎస్సై సాయి సుదర్శన్ విలేఖర్లకు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఆయన తెలిపారు.

## పెదమానాపురంలో వాహనాల తనిఖీ

**దత్తిరాజేరు, జూన్ 2, ప్రభాత వార్త :**



అనుమతి పత్రాలు లేకుండా రోడ్డుపై వాహనాలు నడపవద్దని గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు మానాపురంలో పలు వాహనాలను సి.ఐ. సిబ్బందితో సోమవారంతనిఖీ చేశారు వాహనాలు నడిపేటప్పుడు అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు ప్రధానంగాద్విచక్ర వాహనదారులుకు హెల్మెట్ వేసుకొని వాహనం నడపాలన్నారు వాహనదారుల రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా నెమ్మదిగా వాహనాలు నడపాలి అన్నారు. సెల్ఫోన్లో మాట్లాడి వాహనం నడపకూడదని వాహనదాలకు పలు సూచనలు అందించారు.

## 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు అనుమతి నిరాకరించడం అర్థరహితం



### జనసేన నేత గురాన అయ్యలు

**విజయనగరం, జూన్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' ఇండోర్ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా అర్థరహితమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్రానికి చెందిన సుమారు 2000 మంది క్రియాశీలక కార్యకర్తలతో (సాధక్‌లతో) పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పోషించాల్సిన పాత్రపై దిశానిర్దేశం చేసుకునేందుకు ఈ అంతర్గత సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. గచ్చిబౌలిలోని 'సంధ్య కన్వెన్షన్ హాల్' లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు నిరంతరాయంగా జరుగుతూనే ఉంటాయని, అప్పుడు ఎప్పుడూ రాని 'పార్కింగ్ సమస్య'ను కేవలం జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపడం సహేతుకం కాదని గురాన అయ్యలు ఆరోపించారు.ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ వ్యాఖ్యలను ఆయనే స్వయంగా ఉపసంహరించుకున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కూడా ఎలాంటి చర్యలు ఉండవని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రజాముఖంగా స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి వివాదాలు లేకపోయినా, కావాలనే ఆంక్షలు విధించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ బలోపేతం కోసం శాంతియుతంగా ఇండోర్ సమావేశం నిర్వహించుకునే హక్కును కాలరాయడం సరికాదని, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని గురాన అయ్యలు డిమాండ్ చేశారు.

**సహాయం చేసినప్పుడు లేని ప్రాంతీయ సెంటిమెంట్లు ఇప్పుడెందుకు?: గురాన అయ్యలు ప్రశ్న**

కొంతమంది తెలంగాణ మేధావులు పవన్ కళ్యాణ్‌ను అడ్డం పెట్టుకుని, అలాగే తెలంగాణకు చెందిన ఎంతోమందికి పవన్ వ్యక్తిగతంగా ఎన్నో సహాయాలు చేశారని, అప్పుడు మాత్రం 'ఆంధ్రావాళ్ల సొమ్ము వద్దు' అని ఎవరూ అనలేదని గురాన అయ్యలు ఎద్దేవా చేశారు. కేవలం పవన్ కళ్యాణ్ పేరు చెప్పు కుని, వ్యూస్ , సబ్‌స్క్రైబర్స్ పెంచుకుని బతకడమే పరమావధిగా పెట్టుకున్న కొందరు మేధావులు ఇప్పుడు రాజకీయ స్వార్థంతో ఇలాంటి ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని గురాన అయ్యలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నెల్లిమర్లను ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే లోకం నాగమాధవి



**భోగాపురం, జూన్ 2, (ప్రభాతవార్త):**

నెల్లిమర్లను ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని ముంజేరు జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే నాగమాధవి విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి, స్థిరమైన ఆదాయ వనరుల కల్పనే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపడుతున్న సంస్కరణలు చారిత్రాత్మకమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 13,326 గ్రామ పంచాయతీ ఖాతాల్లోకి నేరుగా రూ.1,121 కోట్ల నిధులను జమచేసి స్థానిక సంస్థలకు కొత్త ఊపిరి పోసిందన్నారు. పెద్ద పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల పన్నుల ఎగవేతపై కఠినంగా వ్యవహరించడం, పంచాయతీల్లో కలప మొక్కల పెంపకం, బిల్ బోర్డుల ద్వారా ఆదాయ వనరులను పెంచడం వంటి చర్యలు గ్రామాల ఆర్థిక స్వాలంబనకు బాటలు వేస్తాయన్నారు. డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ప్రజల భాగస్వామ్యంతో నెల్లిమర్లను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతామని ఎమ్మెల్యే నాగమాధవి తెలిపారు.

## ఘనంగా చదరంగం వేసవి శిక్షణ శిబిరం ముగింపు

**బొబ్బిలి, జూన్ 2, ప్రభాతవార్త:**

గత 28 రోజులుగా బొబ్బిలిలోని స్థానిక కళింగ వైశ్య భవనంలో నిర్వహిస్తున్న చదరంగం వేసవి శిక్షణా శిబిరం ఈ రోజుతో ముగిసిందని నిర్వాహకుడు చదరంగం శిక్షకుడు మూడడ్ల గణేష్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళింగ వైశ్య భవనం అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరం నెల రోజుల పాటు నిర్వహించడం జరిగింది అన్నారు. యాభై మంది పిల్లలు ఈ చదరంగం ఆటలో శిక్షణ తీసుకుని చదరంగం ఆటను నేర్చుకున్నారు అన్నారు. వీరు ఇక ముందు జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయి చదరంగం ఆటల పోటీలలో పాల్గొన వచ్చు అన్నారు. పిల్లలు అందరూ కూడా అన్ని రోజులూ క్రమం తప్పకుండా శిక్షణా తరగతులకు హాజరయ్యారు అలాగే తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా మరువరానిది అన్నారు. ఈ శిక్షణా శిబిరం ఇంతగా ఆదరణ పొంది విజయవంతం అయినందుకు అన్ని రకాలుగా ప్రోత్సహించిన గెంబలి శ్రీనివాసరావు హృదయ పూర్వక కృతజ్ఞతలు అలాగే , కార్యక్రమానికి సహకరించిన మన బొబ్బిలి మీడియా మిత్రులందరికీ నా అభినందనలు అని గణేష్ అన్నారు.

## భయాందోళనకు గురి చేస్తున్న గజరాజులు



### భయం గుప్పెట్లో గ్రామాలు
### ఉద్యాన వ్యవసాయ పంటలు ధ్వంసం
### ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు

**మక్కువ , జూన్ 2 ప్రభాతవార్త:**

పార్వతీపురం మన్యం జిల్లా మండలంలో మార్కొండ పుట్టి పంచాయతీ పెదగాసిల, పాత గాసిల, కే గాసిల గ్రామాలలో మంగళవారం ఉదయం నుండి గజరాజులు సంచరించాయి. ఒక్కసారి కూడా ఏనుగుల గుంపును చూసి గ్రామస్తులంతా భయాందోళనకు గురయ్యారు. ఎలిఫెంట్ ట్రాక్టర్స్ వాటి కూడా ఉన్నప్పటికీ ఏనుగులు చూసేందుకు వచ్చిన జనాలు తాకిడికి కొంచెం సిబ్బందికి ఇబ్బందిగానే మారింది. గత కొన్ని సంవత్సరాలుగా మన్యంలో గజరాజులు సంసరిస్తున్నప్పటికీ వాటిని పూర్తిగా అడవిలోకి తరలించేందుకు తగు చర్యలు తీసుకున్నప్పటికీ అవి గ్రామాల సమీపంలోనే సంతరిస్తున్నాయి అయితే ఫారెస్ట్ సిబ్బంది సంబంధిత పరిసర గ్రామాలలో గ్రామస్తులను ఎలక్ట్ చేసినప్పటికీ గ్రామస్తులు మాత్రం భయం గుప్పెట్లో బతుకుతున్నారు. పాత గాసిల సమీపంలో ఉదయం నుండి ఒక అరటి తోటలో టిస్టా వేసి అరటి తోటను ఆ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గోవుల సాలను వ్యవసాయ ఉపకరణలను డ్రిప్పు ఫిల్టర్లన పూర్తిగా

విజయనగరం పార్వతీపురం మన్యం

25

వార్త

## అసంపూర్తిగా కర్రివలస సచివాలయ నిర్మాణ పనులు



**పాచిపెంట, జూన్ 2, ప్రభాతవార్త:**

గత వైయస్సార్ ప్రభుత్వం హయాంలో మంజూరైన కర్రివలస గ్రామపంచాయతీ సచివాలయం నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం పనులు ప్రారంభించారని అప్పటి పాలకులు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యస్థంలో పనులు నిలిచిపోయావని గ్రామస్తులకు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు అయినప్పటికి అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయం పనులుకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ పరిధిలో సుమారుగా 2000 జనాభా ఉన్నారని ,సొంత భవనం లేక అద్దె భవనంలో ప్రస్తుత సచివాలయం నడుపుతున్నారని పలువురు తెలిపారు. సంబంధిత అధికారులు కలుగజేసుకొని సచివాలయం నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**బొబ్బిలి, జూన్ 2, ప్రభాతవార్త:**

విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు బొబ్బిలి సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో ఇంచార్జి బొబ్బిలి రూరల్ సీఐ శ్రీనివాస్, బొబ్బిలి టౌన్‌ట్రాఫిక్ సిబ్బందితో గంజాయి/డ్రగ్స్ రవాణాను అరికట్టడానికి బొబ్బిలి పట్టణంలో విజువల్ పోలీసింగ్ మరియు వాహన తనిఖీలు చేయడమైనది. గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం అయినది. గంజాయి రవాణా నివారణలో భాగంగా వాహనాలును క్షుణ్ణంగా తనిఖీ చేసి, హెల్మెట్ ధరించని వాహనాలను ఆపి రోడ్డు భద్రతా నియమాలు తెలిపి, హెల్మెట్ ధరించడం కలిగే లాభాలు వివరించి రోడ్డు ప్రమాదాలు జరిగినట్లయిన ప్రమాదం బారిన పడిన వ్యక్తి యొక్క కుటుంబానికి జరిగే నష్టం గురించి వివరించడమైనది. వాహనదారులందరి చేత రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా, మోటార్ సైకిల్ నడిపినప్పుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులందరి చేత ప్రతిజ్ఞ చేయించడమైనది.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన కేంద్రమంత్రి

**శ్రీకాకుళం , జూన్ 2, ప్రభాతవార్త :**



శ్రీకాకుళం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం నాడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నిండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విని, వారి అర్జీలను స్వీకరించి.. అవసరమైనవాటికి అక్కడికక్కడే పరిష్కారమార్గం చూపించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్లో ఖాతా హిమకర్ 40 ఏఐఆర్ ర్యాంక్

**బొబ్బిలి, జూన్ 2 ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన జేఈఈ మెయిన్స్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 42 తెచ్చుకున్నారు. ఇటీవల విడుదల చేసిన ర్యాంకులో సాధించడం పై తండ్రి పంచాయతీ సెక్రెటరీ సతీష్ గోపాల్. తల్లి దమ్మ వెంకటరత్నం ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఈ ర్యాంక్ రావడంపై కుటుంబ సభ్యులు స్నేహితులు ఉపాధ్యాయులు హిమకర్‌కు అభినందనలు వెల్లువుగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు పలువురు అభినందనలు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎఆర్ఎమ్ (బ్రాంచ్ (13591)
మెలొడి సినిమా థియేటర్ ఎదురుగా,
సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s ప్రియాంక ఆగ్రో ఫార్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ వేచలపు రాంబాబు, తండ్రి: వేచలపు అప్పారావు** (ఇప్పటి నుండి "ఋణగ్రహీతగా" పరిగణిస్తారు) **మరియు శ్రీ వేచలపు అప్పారావు, తండ్రి: వేచలపు రాము నాయుడు** (ఇప్పటి నుండి "హామీదారు"గా పరిగణిస్తారు) వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 1,54,39,293.87/- (అక్షరాల ఒక కోటి యాభై నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే)** మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా **తేది. 20.03.2026న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **02.06.2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతకు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది.02.06.2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,56,00,573.20/-** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**స్థిరాస్తి :** విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, రామలింగాపురం రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ, కొత్తవలస సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, కొత్తవలస నందు విస్తీర్ణం ఎ.0.47 సెంట్లు (0.188 హెక్టార్లు) కు సమానమైన 2,274.80 చ॥గ॥లులోని మెట్ట భూమి. **ఖాతా నెం.82.**

| క్ర.సం. | సర్వే నెం. | విస్తీర్ణం (ఎకరాలు) | విస్తీర్ణం (హెక్టార్లు) | వర్గీకరణ |
|---|---|---|---|---|
| 1 | 45-9 | 0.17 | 0.068 | మెట్ట |
| 2 | 45-10 | 0.19 | 0.078 | మెట్ట |
| 3 | 45-11 | 0.11 | 0.044 | మెట్ట |

**మొత్తం విస్తీర్ణం:** ఎ.0.47 సెంట్లు (0.19 హెక్టార్లు) అనగా 2,274.80 చ॥గ॥లు.

**హద్దులు : తూర్పు:** సింగంపల్లి చిన పైడితల్లి అప్పలనాయుడు గారికి మెట్ట భూమి, **దక్షిణం:** గోర్జ, **పడమర:** నెక్కల సన్యాసి నాయుడు గారికి చెందిన మెట్ట భూమి, **ఉత్తరం:** నెక్కల అప్పలనాయుడుకు చెందిన మెట్ట భూమి.

CERSAI ID: **400056076442, టైటిల్ హోల్డర్ : శ్రీ వేచలపు అప్పారావు.**

**2)** విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, రామలింగాపురం పంచాయతీ పరిధి, రామలింగాపురం రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 42/17 (భాగం), LPM నెం. 572, ఖాతా నెం. 407 నందు విస్తీర్ణం ఎ. 0.26 సెంట్లు (1,258.40 చ॥గ॥లుకు సమానం). **హద్దులు: తూర్పు:** షేక్ మీరాభాయ్ గారి మెట్ట భూమి, **దక్షిణం:** అంబటి పరసమ్మ & అంబటి వెంకయ్యమ్మ గార్ల మెట్ట భూములు, **పడమర:** నెక్కల సన్యాసయ్య @ సన్యాసినాయుడు మరియు ఇతరుల మెట్ట భూమి, **ఉత్తరం:** వాటర్ ఫ్లో ఛానల్ / పంచాయతీ రోడ్డు.

CERSAI ID: **400102093509, టైటిల్ హోల్డర్ : శ్రీ వేచలపు రాంబాబు.**

తేది: 02.06.2026, ప్రదేశం: విశాఖపట్నం    సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# బ్రాండ్ సెట్ చేసిన బేబీ బాస్




**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే వైభవ్ సూర్యవంశీ అన్నంతగా సీన్ క్రియేట్ చేసిన యూనివర్సల్ బేబీ బాస్...తన విధ్వంసకర బ్యాటింగ్‌తో హాట్ సన్సేషనల్‌గా మారాడు. క్రీజ్‌లో అలవోకగా సిక్స్‌లు బాదినట్లే ఇపుడు ప్రపంచ బ్యాండ్ వాల్యూను సెట్ చేశాడు. ఒక్క ఐపీఎల్ పూర్తి సీజన్‌తో 15 ఏళ్ల బుడ్డోడి బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగింది. భారీ డిమాండ్ ఏర్పడింది. టోర్నీకి ముందు ఒక్కో ఎండార్స్‌మెంట్ ఒప్పందానికి సుమారు కోటీ రూపాయలు వసూలు చేసిన ఈ 15 ఏళ్ల స్టార్.. ఇప్పుడు తన బ్రాండ్ ఫీజులు రెండింతలు పెంచినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. తాజాగా రెడ్ బుల్, కంప్లాన్ బ్రాండ్లతో ఇప్పటికే ఒప్పందం చేసుకొని, కొత్త ఛార్జ్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. అటు ఏడాదికి 12 కోట్లు ఇస్తామని ఓ ప్రముఖ బ్యాట్ కంపెనీ కూడా వైభవ్ కు ఆఫర్ ఇచ్చింది.

రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్... ఐపీఎల్ 2026లో 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. 237.30 స్ట్రైక్‌రేట్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన అతడు సీజన్‌లో అత్యంత విలువైన ఆటగాడి అవార్డును కూడా గెలుచుకున్నాడు. ఇప్పటికే కాంప్లాన్, రెడ్‌బుల్ వంటి ప్రముఖ బ్రాండ్‌లకు ప్రచారకర్తగా ఉన్న వైభవ్‌తో కొత్త ఒప్పందాల కోసం పలు కంపెనీలు పోటీ పడుతున్నాయి. అతని తల్లిదండ్రులు, రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ సహకారంతో బ్రాండ్ ఒప్పందాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

గత ఏడాది రాజస్థాన్ రాయల్స్ అతన్ని కోటి పది లక్షలకు వేలంలో దక్కించుకుంది. ఈ ఐపీఎల్ ప్రదర్శనతో అతన్ని తమ జట్టులో చేర్చుకోవడానికి ఫ్రాంచేజీలు పోటీపడే స్థాయికి చేరాయి. ముంబై ఇండియన్స్ ఫ్రాంచేజీ ఈ రేసులో ముందున్నట్లు సమాచారం. ఇప్పటికే వైభవ్‌ను తమ జట్టులో చేరాలని ముంబై ఇండియన్స్ ఓనర్ నీతా అంబానీ ఆఫర్ ఇచ్చినట్లు వార్తలు షికారు చేస్తున్నాయి. ఇందుకోసం భారీ మొత్తం 30 కోట్లతో పాటు లగ్జరీ ఫ్లాట్, ఓ ఐలాండ్, బ్లాంక్ చెక్ ఇవ్వడానికి రెడీ అయినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.



ఇండోనేసియా ఓపెన్‌లో...

# సింధూ సూపర్ షో

## శ్రీకాంత్, మాళ్వికాకు తొలి రౌండ్‌లోనే షాక్

**జకార్తా:** ఇండోనేషియా ఓపెన్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో తొలి రోజు భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత స్టార్ షట్లర్ పీవీ సింధూ శుభారంభం చేయగా.. కిడాంబి శ్రీకాంత్, మాళ్వికా బన్సోద్‌లకు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. 51 నిమిషాల పాటు ఉత్కంఠ భరితంగా జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పీవీ సింధూ 25-23, 21-16తో బుసానన్ (థాయిలాండ్)పై వరుస గేమ్‌ల్లో విజయం సాధించింది. తొలి గేమ్‌లో సింధూకు ప్రత్యర్థి నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. పోటాపోటీగా పాయింట్లు రాబట్టడంతో తొలి గేమ్ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. ఏకంగా 25 పాయింట్ల వరకు కొనసాగింది. తొలి గేమ్‌ను నెగ్గిన సింధూ.. రెండో గేమ్‌లో మరింతగా విజృంభించి గేమ్‌ను మ్యాచ్‌ను సొంతం చేసుకుని రెండో రౌండ్‌లో ప్రవేశించింది. రెండో రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్, ఒలింపిక్ ఛాంపియన్ ఆన్ సేయంగ్‌తో సింధు తలపడే అవకాశం ఉంది. గత వారం సింగపూర్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో సింధును ఆన్ సెయంగ్ ఓడించింది. ఈ సారి గెలుపుతో ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

ఇక మాజీ ప్రపంచ నంబర్ వన్ కిడాంబి శ్రీకాంత్ తొలి రౌండ్‌లోనే జపాన్ క్రీడాకారుడు యుషి తనకా చేతిలో 19-21, 15-21 తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. ఎన్నో ఆశలతో బరిలోకి దిగిన శ్రీకాంత్‌కు ఇది షాకింగ్ ఎగ్జిట్. ఇక మహిళల సింగిల్స్‌లో మాళ్వికా బన్సోద్ కూడా తొలి అడ్డంకిని దాటలేకపోయింది. ఏడో సీడ్ పోర్న్‌పావీ చోచువాంగ్ చేతిలో 21-12, 21-10 తేడాతో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ - అర్జున్ జోడీ అద్భుత ప్రదర్శనతో 21-18, 21-10 తేడాతో మలేషియా జోడీపై విజయం సాధించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది.





19 యేళ్లకే రెండోసారి

గ్రాండ్‌స్లామ్ సెమీస్

# ఫ్రెంచ్ ఓపెన్‌లో మీర్రాకిల్

## రష్యా యువ సంచలనం

* స్విటోలియాకు కోస్టియుక్ షాక్ * సెమీస్‌లో ఆండ్రీవాతో ఢీ *నాల్గో రౌండ్‌లో సబలెంకా జోరు



**పారిస్:** రష్యా యువ సంచలనం మీర్రా ఆండ్రీవా... రోలాండ్ గారోస్‌లో దుమ్మురేపుతోంది. కేవలం 19 ఏళ్ల వయసులోనే ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీస్ చేరి చరిత్ర సృష్టించింది. క్వార్టర్ ఫైనల్లో 36 ఏళ్ల రొమేనియా క్రీడాకారిణి సొరానా సిర్స్టేయాపై 6-0, 6-3 తేడాతో కేవలం 56 నిమిషాల్లోనే విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించిన ఆండ్రీవా తొలి సెట్‌ను ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో సిర్స్టేయా కొంత పోటీ ఇచ్చినా, కీలక సమయాల్లో దూకుడు ప్రదర్శించిన రష్యా స్టార్ విజయం ఖాయం చేసుకుంది. ఆండ్రీవాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్.

లభించిన ఆరు బ్రేక్ పాయింట్లను ఆరు సార్లూ విజయవంతంగా మార్చి తన క్లాస్‌ను చూపించింది. ఈ విజయంతో 2026 సీజన్‌లో ఆండ్రీవా సాధించిన మ్యాచ్ విజయాల సంఖ్య 34కు చేరుకుంది. మహిళల టూర్‌లో ఈ ఏడాది అత్యధిక విజయాలు నమోదు చేసిన క్రీడాకారిణిగా నిలిచింది. సెమీఫైనల్లో ఆండ్రీవా 15వ సీడ్ మార్తా కోస్టియుక్‌ను ఎదుర్కోనుంది.

కాగా మహిళల సింగిల్స్ మరో క్వార్టర్ ఫైనల్లోనూ సంచలనం నమోదైంది. ఏడో సీడ్ స్విటోలియాకు పరాజయం ఎదురైంది. మూడు సెట్ల పోరులో ఆమెపై 15వ సీడ్ కోస్టియుక్ 6-3, 2-6, 6-2తో గెలుపొంది సెమీఫైనల్లో ప్రవేశించింది. తొలి సెట్‌ను 6-3తో నెగ్గిన కోస్టియుక్ దూకుడుకు రెండో సెట్‌లో స్విటోలియా అడ్డుకుంది. ఈ సెట్‌ను అలవోకగా నెగ్గి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లో కోస్టియుక్ ఆట మరోసారి ట్రాక్‌లో పడింది. ప్రత్యర్థి సర్వీసులను రెండు సార్లు కొల్లగొట్టి గెలుపును అందుకుంది.

### సబలెంకా క్యాట్‌వాక్

ఫ్రెంచ్ ఓపెన్‌లో ప్రపంచ నంబర్ వన్, బెలారస్ టెన్నిస్ స్టార్ అరీనా సబలెంకా జోరు కొనసాగుతోంది. నాలుగో రౌండ్‌లో నవోమి ఒసాకా (జపాన్)ను 7-5, 6-3 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. సబలెంకాకు వరుసగా ఇది 14వ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్. ఈ మ్యాచ్‌లో సబలెంక అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఏకంగా 39 విన్నర్లు, 12ఏస్‌లతో ముప్పు తిప్పలు పెట్టింది. యూఎస్ ఓపెన్‌లో నవోమి ఒసాకా చేతిలో ఎదురైన ఓటమికి సబలెంక ప్రతీకారం తీర్చుకుంది. ఈ ఏడాదిలో ఒసాకాపై సబలెంకాకు ఇది వరుసగా మూడో విజయం.





# నార్వే చెస్ టోర్నీలో భారత్ ఆటగాళ్ల జోరు

**ఓస్లో:** నార్వే చెస్ టోర్నీ ఏడో రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు సంచలన విజయాలు సాధించారు. ఆరో రౌండ్ లో ఓటమి పాలైన చెస్ త్రయం ప్రజ్ఞానంద, గుకేష్, దివ్య దేశ్‌ముఖ్... ఏడో రౌండ్‌లో సూపర్ కంబ్యాక్‌తో గెలుపొందారు. టైటిల్ రేసులో మరో అడుగు వేశారు.

ఏడో రౌండ్‌లో తెల్లపావులతో ఆడిన ప్రజ్ఞానంద... ఫ్రాన్స్ క్రీడాకారుడు ఆలిరెజా ఫిరౌజ్జాను చిత్తు చేశాడు. భారత గ్రాండ్ మాస్టర్ చక్కని ఎత్తులతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశాడు. చివరి వరకు ఆత్మవిశ్వాసంతో ఆడి అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్నాడు. ఈవిజయంతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకున్న ప్రజ్ఞానంద (9 పాయింట్లు) టైటిల్ రేసులో మరింత ముందు కు దూసుకెళ్లాడు.

### గుకేష్ సడన్‌డెత్ గెలుపు

కాగా వరల్డ్ ఛాంపియన్ గుకేష్... స్థానిక ఆటగాడు వెస్లీ సోపై విజయం సాధించారు. ఇద్దరి మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ భరితమైన క్లాసికల్ పోరు డ్రాగా ముగిసింది. దీంతో సడన్ డెత్ గేమ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ సత్తా చాటి చివరికి విజయం సాధించారు.

### హంపిని ఓడించిన దివ్య

భారత యువ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్.. చెస్ దిగ్గజం కోనేరు హంపిపై అద్భుత విజయం సాధించింది. భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన క్లాసికల్ గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో మ్యాచ్ ఆర్మాగెడాన్ డిసైడర్‌కు దారితీసింది. నల్ల పావులతో ఆడిన దివ్య దేశ్‌ముఖ్... టైబ్రేకర్‌లో విజయం సాధించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో దివ్య దేశ్‌ముఖ్ (10 పాయింట్లు) రెండవ స్థానానికి చేరుకుంది. కోనేరు హంపి కేవలం ఒకే పాయింట్ తో చివరి స్థానంలో కొనసాగుతోంది.

# నష్టాలనుంచి స్టాక్ మార్కెట్లు రికవరీ




**ముంబయి, జూన్ 2:** నాలుగురోజుల నష్టాలనుంచి స్టాక్ మార్కెట్లు కోలుకున్నాయి. ఐటి స్టాక్స్ బంపర్ ఊతం ఇవ్వడంతో సెన్సెక్స్, నిఫ్టీలు లాభాల్లో ముగిసాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసిజి స్టాక్స్ కడా ర్యాలీ తీసాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లు మాత్రం ఒత్తిళ్లకు లోనయ్యాయి. రుతుపవనాల ఔట్‌లుక్, భౌగోళిక ఉద్రిక్తతలు, మధ్యప్రాచ్యంలో పరిస్థితులు, ఆర్బీఐ మానిటరీ పాలసీ సమీక్ష వంటివి మార్కెట్లపై ప్రభావం చూపించాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 382.50 పాయింట్లు పెరిగి 74,649.84 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50సూచీ కూడా 100.95 పాయింట్లుపెరిగి 23,483.55 పాయింటు ట్రేడింగ్ చేసి నిలిపివేసింది.

నాలుగు వరుస సెషన్లలో సెన్సెక్స్ 2.9శాతం, నిఫ్టీ 2.70శాతంచొప్పున నష్టపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.33శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.50శాతం పెరిగాయి. బిఎస్ఇలో 1573 షేర్లుపెరిగితే 2732 షేర్లు క్షీణించాయి. 217 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్లలో డాలరుతోరూపాయి మారకం విలువలు 95.37వద్ద కొనసాగింది. అంతకుముందురోజు 95.19వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ ఐదునాటి సెటిల్‌మెంట్‌దరలు 0.96శాతం పెరిగి రూ.1,55,729వద్ద ముగిసాయి. అమెరికా డాలర్ సూచీ ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్‌సూచీ 99.13 వద్ద నిలిచింది. మంగళవారం యూరోపియన్ మార్కెట్లషేర్లు గణనీయంగాపెరిగాయి. ఆసియా షేర్లుకూడా ఎగువస్థాయిలోనే ముగిసాయి. ఇక వాల్‌స్ట్రీట్ మేజర్ సూచీలు రికార్డు గరిష్టాల్లోముగిసాయి. టెక్నాలజీ ఎక్కువ లాభపడింది.

ఎస్అండ్‌పి 500 0.26శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.42శాతం, డౌజోన్స్ పారిశ్రామిక సగటు 46.42 పాయింట్లు పెరిగింది. నిఫ్టీలో ఐటిసూచీ 4.23శాతం పెరిగింది. మూడు సెషన్లలో 7.64 శాతంపెరిగినట్లు రికార్డయింది. టిసిఎస్ 6.69, ఇన్ఫోసిస్ 5.61, హెచ్‌సిఎల్ 4.17, ఎల్అండ్‌టి మైండ్‌ట్రీ 3.86, ఎంఫసిస్ 3.66, కాఫోర్జ్ 3.07, విప్రో 1.79శాతం,టెక్ మహీంద్ర 1.74, ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ 1.71శాతం, పెర్సిస్టెంట్ 1.35శాతం చొప్పున పెరిగాయి. ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ 0.76శాతం,సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 3.60శాతం, హీరోమోటోకార్ప్ 1.14శాతం,పరస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ 4.81శాతం చొప్పున పెరిగాయి.

# ఎంసిఎక్స్‌లో సిల్వర్100 కొత్త కాంట్రాక్టు షురూ!

**ముంబయి, జూన్ 2:** మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ లో వెండిలో పెట్టుబడులు అంటే పెద్ద సంస్థాగత పెట్టుబడిదారులకే అన్నట్లుగా ఉంది.అయితే, ఈ సమస్యకు పరిష్కారంగా చిన్న మదుపరులకు అందుబాటులోకి ఓ కొత్త కాంట్రాక్ట్ వచ్చింది. అదే సిల్వర్ 100 ఫ్యూచర్స్. రిటైల్ ఇన్వెస్టర్లు, చిన్న ఆభరణాల వ్యాపారుల కోసం సిల్వర్ 100 ఫ్యూచర్స్ కాంట్రాక్టులను మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ ప్రారంభించింది. ఎంసీఎక్స్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి వెండి ఫ్యూచర్స్, ఆప్షన్స్‌కు ఈ కొత్త 100 గ్రాముల కాంట్రాక్టు జత కలిసింది. ప్రస్తుతం వెండి ఫ్యూచర్స్‌లో 30 కిలోలు, 5 కిలోలు, 1కిలో కాంట్రాక్టులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నెలవారీ ఆప్షన్స్‌లో 30 కిలో గ్రాములు, 5 కిలో గ్రాముల పరిమాణాల కాంట్రాక్టులు ఉంటాయి. వీటికి 100 గ్రాముల కాంట్రాక్టు జత చేరింది. దీంతో కేవలం 100 గ్రాముల పరిమాణంలోనూ సిల్వర్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు మదుపరులకు అవకాశం లభిస్తుంది. ఇప్పటి వరకు కాంట్రాక్టుల అధిక విలువ కారణంగా పెద్ద, సంస్థాగత పెట్టుబడిదారుల ఆధిపత్యం ఈ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో ఎక్కువగా ఉండేది.




ఇకపై చిన్న మదుపరులూ ముందుకు వచ్చి సిల్వర్ 100 ఫ్యూచర్స్, ఆప్షన్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వీలు కలుగుతుంది. ఈ ట్రాన్సాక్షన్ల క్లియరింగ్, సెటల్మెంట్ ప్రక్రియను మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ క్లియరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తుందని ఎంసీఎక్స్ తెలిపింది. 1, 5,30 కిలో గ్రాముల కాంట్రాక్టులకు మార్జిన్ 17.25 శాతంగా ఉండగా 10 గ్రాములకు 10 శాతంగా నిర్ణయించారు. సిల్వర్ 100 ఫ్యూచర్స్ కాంట్రాక్ట్, భారత దేశంలోని వెండి పరిశ్రమలోని వ్యాపారాలకు ధరల అస్థిరత నుంచి తమను తాము రక్షించుకోవడానికి వీలుకలుగుతుంది.

స్థానిక ఆభరణాల వ్యాపారాలు ఇప్పుడు తమ సరుకుల అవసరాలకు మరింత అనుగుణంగా ఉండే పరిమాణంలో హెడ్జ్ చేసుకోవచ్చు లేదా డెలివరీ తీసుకోవచ్చని ఎంసిఎక్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రవీణ రాయ్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించారు.

# ఎన్‌హెచ్‌పిసిలో ఆరుశాతం ఆఫర్ ఫర్ సేల్

**న్యూఢిల్లీ, జూన్ 2:** కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాల ఉపసంహారణ చేస్తున్న దీపమ్ విభాగం మరో పెద్దకంపెనీలో వాటాను అమ్మేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ రంగానికి చెందిన హైడ్రోపవర్ కంపెనీ ఎన్‌హెచ్‌పిసిలో వాటా విక్రయిస్తోంది. మంగళవారం రోజే ఆఫర్ ఫర్ సేల్ కూడా లాంఛ్ చేసింది. ఇక్కడ ఓఎఫ్ఎస్ విధానంలో మొత్తం 6 శాతం వాటాను విక్రయించాలని చూస్తోంది. ప్రభుత్వానికి ఈ సంస్థలో సుమారు 67.4 శాతం వాటా ఉంటే 6శాతం తగ్గించుకుంటున్నది. ఇక్కడ 6 శాతం వాటాను ఒకేసారి కాకుండా రెండు దఫాలుగా విక్రయించాలని ప్లాన్ చేసింది.ముందుగా బేస్ ఆఫర్ కింద 3శాతం దీనికి రెస్పాన్స్ బాగుంటే 3 శాతం గ్రీన్ షూ ఆప్షన్ కింద ఉంచుతోంది. దీనినే ఓవర్ సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ అని కూడా చెబుతారు. ఇక్కడ కేంద్రం చాలా తక్కువ ధరకే ప్రభుత్వ సంస్థలో వాటాను విక్రయిస్తుండటం గమనార్హం.సోమవారం సెషన్‌లో ఎన్‌హెచ్‌పిసి షేరు రూ. 77.20 వద్ద క్లోజ్ అవగా దానితో పోలిస్తే దాదాపు 8 శాతం తక్కువ ధరకు ఒక్కో షేరుకు రూ. 71 చొప్పున అమ్మేస్తుండటం గమనార్హం.తొలుత 3 శాతం వాటాలో మొత్తం 30.13 కోట్ల షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచింది. జూన్ 2న అంటే ఇవాళే నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు ఆఫర్ ఫర్ సేల్ లాంఛ్ అయింది. ఇక రిటైల్ ఇన్వెస్టర్లు, అర్హులైన ఉద్యోగులు, మళ్లీ నాన్ రిటైల్ ఇన్వెస్టర్లు జూన్ 3 న పార్టిసిపేట్ చేయొచ్చు.




రెస్పాన్స్ బాగుంటే మరో 30 కోట్ల షేర్లు రెస్పాన్స్ బాగుంటే మరో 30 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మొత్తంగా 60.27 కోట్ల షేర్లను విక్రయిస్తుంది. ఇక్కడ ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఒక్కో షేరుకు రూ. 71 చొప్పున నిర్ణయించగా మొత్తం 60.27 కోట్ల షేర్లను విక్రయిస్తే ప్రభుత్వ ఖజానాకు రూ. 4,279 కోట్ల మేర సమకూరతాయి. సగం అంటే రూ. 2,139 కోట్ల వరకు సమకూర్చుతుంది. అయితే ఇక్కడ ఆఫర్ ఫర్ సేల్ నేపథ్యంలో ఎన్‌హెచ్‌పిసి షేర్ ధర భారీగా పతనమైంది. ముందు రోజు రూ. 77.20 వద్ద ఉండగా మంగళవారం సెషన్‌లో నేరుగా 3 శాతానికిపైగా తగ్గి రూ. 74.73 వద్ద ఓపెన్ అయింది. అక్కడితో ఆగకుండా ఇంట్రాడేలో 6 శాతానికిపైగా తగ్గి రూ. 72.63 వద్ద సెషన్ కనిష్ఠాన్ని తాకింది. ప్రస్తుతం మధ్యాహ్నం 1.10 గంటలకు 5 శాతానికిపైగా పతనంతో రూ. 72.84 వద్ద ఉంది.




# ఒక్కరోజులో 24శాతం దూసుకెళ్లిన మార్వెల్

**వాషింగ్టన్,జూన్ 2:** అమెరికా స్టాక్ మార్కెట్లో మార్వెల్ టెక్నాలజీస్ కంపెనీ స్టాక్ ఒక్క సెషన్‌లో 24 శాతానికిపైగా దూసుకెళ్లింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి కాసుల పంట పండిందని చెప్పొచ్చు. కిందటి రోజు ఈ స్టాక్ ధర 219.43 డాలర్లుగా ఉండగా మంగళవారం ఒక్కరోజులోనే ఏకంగా 25 శాతానికిపైగా పెరిగి 275 యూఎస్ డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో ఇంకా ఎక్కువే పెరిగి 277.54 డాలర్ల వద్ద సెషన్ గరిష్ఠాన్ని.. 52 వారాల గరిష్ఠాన్ని కూడా నమోదు చేసింది. స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర 61.15 డాలర్లుగా ఉంది.మార్కెట్ విలువ 23.81 వేల కోట్ల డాలర్లుగా ఉండగా భారత కరెన్సీలో ఇది రూ. 22 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.మనదగ్గర రిలయన్స్ ఇండస్ట్రీస్ కంటే ఎక్కువ విలువైనది. ఇప్పుడు ఈ చిప్ మేకర్ కంపెనీ స్టాక్ ఒక్కసారిగా పెరిగేందుకు కారణం మార్కెట్ వాల్యుయేషన్ పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీ ఎన్విడియా బాస్ జెన్సెన్ హువాంగ్ చేసిన ప్రకటన షేర్లను పరుగులు తీసేలాచేసింది. డేటా సెంటర్లకు చిప్స్ తయారు చేసే ఈ మార్వెల్ టెక్ కంపెనీనే నెక్స్ట్ ట్రిలియన్ డాలర్ కంపెనీ అని ప్రకటన చేశారు హువాంగ్. ట్రిలియన్ డాలర్ అంటే భారత కరెన్సీలో రూ.96 లక్షల కోట్ల వరకు ఉంటుంది. ఎన్విడియా, అల్ఫాబెట్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, యాపిల్ వంటి కొన్ని కంపెనీలే ఈ క్లబ్‌లో ఉన్నాయి. మరికొన్ని వాటికి చేరువలో ఉన్నాయి. ఏఐ మౌలిక సదుపాయాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ కంపెనీ అదే రీతిలో వృద్ధి చెందుతుందని హువాంగ్ అభిప్రాయపడ్డారు.

# ఒక్క ఏడాదిలోనే అదానీ పెట్టుబడులు రూ.1.53 లక్షల కోట్లు

**ముంబయి, జూన్ 2:**అదానీ పోర్ట్‌ఫోలియో ఒక ఆర్థిక సంవత్సరంలో భారతీయ కార్పొరేట్‌లలోనే అత్యధిక వార్షిక మూలధన వ్యయంచేసింది. మౌలిక సదుపాయాల భారీగా అంటే రూ.1,52,967 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ఈ కారణంగా కంపెనీ ఎబిడిటా 94,834 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 5.6 వృద్ధిని సూచిస్తుంది. అదానీ గ్రూప్ మంగళవారం విడుదల చేసిన ఆర్థిక ఫలితాలు, క్రెడిట్ మరియు ఫలితాల నివేదిక ప్రకారం ఈ వివరాలు వెల్లడయ్యాయి. కంపెనీ తన ఆస్తుల వృద్ధిని, కొనసాగుతున్న ప్రాజెక్టుల పూర్తిని, భవిష్యత్ విస్తరణకు తోడ్పడే బలమైన బ్యాలెన్స్ షీట్‌ను ప్రస్తావించింది. గ్రూప్ తన ఈ ఏడాది మొత్తం పెట్టుబడులలో దాదాపు 80ఇంధనం, యుటిలిటీలు, రవాణా, లాజిస్టిక్స్‌తో సహా ప్రధాన మౌలిక సదుపాయల రంగాల్లోనే కేటాయించింది.

కంపెనీ మొత్తం ఆస్తుల విలువ గణనీయంగా పెరిగి రూ.7,85,098 కోట్లకు చేరుకుంది. 2026 ఆర్థిక సంవత్సరం అదానీ పోర్ట్‌ఫోలియోలోని కంపెనీలు తమ మూలధన వ్యయం చక్రంలో తదుపరి దశలోకి ప్రవేశించాయని అదానీ తెలిపింది. ప్రధాన మౌలిక సదుపాయల వ్యాపారాలు పోర్ట్‌ఫోలియో మొత్తం ఎబిడిటాలో 87 శాతానికి సమానం.ఇది గ్రూప్ ఆదాయ ప్రొఫైల్‌లో దీర్ఘకాలిక మౌలిక సదుపాయల ఆస్తుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. 2026 ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయల విభాగం ఎబిడిటా 82,083 కోట్లుగా నమోదైంది, ఇది గత సంవత్సరం కంటే 11శాతం ఎక్కువ. అదానీ పోర్ట్స్ అండ్‌సెజ్ నేతృత్వంలోని రవాణా విభాగం ప్రధాన విభాగాలలో అత్యధికంగా 23.2 వృద్ధిని సాధించి, ఎబిడిటాను 25,228 కోట్లకు పెంచింది. యుటిలిటీల వ్యాపారం 4.6 వృద్ధితో 45,377 కోట్ల ఎబిడిటాను నమోదు చేసింది. కంపెనీ త్రైమాసిక పనితీరు కూడా బలంగా ఉంది.



2026 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో పోర్ట్‌ఫోలియో ఎబిడిటా సంవత్సరానికి 12.1 పెరిగి 25,478కోట్లకు చేరుకుంది.రికార్డు మూలధన వ్యయం నిర్వహించినప్పటికీ, అదానీ పోర్ట్‌ఫోలియో ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించింది.




# రూ.6650 కోట్లకు ఓయో ఐపిఒ

**ముంబయి, జూన్ 2:** ఇన్వెస్టర్లలో ఆసక్తిరేపుతున్న ఓయో ఎట్టకేలకు ఐపీఓ రాబోతుంది. ఓయో పేరెంట్ కంపెనీ ప్రిజమ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆమోదం లభించింది. సెబీ ఆమోదం నేపథ్యంలో మరికొద్ది నెలల్లో ఈ ప్రిజమ్ ఐపీఓ రానుందని చెప్పొచ్చు. మంచి ఆదరణ ఉన్న సంస్థ కాబట్టి ఇన్వెస్టర్ల నుంచి మంచి డిమాండ్ ఉంటుందని అంచనా. వాస్తవానికి జనం ప్రముఖ కంపెనీ ఐపీఓ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. మార్కెట్ పరిస్థితులు బాగోలేనందున పెద్ద పెద్ద కంపెనీలు ప్రస్తుతం ఐపీఓ ప్రాసెస్‌ను వాయిదా వేస్తున్నాయి. ఈ ఐపీఓ పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ అంటే కొత్త షేర్ల జారీ ద్వారానే ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.